


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 84 పేజీలు: 12 వెల: 6.50






26-4pg2exHMNWJQE.qxd:26-4pg2exHMNWJQE.qxd 01/01/01 10:29 AM Page 1





శుక్రవారం వాఘా సరిహద్దు మీదుగా భారత్‌నుంచి తిరిగి వెళుతున్న పాకిస్థానీయులు

# 'ఉగ్ర' నిర్మూలనకు మద్దతు

>>తరఫున తమ మద్దతు ఉంటుందని ప్రధానికి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడిని టార్గెట్ చేసి మరి కావాలని చంపారు. గడిచిన మూడేళ్ల నుంచి కాశ్మీర్ ప్రశాంతంగా ఉంది. దేశంలో ప్రతి ఒక్కరికి కాశ్మీర్‌తో అనుబంధం ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో అందరూ కలసి కట్టుగా నిలబడాలన్నదే తమ నిర్ణయం అన్నారు. అందరూ ప్రధాని నరేంద్ర మోదీకి అండగా నిలబడాలనే ఆశిస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. విశాఖ వాసి చంద్రమౌళి మృతి చెందటం బాధాకరం. బాధిత కుటుంబాలు నిలదొక్కుకోవడానికి సహకరించాలి. ఉగ్రవాదిని ప్రోత్సహిస్తే అదే చివరి రోజు కావాలి. ప్రజలే పోలీసింగ్ చేసే పరిస్థితి రావాలి. 2042కి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామనే భయంతోనే ప్రపంచంలో భారత్ వేగంగా అభివృద్ధి అవుతుంది. అందుకే ఈ దాడులు తీవ్రవాదులు చేస్తున్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకుని సమాజ భద్రతతో నడవాలి చంద్రబాబు ప్రధాని మోడీతో చంద్రబాబు ప్రస్తావించారు. అందరు సంఘటితంగా ఈ దాడిని తిప్పికోడదామని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ఈ బేటీలో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు గురించి చంద్రబాబు వివరించారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న నదుల అనుసంధాన లక్ష్యాన్ని ఈ ప్రాజెక్టు నెరవేరుస్తుంది. దీని ద్వారా గోదావరికృష్ణాపెన్నా నదీ పరివాహక ప్రాంతాలను అనుసంధానించి రాష్ట్రంలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలను తీర్చవచ్చు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తన వంతు సాయం చేయాలని విజ్ఞప్తిచేశారు. ఏపీకి సంబంధించిన వివిధ అంశాలు ప్రధానితో చంద్రబాబు చర్చించారు. అమెరికా టారిఫ్ యుద్ధం ప్రకటించాక ఆక్వా రంగంలో నెలకొన్న అనిశ్చితిని వివరించారు. భారత్ నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 26 సుంకాలు విధించడం ఏపీలో మత్స్య రంగానికి తీరని నష్టం చేకూర్చేలా ఉన్నందున కేంద్రం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక చర్యలను ప్రతిపాదించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిపైనా చర్చించారు. వీటికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వినియోగించి త్వరగా మౌలిక వసతుల కల్పనకు ఉపక్రమించాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఉప్పు భూములను రాష్ట్రానికి అప్పగించే అంశం వారి మధ్య చర్చకు వచ్చింది. ఇతరత్రా రూ.వేలకోట్లు నిధుల అందిస్తున్నందుకు ప్రధాని మోడీకి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. తమ రాష్ట్రంలో ప్రధాని ప్రతిపాదిత సూర్యఘర్ యోజనకు మంచి స్పందన లభిస్తుందని వివరించారు. రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి రావాల్సిన నిధులు, ఇతర విభజన సమస్యలను పరిష్కరించాలని ప్రధానిని చంద్రబాబు కోరారు. ఇక మే 2వ తేదీన అమరావతి పునఃప్రారంభ పనులకు మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు., అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని, రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని..., ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసీ, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు. రూ.లక్ష కోట్ల పనుల ప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారు. ఈ రోజు మధ్యాహ్నం తరువాత నుంచి విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు సాయంత్రం నాలుగు తరువాత పీఎం నరేంద్రమోదీని కలుసుకున్నారు. పలు అంశాలపై ఆయన మాట్లాడిన తరువాత సీఎంచంద్రబాబు ప్రధానిని రాష్ట్రానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇక ఈ రాత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు డిల్లీలోనే బసచేస్తారు. అక్కడ నుంచి రేపు ఉదయం విశాఖ చేరుకుంటారు. ఆ జిల్లామత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

# కస్తూరి రంగన్ కన్నుమూత



సార్‌లో కస్తూరి రంగన్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం

>> శాస్త్రవేత్తగా ఎదిగారు.

**డిప్యూటీ డైరెక్టర్ నుండి ఇస్రో చైర్మన్ దాకా:** 1970లో బెంగళూరులోని ఉపగ్రహ నిర్మాణ సంస్థలో శాస్త్రవేత్తగా చేరిన కస్తూరి రంగన్ అక్కడ భౌతిక శాస్త్ర విభాగానికి అధ్యక్షం వహించారు. అనంతరం 1984లో శాటిలైట్ సెంటర్‌కు డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. మరో 10 ఏళ్లకు 1994లో అదే శాటిలైట్ సెంటర్‌కు డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. 1994 మార్చి 31న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్‌గా, అంతరిక్ష కమిషన్ అధ్యక్షుడిగా, భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగ కార్యదర్శిగా ఏకకాలంలో నియమితులయ్యారు. ఆయనే ఆ మధ్య కాలంలో సుమారు పాతికేళ్ల పాటు అంతరిక్ష రంగ అభివృద్ధికి నూతన ఆవిష్కరణలకు కస్తూరి రంగన్ ఎంతో పాటుపడారు. ఉపగ్రహ నిర్మాణ తొలిదశలో ఆయన పాత్ర ఎనలేనిది. భారతీయ మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్ట నిర్మాణానికి ఆయన కీలక పాత్ర పోషించారు. సమాచార ఉపగ్రహాల ప్రారంభంలో మనకు రాకెట్ ప్రయోగం అందుబాటులో లేని కారణంగా ఇతర దేశాల నుంచి ప్రయోగించేవారు. అప్పట్లో భాస్కర 1, భాస్కర 2 అలాంటి ఉపగ్రహాలే. వీటి విజయం తరువాత రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఇన్సాట్ ఉపగ్రహాల నిర్మించారు. సొంతంగా శ్రీహరి కోటలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడింది. ఈ కేంద్రం అభివృద్ధిలో కస్తూరి రంగన్ విశేష కృషి చేశారు.

**ఇస్రో చైర్మన్‌గా ఖండాంతర ఖ్యాతి:** 1994 మార్చి 31న ఇస్రో చైర్మన్‌గా కస్తూరి రంగన్ బాధ్యతలు స్వీకరించారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉంది. ఈ తరహా రాకెట్ల నిర్మాణం తరువాతే ఇస్రోకు ఖండాంతర ఖ్యాతి దక్కింది. ఎన్నో కీలక ఉపగ్రహాలు శ్రీహరి కోట నుండి విజయవంతంగా ప్రయోగించుకున్నారు. విదేశీ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చుకుని ఇస్రోకు వాణిజ్య లాభాలు ఆర్జించడానికి కారణమయ్యారు. శ్రీహరి కోటను ఒక విధంగా డాలర్ల పంట పండించే క్షేత్రంగా అభివృద్ధి చేశారు. పిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా ఐఆర్ఎస్ పి2, ఐఆర్ఎస్ పి3, ఐఆర్ఎస్ 1డి తో పాటు కీలకమైన కల్పనా 1, (మెట్ సాట్) ఉపగ్రహాన్ని కస్తూరి రంగన్ ఆధ్వర్యంలోనే ప్రయోగించారు. దేశంలో విద్యాభివృద్ధి కోసం ఉపగ్రహం ఉపయోగం రుచి చూపించిన ఘనత కస్తూరి రంగన్‌దే..

**రాజ్యసభ సభ్యునిగా సేవలు..**

ఇస్రో చైర్మన్‌గా దాదాపు 10 ఏళ్ల పాటు కొనసాగి 2003 ఆగస్టు 27న పదవి విరమణ చేసిన కస్తూరి రంగన్ అదే రోజు రాజ్యసభ సభ్యునిగా నామినేట్ అయ్యారు. దేశాభివృద్ధికి పెద్దల సభ నుంచి దిశ నిర్దేశం చేశారు. సహజంగా పుస్తక ప్రియుడు, దైవ భక్తుడు అయిన కస్తూరి రంగన్ రాజ్యసభ సభ్యుని హోదాలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. జాతీయ విద్యా విధాన రూప కల్పన కమిటీకి అధ్యక్షత వహించారు. ఎంతో వెనుకబడిన శ్రీహరి కోట సమీపంలోని సూళ్ళూరుపేటలో విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రస్తుతం పలువురు గుర్తు చేసుకుంటున్నారు. భారత ప్రభుత్వం కస్తూరి రంగన్ సేవలకు 1982లోనే పద్మశ్రీ అవార్డు ఇచ్చి సత్కరించింది. 1992లో పద్మభూషణ్‌తో గౌరవించింది. 2000లో పద్మవిభూషణ్‌గా ఆయన ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్నారు. వీటితో పాటు దేశ, విదేశాలకు చెందిన ఎన్నో సంస్థలు కస్తూరి రంగన్‌కు పలు అవార్డులు అందజేశాయి. శుక్రవారం రంగన్ మృతి పట్ల దేశ వ్యాప్తంగా పలువురు సంతాపం ప్రకటించారు. శ్రీహరి కోటలో సార్ కంట్రోలర్ ఎం. శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కస్తూరి రంగన్ చిత్రపటానికి పూలు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. డిప్యూటీ డైరెక్టర్లు శంకరన్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కొత్త ఆవిష్కరణలు

>> సదుపాయాలు మరియు డెవలపర్ వనరులతో సహా సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది. అన్ని బృందాలు ప్రభుత్వం నియమించిన నిపుణుల జ్యూరీ ముందు తమ ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌లను ప్రజెంట్ చేస్తాయి. ప్రభుత్వం పూర్తి స్థాయి అమలు కోసం అత్యంత ఆశాజనకమైన ప్రాజెక్టులను ఎంపిక చేయవచ్చు. **డబ్ల్యుడిజీటీ ఈ సేవలన్నింటినీ ఉచితంగా అందిస్తోంది.**

జాబితా చేయబడిన ప్రమాణాల ప్రకారం, సాంకేతికత, ఇగవర్నెన్స్ లేదా ఐటీపాజెక్ట్ అమలుకు ముందస్తుగా పరిచయం ఉన్న అధికారులను నామినేట్ చేయాలని విభాగాలకు సూచించబడింది. అనుబంధం1లో అందించిన ఫార్మాట్‌ను ఉపయోగించి ప్రాజెక్ట్ ఆలోచనలను సమర్పించాలి. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ప్రభుత్వ విభాగాన్ని డిజిటల్‌గా మార్చడం, పౌరులకు మెరుగైన సేవలను అందించడం మరియు పాలనలో సామర్థ్యం ,పారదర్శకతను మెరుగుపరచడం. ఇక నేను ప్రభుత్వంలో ఉన్న అధికారులందరినీ మార్చలేను గానీ వారి స్థానాలను మార్చగలను. 1995లో నేను సీఎం అయ్యాను. ఐటీ అంటే తెలియని అధికారులు నాడు ఉన్నారు. ఆ సమయంలోనే హైటెక్ సిటీ నిర్మించాం. పల్లెటూర్ల నుంచి చాలా మంది వచ్చి ఐటీ ఉద్యోగాలు చేశారు. నారాయణ విద్యాసంస్థలను కూడా ప్రోత్సహించాను. ఆ రోజుల్లో ఐఐటీలో ఒకశాతం కూడా అడ్మిషన్స్ వచ్చేవి కావు. విద్యాసంస్థల అధినేతలను పిలిచి ఐఐటీలో మనం నెంబర్ వన్‌గా ఉండాలని చెప్పాను. తర్వాత వచ్చిన మార్పులతో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. బిట్స్ పిలానీలో 70 శాతం తెలుగువారే ఉండేవారు. ఇంతమంది ఎలా వస్తున్నారు, మార్కులు తారుమారు చేస్తున్నారేమోనని వాళ్ల సొంత వ్యవస్థతో పరీక్షలు నిర్వహించినా ఏమాత్రం తగ్గకుండా మనవాళ్లు ఎంపికయ్యారు. గతంలో సరైన టెక్నాలజీ ఉండేదికాదు. ఇప్పుడు టెక్నాలజీతో పాటు రియల్ టైం సమాచారం వచ్చింది. క్వాంటమ్ వ్యాలీ కూడా వచ్చేసింది. క్వాంటమ్ వ్యాలీ ఏంటనేది చాలా మందికి తెలీదు... ప్రస్తుతం పని చేస్తున్న కంప్యూటర్ల కంటే వెయ్యి రెట్లు వేగంగా పని చేయడమే క్వాంటమ్ వ్యాలీ. దీనిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఇంట్లో ఒక ఏఐ ప్రొఫెషనల్ ఉండాలి. 2047 నాటికి భారతదేశంలో అగ్రజాతిగా, ఎక్కువ ఆదాయం వచ్చే వారిగా తెలుగువారు ఉండాలి. ప్రపంచంలో నాలెడ్జ్ ఎకానమీలో ప్రభావవంతులుగా తెలుగువారు ఉండాలి. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్రంలో 270 సేవలు పౌరులందరికీ అందిస్తున్నాం, త్వరలో ఈ సేవలు 1000కి పెంచుతాం. టెక్నాలజీలో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఒకప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ కోసం ఎదురు చూసేవారమని, 2 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సేవలు దొరకడమే గగనమయ్యేదని గత రోజులను గుర్తుచేశారు. ఆ దశ నుంచి వేగవంతమైన ఇంటర్నెట్ సేవలతో కూడిన పాలన అందించే స్థాయికి ఎదిగామని చెప్పారు. ఇప్పుడు డేటా ఆధారిత పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ముప్పయి ఏళ్ల క్రితం చేసిన ప్రయత్నంతో నేడు టెక్నాలజీలో ఏపీ కీలకంగా ముందుందని అన్నారు.

# తీవ్ర వడగాల్పులు

>> త కొనసాగుతోంది. దాదాపు ఎండలు తీవ్రంగా ఉన్నాయి. రాయలసీమ, ఉమ్మడి కృష్ణా, శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం, ఉమ్మడి గుంటూరు. నెల్లూరు జిల్లాల్లో నేడు వడగాలులు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసారు. శుక్రవారం ఏపీలో17 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచాయి. దగ్గర దగ్గర 21 మండలాల్లో వడగాలులు ఉన్నాయి, 150కిపైగా మండలాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. ఎండలకు తోడు ఉక్కపోతకు చిన్నారులు అల్లాడుతున్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా 4, విజయనగరం5, పార్వతీపురం మన్యం 8.. ఇలా రాష్ట్రంలోని మొత్తం 17 మండలాల్లో తీవ్రవడగాలులు, 21 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శనివారం 12 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. శుక్రవారం శ్రీకాకుళం 1 మండలంలో విజయనగరం10మండలాలు. పార్వతీపురంమన్యం 7 మండలాలే అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 3 మండలాల్లో వడగాల్పులు వీచాయి. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది నంద్యాల జిల్లాలో ఎండలు తీవ్రంగానే ఉంటున్నాయి. ఇప్పటికే నంద్యాల జిల్లా దోర్నిపాడులో 43.8, ప్రకాశం జిల్లా పెద్దదోర్నాలలో 43.7, వైఎస్సార్ జిల్లా అట్లూరులో 43.6 , విజయనగరంలో 42.8, కర్నూలు జిల్లా కామవరం, పల్నాడు జిల్లా నర్మలపాడులో42.7, ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడులో 42.4,, నెల్లూరు జిల్లా మనుబోలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో42.1డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు, అలాగే 139 ప్రాంతాల్లో 41కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు తెలిపారు. పిడుగులతో పాటు తేలకపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు.

# పాకిస్థానీలను గుర్తించి వెనక్కి పంపేయండి

>> నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడం వల్ల భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టారు. ఈక్రమంలో జవాన్లపై ముష్కరులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులకు దిగారు. ప్రస్తుతం ఇక్కడ జమ్ముకశ్మీర్ పర్యటనకు భారత్ ఆర్మీ చీఫ్ ఉన్న సమయంలోనే ఈ ఎన్‌కౌంటర్‌జరిగింది. ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం శ్రీనగర్, ఉధమ్‌పూర్‌లో పర్యటించనున్నారు. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ప్రస్తుతం నియంత్రణ రేఖ వెంబడి ఉన్న పరిస్థితులపై సమీక్షించనున్నారు. సరిహద్దుల వద్ద కాల్పుల విరమణ, పహల్గాం దాడి నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై జరిపిన ఉగ్రవాదులు దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్‌దౌత్యవేత్తకు సమన్లు జారీ చేయడం, సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాకిస్థాన్‌కు సంబంధించి అన్నీ వీసాలపై వేటు, అంతేకాకుండా దాయాది పౌరులను తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది.

## సావర్కర్‌పై వ్యాఖ్యలు: రాహుల్‌కు సుప్రీం మందలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** వీడీ సావర్కర్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. స్వాతంత్ర్య సమరయోధుల పట్ల ఇలాగే ప్రవర్తి స్తారా అని ప్రశ్నించింది. స్వాతంత్ర్య సమం ర యోధుల గురించి బాధ్యతారహిత ప్రకటనలు చేయొద్దని మందలించింది. అలాగే, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసులో ఆయనపై క్రిమినల్ చర్యలను అత్యున్నత న్యాయస్థానం నిలిపివేసింది. దీంతో ఆయనకు భారీ ఊరట లభించినట్లైంది. సావర్కర్‌పై గతేడాది రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై లఖ్‌నవూలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసులో రాహుల్ గాంధీ కోర్టు సమన్లు పం పింది. ఈ సమన్లను రద్దు చేయాలని రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఏప్రిల్ 4న రాహుల్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మా సనం, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్ప బట్టింది. 2022 నవంబర్ 17న మహారాష్ట్ర లోని అకోలాజిల్లాలో జరిగిన భారత్ జోడో యాత్రలో సావర్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. సావర్కర్ బ్రిటిషర్స్ సేవకుడు, వారి పెన్షనర్ అంటూ రాహుల్ గాంధీ కామెంట్స్ చేశారు. దీంతో సావర్కర్‌ను ఆయన ఉద్దేశపూర్వకంగా అవమానిం చారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే న్యాయవాది లక్నోలో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఈ కామెంట్స్‌పై జస్టిస్ దత్తా అభ్యంతరం వ్యక్తం చేశారు. వైస్రాయ్‌కు మహాత్మా గాంధీ రాసిన లేఖల్లో కూడా యువర్ ఫేత్‌ఫుల్ సర్వెంట్ అనే పదాన్ని ఉపయోగించారని, అలా గని, మహాత్మా గాంధీని బ్రిటిష్ సేవకుడు అని పిలవవచ్చా అని ప్రశ్నించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు సావర్కర్‌ను ప్రశంసిస్తూ లేఖ రాసిన విషయం మీ క్లైంట్‌కు తెలుసా అని రాహుల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని జస్టిస్ దత్తా అడిగారు. సావర్కర్ ఏమైనా రాజకీయ నాయుకుడా మహారాష్ట్రకు వెళ్లి ఒక ప్రకటన చేస్తారా, అక్కడ ఆయన్ను పూజిస్తారు. ఇంకోసారి ఇలాచేయొద్దు అని జస్టిస్ దత్తా మంద లించారు. స్వతంత్ర్యాన్ని తీసుకొచ్చిన వారి పట్ల ఇలాంటి వ్యాఖ్యలను తాము అనుమతించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దన్న షరతుపై ఇప్పుడు స్టే విధిస్తున్నట్లు చెప్పింది.

# ఉగ్రదాడిపై ప్రతీకారం ఇలా.. భారత్ ముందు నాలుగు సైనిక ఎంపికలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** మూడు రోజుల క్రితం పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో భారత్ ఉలిక్కిపడింది. ఈదాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ప్రతీకారంతో రగిలిపోతోంది. ఈ క్రూరమైన దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచింది. భవిష్యత్తులో ఆర్థికంగా కోలుకోకుండా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇక పహల్గాంలో నరమేథం సృష్టించిన ఉగ్రవాదులను వదిలిపెట్టకూడదని, వాళ్లకు ధీటైన జవాబు ఇవ్వాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎలా ప్రతీకారం తీర్చుకొంటారన్నది చర్చనీయాంశంగా మారింది. భారత ప్రభుత్వం మాత్రం సైనిక చర్య అంశంపై గుంభనంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి అడుగు వేయబోతుందనే విషయంలో నిపుణులు తమతమ అంచనాలను వెల్లడిస్తున్నారు. మొత్తానికి భారత్ ఎదుట నాలుగు మిలిటరీ ఆప్షన్లు ఉన్నట్లు చెబుతున్నారు. **రఫేల్, మిరాజ్‌లను రంగంలోకి దింపడం:** ప్రస్తుతం వాయుసేనలో అత్యాధునిక ఫైటర్ జెట్లు అయిన రఫేల్, మిరాజ్ విమానాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించి పాకిస్థాన్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేయడం ఇండియన్ మిలిటరీ ముందున్న మొదటి ఆప్షన్. అదే సమయంలో బాలాకోట్‌పై దాడి అనంతర అనుభవాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యర్థుల రక్షణ వలయాన్ని ఛేదించే సామర్థ్యాలు రఫేల్, మిరాజ్‌లకు ఉన్నాయి. అయితే ఈ ఆప్షన్‌ను ఎంచుకుంటే అంతర్జాతీయ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉండాలి. **లైన్ ఆఫ్ కంట్రోల్‌ను దాటి..** సిమ్లా ఒప్పందాన్ని పక్కన పెడతామని తాజాగా పాకిస్థాన్ బెదరించింది. ఆ ప్రకారం చూస్తే ఆ దేశం నియంత్రణ రేఖను గుర్తించనట్లు అవుతుంది. దాంతో భారత్‌కు దూకుడుగా ఆపరేషన్లు చేపట్టే అవకాశం లభిస్తుంది. ఇటీవల ఎల్‌ఓసి వద్ద పాకిస్థాన్ జరిపిన ఉల్లంఘనలను భారత్ కారణంగా చూపవచ్చు. ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఆపరేషన్లు చేపట్టవచ్చు. ఇది భారత్ ముందున్న మరో ఆప్షన్‌గా చెప్పవచ్చు. కాకపోతే అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితులు భారత దళాలకు సవాల్‌గా మారుతాయి. **భారతీ టార్గెట్స్‌పై సర్జికల్ స్ట్రైక్స్.** భారీ టార్గెట్లను గుర్తించి సర్జికల్ స్ట్రైక్స్ చేయడం భారత్ ముందున్న మూడో ఆప్షన్. కాకపోతే ఇప్పుడు పాకిస్థాన్ అప్రమత్తంగా ఉండటంతో సర్జికల్ స్ట్రైక్స్ అంత సులభం కాకపోవచ్చు.

**శతఘ్నులు, స్నైపర్లతో కాల్పులు..** ఇక లక్ష్యాలపై గురిపెట్టి భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో కాల్పులు జరపడం భారత్ ముందున్న నాలుగో ఆప్షన్‌గా చెప్పవచ్చు. వీటితోపాటు భారీ మోర్టార్లను కూడ వాడవచ్చు. దాంతో ఉద్రిక్తతలకు అవకాశం తక్కువగా ఉంటుంది. నియంత్రణ రేఖ సమీపంలోని శత్రుస్థావరాలు, సరఫరాల మార్గాలు, ఔట్‌పోస్టులను తుడిచిపెట్టవచ్చు. కాకపోతే ఈ దాడులతో ఫలితం పెద్దగా ఉండదు. భారీ దాడులతోనే భారీ ఫలితం దక్కుతుంది.



పోప్ మృతికి తన సంతాప సందేశం రాస్తున్న ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ

# 3రోజుల కస్టడీకి పిఎస్ఆర్

>> సమక్షంలో విచారణ చేయాలని కోర్టు ఆదేశించింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జత్వాని ఆమె కుటుంబ సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం విజయవాడ లోని జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇక మద్యం కుంభకోణంలో అరెస్టై రిమాండ్ నిమిత్తం విజయవాడలోని జిల్లా కారాగారానికి వెళ్లిన రాజ్ కసిరెడ్డికి జైలు అధికారులు 7813 నెంబరు కేటాయించారు. ఈ కేసులో ఏసీబీ ప్రత్యేక కోర్టు వచ్చే నెల 6వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ముంబయి నటి కేసులో అరెస్టైన అయిన ఐపీఎస్ అధికారి, మాజీ నిఘా విభాగాధిపతి సీతారామాంజనేయులుకు బుధవారం విజయవాడలోని 3వ ఏసీజేఎం కోర్టు వచ్చే నెల 7వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అనంతరం విజయవాడ కారాగారానికి రిమాండ్ నిమిత్తం తరలించారు. అక్కడ రిమాండ్ ఖైదీగా నెం. 7814ను కేటాయించారు. వీరికి భద్రత దృష్ట్యా జైలు నిబంధనల మేరకు సింగిల్ సెల్‌లు కేటాయించారు. కసిరెడ్డిని ఒకటో బ్యారెక్‌లోని సెల్, సీతారామాంజనేయులుకు రెండో బ్యారక్‌లోని సెల్‌లో ఉంచారు. ఇతరులతో కలపకుండా భద్రతను దృష్టిలో పెట్టుకుని వారిని ఒంటిరిగానే ఉంచారు. తనకు ప్రత్యేకంగా సదుపాయాలు వద్దని, అందరిలా చూడమని పీఎస్ఆర్ చెప్పినట్లు తెలిసింది. రాజ్ కెసిరెడ్డి మాత్రం తనకు నడుం నొప్పి ఉందని జైలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించి పాతవి కాకుండా, ఏడాదిలోపు ఉన్నవి రిపోర్టులు ఉంటే సమర్పించమని అధికారులు చెప్పినట్లు సమాచారం.

# విజయవాడలో 10మంది ఉగ్రవాదులు?

>> మొత్తం 10మంది కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. 10 మంది గొల్లపూడి, అశోక్‌నగర్, లబ్బీపేట ప్రాంతాల్లో వేర్వేరు పనులు చేస్తున్నట్లు గుర్తించారు. ఇప్పటివరకు ఏ కార్యక్రమాలు చేయడం లేదని నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. గతంలో కూడా మావోయిస్టులకు షెల్టర్ జోన్‌గా విజయవాడ నిల్చింది. ఇక కాశ్మీర్‌లో సామాన్య పర్యాటకుల దాడుల నేపథ్యంలో విజయవాడ కనకదుర్గమ్మ గుడి, సమీప ప్రాంతాల్లో పోలీసు భద్రతను ముమ్మరం చేసింది. నగరంలో వన్‌టౌన్ (పాతబస్తీ), ఆరండల్‌పేట, భవానిపురం ప్రాంతాల్లోను పోలీసు నిఘా పెట్టిందంటున్నారు.

# సునీల్‌కుమార్‌పై ఆరు అభియోగాలు

>> దేశాల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించారని, కొన్ని సందర్భాల్లో ఒక దేశానికి వెళ్ళేందుకు అనుమతి పొంది మరో దేశంలో పర్యటించారంటూ ఆయనపై 6 అభియోగాలు నమోదు చేసింది. అఖిల భారత సర్వీసు ప్రవర్తన నియమావళిని ఆయన ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘించి, తీవ్ర క్రమశిక్షణ రాహిత్యానికి దుష్ప్రవర్తనకు పాల్పడ్డారంటూ గత నెల 2న సునీల్‌కుమార్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం...తాజాగా ఆయనపై అభియోగాలు మోపింది. వ్యక్తిగతంగా హాజరై లేదా లిఖితపూర్వకంగా వాటన్నింటికీ 30 రోజుల్లోగా సమాధానాలివ్వాలని ఆదేశించింది. నిర్దేశిత గడువులోగా సమాధానాలివ్వకపోతే, చెప్పడానికి ఏమీ లేదని భావించి తమ వద్ద అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొంది. విచారణను ప్రభావితం చేసేలా వ్యవహరించినా, ఎవరితోనైనా సిఫారసు చేయించినా తీవ్ర చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులిచ్చారు.

# ఇంకా సస్పెన్స్ ఎందుకో?

>> డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అనేక కీలక ఆధారాలు సేకరించారు. దాని ఆధారంగా కల్తీనెయ్యి సరఫరాలో ప్రధాన సూత్రధారులు ఎవరనేది తేలుస్తారని, వారందరికీ నోటీసులు జారీచేస్తారనే సంచలనం రేగింది. అయితే గత రెండు నెలలుగా సిట్ అధికారులు కీలక సూత్ర ధారులు తేల్చడంలో తలనొప్పి వ్యవహారం ఎదురవుతోందా?అనే ప్రశ్నలు లేకపోలేదు. గత ఐదేళ్ళలో కనీసం నెయ్యితయారీ అర్హతలేని డైరీలు టెండర్లు దక్కించుకోవడం వెనుక గత టిటిడి ట్రస్ట్ బోర్డు పెద్దలు, టిటిడి అధికారుల పాత్ర ఉందనేది తేల్చింది. దేవుని లడ్డూల ప్రసాదాలకు నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని డైరీల యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఆసక్తిచూపడం, కల్తీ నెయ్యేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పోద్దుతిరుగుడు, ఆలివ్, గోధుమబీన్, మొక్కజోన్న, పత్తిగింజలతో నూనె వినియోగించారనేది నిందితుల రిమాండ్ రిపోర్టులో చోటు చేసుకున్న అంశాలు. ఇప్పుడు కీలక సూత్రదారులెవరనేది వెల్లడించడంలో మాత్రం గోప్యత పాటిస్తున్నారనేది ప్రధాన ఆరోపణ.

## బైసారన్ ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ హాఫీజ్‌సయీద్!

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్గాం ఉగ్రదాడి వెనుక ఉన్నది ది రెస్సిస్టెన్స్ ఫ్రంట్ అని ఆ సంస్థ ప్రకటించుకున్న విషయం తెలిసిందే. 26 మంది ఆమాయక భారతీయులను పొట్టనపెట్టుకుంది ఈ గ్రూపుకు చెందిన తీవ్రవాదులు అయినా, ఆ క్రూరమైన దాడికి కర్త, కర్మ, క్రియ మాత్రం మోస్ట్ వాంటేడ్ టెర్రరిస్ట్, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అని భారత నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. భద్రతా సంస్థ అనుమానాలకు కారణం లేకపోలేదు. జమ్ము లోయలో గతంలో జరిగిన పలు ఉగ్రదాడులను పోస్ట్ మార్టం చేస్తున్న అధికారులకు గతంలో లష్కరే తోయిబా మ్యాడ్యూల్‌తో పహల్గాం దాడికి సారూప్యత ఉంది. ఉగ్రదాడి చేశాక అడవుల్లోకి వెళ్లి దాక్కోవడం లష్కరే తోయిబా మిలిటెంట్ల ప్రత్యేకత. గతేడాది సోనామార్గ్, బూటా పత్రి, గండేర్బల్‌లో జరిగిన ఉగ్రదాడులు సమయంలో అదే చేశారు. పాకిస్థాన్‌లో ఉండే తమ హ్యాండ్లర్ల నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు వాళ్లు అడవుల్లోనే ఉండిపోతారు.

**వారం - వర్జ్యం**

తేది : 26-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.త్రయోదశి ఉ.8.26, చతుర్దశి తె.4.49
ఉత్తరభాద్ర ఉ.6.27, రేవతి రా.3.38
వర్జ్యం సా.5.36-రా.8.25
దు.తె.5.46-ఉ.7.25
శుభసమయం : ఉ.5.40-6.10
రాహుకాలం - ఉ.9.00-10.30

**వార్తాఫలం**

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృషభం :** ఉద్యోగాలలో గందరగోళం ఏర్పడిన అధిగమిస్తారు. శ్రమ తప్పదు. ఆలయ దర్శనాలు.

**మిథునం:** పనులు చకచకా సాగుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ఉద్యోగాలలో మరింత ఉత్సాహం పొందుతారు. నూతన వ్యక్తులు పరిచయమై సాయం అందిస్తారు.

**తుల :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనుల్లో అవాంతరాలు.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమ తప్పదు. దైవ దర్శనాలు చేసుకుంటారు.

**మీనం :** ఉద్యోగాలలో ఒత్తిడులు పెరిగినా అధిగమించి ముందుకు సాగుతారు. ఋణ బాధలు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

పుస్తకం
గత వారం పుస్తకాలపై విహంగ వీక్షణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 84 పేజీలు: 12 వెల: 6.50

సావర్కర్‌పై వ్యాఖ్యలు: రాహుల్‌కు సుప్రీం మందలింపు

ఉగ్రదాడిపై ప్రతీకారం ఇలా.. భారత్ ముందు నాలుగు సైనిక ఎంపికలు

2లో

# అభివృద్ధికి కొత్త ఆవిష్కరణలు

## ఏఐని పూర్తి స్థాయిలో వినియోగిస్తాం


## 1000కి పెరగనున్న వాట్సాప్ సేవలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ వ్యవస్థ అభివృద్ధి చెందాలన్న ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు అవసరమని ఏపీ చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఆంధ్రప్రదేశ రాష్ట్రం ఎప్పటికప్పుడు కాలానుగుణం సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రగతి పథంలో ముందుకు నడుస్తుందన్నారు.రాష్ట్రంలో ఐటితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.శుక్రవారం ప్రభుత్వ డిజిటల్ పరివర్తన లక్ష్యంగా కొనసాగుతున్న ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమం చివరి రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా చంద్రబాబు కీలక సందేశం ఇస్తూ వివిధ విభాగాల నుండి 100 మంది ఛాంపియన్‌లు మరియు 200 క్యాటలిస్టులు తమ హ్యాండ్స్ ఆన్ శిక్షణను కొనసాగించారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రభుత్వ రంగాలలో డిజిటల్ పరివర్తనను నడిపించడానికి ఈ అధికారులను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారు. ఛాంపియన్స్ వారి సంబంధిత విభాగాలలో డిజిటల్ మార్పుకు కీలక ఏజెంట్లుగా వ్యవహరిస్తారు. వారి బాధ్యతలలో స్పష్టమైన వ్యూహాన్ని రూపొందించడం, నిపుణుల సహకారంతో ప్రాజెక్టులను గుర్తించడం, వాటి అమలుకు నాయకత్వం వహించడం, సంబంధిత సాంకేతికతలను అంచనా వేయడం మరియు విభాగాలలో నైపుణ్యాన్ని పెంచడాన్ని సులభతరం చేయడం వంటివి ఉంటాయి. క్యాటలిస్టులు వారి విభాగాలలో డిజిటల్ పరివర్తన ప్రయాణానికి మద్దతు ఇస్తాయి. వారి పాత్రలు ప్రాజెక్ట్ నిర్వహణ, విషయ నిపుణులుగా జ్ఞానాన్ని పంచుకోవడం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ మరియు సహకారాన్ని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించే చొరవలకు మద్దతు ఇవ్వడం మరియు ప్రాజెక్టులను పర్యవేక్షించడం మరియు మూల్యాంకనం చేయడం వంటివి ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమం మూడు కీలక దశల్లో నిర్వహించ బడుతుంది వ్యక్తిగత శిక్షణ దశ ఉంటుంది.ఈ శిక్షణలో పాల్గొనేవారు డిజిటల్ పరివర్తనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, సంబంధిత సాంకేతికతలు, ప్రభుత్వానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యూహ అభివృద్ధి, వినియోగ కేసుల ఆచరణాత్మక అమలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టుల నిర్వహణ గురించి సమగ్ర అవగాహన పొందుతారు.

ఈ శిక్షణ ప్రతి విభాగం యొక్క నిర్దిష్ట అవసరాలు మరియు సవాళ్లను పరిష్కరించడానికి రూపొందించబడింది. అధికారులు డిజిటల్ వ్యూహాలుఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్ ఎంపిక మరియు అభివృద్ధి, సాంకేతిక ఏకీకరణ ద్వారా సేవా మెరుగుదల మరియు మరిన్నింటిపై లోతైన జ్ఞానాన్ని పొందుతారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ శిక్షణా కార్యక్రమం యొక్క ఖర్చులను పూర్తిగా భరిస్తుంది. ప్రారంభ శిక్షణ తర్వాత, బృందాలు ఆలోచన మరియు ప్రాజెక్ట్ అమలు దశలోకి వెళతాయి. సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో, వారి విభాగాలకు సంబంధించిన వినూత్న డిజిటల్ పరివర్తన ఆలోచనల ఆధారంగా, కాన్సెప్ట్ ప్రూఫ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయమని వారిని ప్రోత్సహిస్తారు.ఐటిఈ అండ్‌సీ నిపుణులు మరియు సలహాదారులు ఈ శ్నిదిలను మెరుగుపరచడంలో మరియు అభివృద్ధి చేయడంలో సహాయం చేస్తారు. మౌలిక >>2

# పాకిస్థానీలను గుర్తించి వెనక్కి పంపేయండి



## హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న పాకిస్థానీ జాతీయలను గుర్తించి తిరిగి వాళ్ల దేశానికి పంపించాలని ఆదేశించారు. వాళ్లు తిరిగి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గడువు తేదీ ముగిసే వరకు పాకిస్థాన్ జాతీయులు ఉండకుండా చూడాలని కోరారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి ఇవ్వాలని, అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. కాగా, ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు జారీ చేసిన వీసా సేవలను నిలిపివేసిన భారత్, ఈనెల 27 వరకూ అన్ని వీసాలు రద్దవుతాయని తెలిపింది. వీసాల గడువు ముగిసేలోగా పాక్ పౌరులంతా భారత్‌ను వీడి వెళ్లాలని చెప్పింది. అయితే, ఈ వీసాల రద్దు అంతకు ముందు పాకిస్థానీ హిందువులకు జారీ చేసిన వీసాలకు వర్తించదని కేంద్రం తెలిపింది. దీంతో పలువురు పాక్ జాతీయులు అటారీ సరిహద్దు ద్వారా భారత్‌ను వీడి వెళ్లిపోతున్నారు. ఆగ్రా తాజ్ గంజ్ లోని తమ బంధువుల ఇంటికి ఒక నెల వీసాపై వచ్చిన పాకిస్థాన్ పౌరులను పోలీసులు తిరిగి పంపించారు. కరాచీకి చెందిన ఓ కుటుంబం మాట్లాడుతూ తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని తెలిపింది. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఈ పథకం కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కానీ, మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంది. కాగా, పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ ఇప్పటికే వెల్లడించింది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు కూడా తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. మరోవైపు సింధూ నది జలాల వివాదంపై తన నివాసంలో అమిత్ షా చర్చించనున్నారు. ఈ సమావేశానికి షాతో పాటు జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, పలువు ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఇప్పటికే ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు అధికారులు వెల్లడించారు.

### సరిహద్దుల్లో పాక్ కవ్వింపు చర్యలు

పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దుల్లో దాయాది సైన్యం కవ్వింపు చర్యలకు దిగింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరి జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి, పలు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్పులకు తెగబడ్డాయి. ఈ దాడిని భారత్ ఆర్మీ దీటుగా బదులిచ్చినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. గురువారం అర్ధరాత్రి నుంచి ఈ కాల్పులు జరుగుతున్నట్లు పేర్కొన్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని ఆర్మీ అధికారి ఒకరు వెల్లడించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు, జమ్ముకశ్మీర్‌లోని బందిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం ఉగ్రవాదులతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఈ జిల్లాలోని కుల్నార్ బజిపొరా ప్రాంతంలో ఉగ్రవాదులు >>2



## 3 రోజుల కస్టడీకి పిఎస్ఆర్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీ పిటీషన్‌పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఆయన్ను వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిఐడి అధికారులు పిటీషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. ఆది, సోమ, మంగళవారాల్లో సిఐడి అధికారులు ఆయన్ను కస్టడీకి తీసుకోనున్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటల వరకు విచారించనున్నారు. న్యాయవాదుల >>2

# 'ఉగ్ర' నిర్మూలనకు మద్దతు

## సంక్లిష్టస్థితిలోనైనా కేంద్రంతోనే ఉంటాం

## అమరావతి పనులు పునఃప్రారంభానికి ప్రధాని మోడీని ఆహ్వానించిన బాబు



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లోనైనా కేంద్రంతోనే తాముంటామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. శుక్రవారం సాయంత్రం ఆయన కేంద్ర మంత్రులు కె,రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు కృష్ణదేవరాయల్‌తో కలిసి ప్రధాని మోడీని కలుసుకున్నారు.పహల్గామ్ ఉగ్రదాడిని చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా రాష్ట్ర ప్రభుత్వం >>2

# విజయవాడలో 10 మంది ఉగ్రవాదులు?

## సమాచారమిచ్చిన నిఘా సంస్థ

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉగ్ర కదలికలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సిమి సానుభూతిపరుల గురించి 2 నెలల క్రింద కేంద్ర నిఘా వర్గాల నుండి విజయవాడ పోలీసులకు సమాచారం అందింది. కేంద్ర నిఘా సంస్థ నలుగురు అనుమానితుల గురించి సమాచారం ఇచ్చింది. మరో ఆరుగురు అనుమానితులను స్థానిక పోలీసులు గుర్తించారు. >>2

# 'కల్తీనెయ్యి' కేసులో ఇంకా సస్పెన్స్ ఎందుకో?

## కీలక సూత్రధారులెవరో తేల్చేదెన్నడు?



**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో అసలు కీలక సూత్రధారులెవరని తేల్చేవిషయంలో సిబిఐ సిట్ గోప్యత పాటిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో టెండర్లు పిలిచి దక్కించుకుని ,అర్హత సామర్థ్యం లేకపోయినా నెయ్యిసరఫరా చేసేలా సహకారమందించిన వారెవరని తేల్చడంలో సిట్ అధికారులు ఇప్పటికే ఆధారాలు సేకరించినా మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు నిందితులు ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్ , ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒ అపూర్వవినయ్ కాంత్ చావ్దాలను సిట్ కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారణ చేసిన విషయం విదితమే. కల్తీనెయ్యి సరఫరాలో కీలకంగా మారిన ఇద్దరు నిందితులు ఫోమిల్‌జైన్, అపూర్వవినయ్‌కాంత్‌చావ్డా సిట్ కస్టడీలో కొన్నివాటికి సమాధానాలు చెప్పగా మరికొన్నిటికి గుర్తులేదు, తెలియదనే సమాధానాలిచ్చిందనేది సమాచారం. సిబిఐ సిట్ అధికారులు నాలుగు టీమ్‌లుగా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ ముగించారు.నాయుడుపేటసమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన ఫైళ్లను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు ,వివరాలు రాబట్టుకున్నారు. సిబిఐ సిట్ అధికారులు సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, >>2

# సునీల్‌కుమార్‌పై ఆరు అభియోగాలు

## 30 రోజుల్లోగా సమాధానాలివ్వాలని ప్రభుత్వ ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం పట్టుబిగుస్తోంది. ఆయనపై క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించింది.జగన్మోహనరెడ్డి హయాంలో ఆయన రాష్ట్రప్రభుత్వ అనుమతి తీసుకోకుండా తరచూ దుబాయ్ సహా ఇతర >>2

# అవిశ్రాంత అంతరిక్ష పరిశోధకుడు కస్తూరి రంగన్ కన్నుమూత



కస్తూరి రంగన్ (ఫైల్)

## ప్రధానితో సహా పలువురు దిగ్భ్రాంతి

**శ్రీహరికోట(తడ), ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** అంతరిక్ష విజ్ఞానంలో అలుపెరగకుండా శ్రమించి భారతదేశాన్ని అగ్ర దేశాలకు దీటుగా నిలిపిన డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) ఇక లేరు. శుక్రవారం ఉదయం 10.43 గంటలకు బెంగళూరులోని ఆయన నివాసంలో కన్నుమూసారు. డా. రంగన్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీతో పాటు దేశ విదేశాలకు చెందిన అంతరిక్ష శాస్త్రవేత్తలు, ప్రముఖులు తీవ్ర సంతాపం ప్రకటించారు. భారత దేశం అగ్రరాజ్యాలతో పోటీ పడి అంతరిక్ష పరిశోధనలు చేయడానికి కస్తూరి రంగన్ సేవలు ఎనలేనివి. క్రయోజనిక్ ఇంజన్లు ఇచ్చేందుకు నిరాకరించిన అగ్రదేశాల ఆంక్షలను లెక్కచేయక స్వదేశి పరిజ్ఞానంతో నిర్మించుకున్న ధిశాలి కస్తూరి రంగన్. కేరళ రాష్ట్రంలోని యర్నాకులంలో విశాల, సిఎం కృష్ణస్వామి దంపతులకు 1940 అక్టోబర్ 24న కస్తూరి రంగన్ జన్మించారు. వారిది మధ్య తరగతి కుటుంబం. తండ్రి ఉద్యోగం కోసం అప్పట్లో బొంబాయికి వెళ్ళాల్సి వచ్చింది. అక్కడే బిఎస్సీ, ఎంఎస్సీ పూర్తి చేశారు. మొదటి నుండి ఖగోళ శాస్త్రంపై ఆసక్తి పెంచుకున్న కస్తూరి రంగన్ ఆ శాస్త్రానికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివేవారు. అనంతరం భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాబాయి సహచర్యం లభించింది.ఆయన స్ఫూర్తితో అంతరిక్ష >>2



# తీవ్ర వడ గాల్పులు

## పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలెర్ట్

## మేలో వర్షాలు కురిసే అవకాశం

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పుల తీవ్ర >>2



వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-ఆండర్సన్

# అప్రకటిత యుద్ధం?

దాయాది దేశాలు కయ్యానికి కాలు దువ్వుకుంటున్న విషయం భారతదేశ ప్రజలకు ఈ పాటికే అర్థమయ్యింది. పాకిస్థాన్ ఆర్మీచీఫ్ మునీర్ ఈ మధ్యనే ఇచ్చిన స్టేట్మెంట్ ఒకటి పహల్గాం ఊచ కోతను ప్రోత్సహించినట్లుగా ప్రతి భారతీయునికి తెలిసే ఉంటుంది. కశ్మీర్ పాక్ కంఠ రక్తనాళంగా చెపుతూ ఆ ప్రాంతం మీద తమకున్న భ్రమను విశ్లేషిస్తూ ఆయన అన్నమాటలు నిజంగా ముష్కరుల దుశ్చర్యలకు ప్రోత్సహించి ఉంటాయనడంలో సందేహం లేదు. 26 మంది పర్యాటకులను ఒక్కసారిగా బలి తీసుకున్న ఘటనతో తమకేమీ సంబంధం లేదని పాకిస్థాన్ బుకాయిస్తోందన్న మాట తెలిసిందే. భారత దేశం యావత్తు మొన్నటి నరమేధాన్ని ముక్త కంఠంతో ఖండిస్తోంది. దీని వెనుక పాక్ ఆర్మీ అండదండలు ఉండి ఉంటాయని సంపూర్ణంగా నమ్ముతోంది. ఆ దాడిని అన్ని దేశాలు ఖండిస్తున్నాయి. జూన్ నెలలో జరిగే అమర్నాథ్ యాత్రను నిలువరించే పన్నాగం ఇదొక భాగమే. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం సంసిద్ధంగా ఉంది. భారత్, పాకిస్థాన్‌లు ఒకరిపై ఒకరు ఆంక్షలు విధించుకోవడం చూస్తుంటే వారి మధ్య జరుగబోయే భయంకర యుద్ధానికి సంకేతాల వలె అనిపిస్తున్నాయి. దాదాపు వారి మధ్య భయంకర యుద్ధానికి దారితీసే అవకాశమే కనిపిస్తోంది. ఇతర దేశాల రాయబారులకు ఆయా దేశాల మద్దతు కూడగట్టే పనిలో విదేశాంగ శాఖ నిమగ్నమైంది. అంతర్జాతీయ వేదికపై పాక్ దుశ్చర్యను ఎండగట్టి ఒంటరి చేయాలన్న తలంపుతో అమెరికా, రష్యా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ, ఆస్ట్రేలియా, యూఏఈ రాయబారులతో భేటీ అయి కాశ్మీర్ నరమేధంలో, పాక్ పాత్ర గురించి వివరించే పనిలో విదేశాంగ శాఖ కృషి చేస్తోంది. పహల్గాం మారణకాండ అనంతరం న్యూఢిల్లీగాని పాకిస్థాన్ హై కమిషనర్ కార్యాలయంలో సిబ్బంది మిఠాయిలు పంచుకున్నారని తెలియగానే ప్రభుత్వం పాక్ హై కమిషనర్ కార్యాలయంలో నియమితులైన రక్షణ, నావికా దళ, వైమానిక దళ సలహాదారులను 'పర్సన్ నాన్ గ్రాటా' గా ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆ మేరకు ఆయా అధికారులు వారం రోజుల్లోగా భారతదేశం విడచి వెళ్లాలి. ఇస్లామాబాద్‌లోని భారత్ హై కమిషన్ నుంచి మన ఉద్యోగులను వెనక్కి తిరిగి రప్పిస్తోంది. వాఘా అటారీ చెక్ పోస్ట్‌ను భారత్ తక్షణమే మూసి వేసింది. భారత్ గగన తలాన్ని మూసి వేసింది. అమెరికా, యూరప్ తదితర దేశాలకు తమ గగనతలం మీదుగా వెళ్లే విమానాలను అనుమతించబోమని పాక్ స్పష్టం చేసింది. దీని వలన భారత్ నుంచి ఆయా దేశాలకు చేరడం విమాన ప్రయాణికులకు వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు కూడా నిలిచిపోయాయి. ఇప్పుడు ఉభయ దేశాల మధ్య సఖ్యత లేదు. సిమ్లా ఒప్పందమూ లేదు, సింధు జలాల వాటా లేదని భారత్ నిర్ద్వంద్వంగా తేల్చిచెప్పింది. ఉన్నట్టుండి ఇరు దేశాలు సరిహద్దుల్లో క్షిపణి పరీక్షలకు దిగాయి. సరిహద్దు గ్రామంలో గన్‌తో తచ్చాడుతున్న సింగ్ అనే జవానును పాక్ రక్షక దళాలు బంధించి ఇంకా విడచి పెట్టనేలేదు. ఈదుర్ఘటన అనంతరం అక్కడ పాక్ భారత సైనిక అధికారుల మధ్య రిట్రీట్‌కు ఏమాత్రం ఆస్కారం లేదు. భారత్ బాగా సీరియస్‌గా ఉంది. పర్యాటకులు దారుణ మరణానికి గురయ్యాక ఉభయ దేశాల సైన్యం మధ్య పలకరింపులు కూడా లేవు. భారత దేశం తమను నమ్మడం లేదని పాకిస్థాన్ గుర్తించి వెంటనే, కొత్త పల్లవి అందుకుంది. అయితే కంటి తుడుపు చర్యగా ఊచకోతను ఖండించింది. దాడికి కుట్రలో తమ దేశపు పాత్రపై కిమ్మనలేదు. వీసా స్కీమ్ కింద భారత్‌లో ఉన్న పాకిస్థానీయులు 48 గంటలలోపు దేశం విడిచి వెళ్లాలి. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాక్ పౌరులకు కూడా ఇకపై భారత్లో ప్రవేశించే అనుమతి లేదు. దాయాది దేశాల మధ్య ఏనాటి నుంచో అమలులో ఉన్న సింధు జలాలపై హక్కులకు సంబంధించి ఒప్పందాన్ని భారత్ తక్షణమే రద్దు చేసింది. కలలో కూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులకు, వారికి మద్దతునిచ్చిన వారికి బుద్ధి చెబుతామని, ప్రతీకార చర్యలు తీసుకుంటామని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగానే హెచ్చరించారు. భారత్ నుంచి ఇది ఊహించని షాక్. పాక్‌లో వ్యవసాయానికి సింధు జలాలె ఆధారం. గతంలోఇలాంటి ఊచకోత ఘటనలు జరిగినా భారత్ జలజగడాల జోలికి పోలేదు. తాజా అంశంలో భారత్ బాగా సీరియస్ అయ్యింది. సింధుజలాల ఒప్పందం రద్దుతో పాకిస్థాన్ ఒక్కసారిగా సంయమనం కోల్పోయింది. భారత్ తొందరపడి ఈ విషయంలో ఇలాంటి నిర్ణయం తీసుకుంటుందని భావించలేదు. సాధారణంగా ఇలాంటి సందర్భాలు జరిగినప్పుడల్లా భారత్ హెచ్చరించి వదిలిపెట్టడమో, ఉగ్రవాదుల ఏరివేత మంత్రంతో సరిపెట్టుకోవడం చేసేది. అవసరమైతే ఈ జలవివాదంపై అంతర్జాతీయ కోర్టుకి న్యాయం కోసం సంప్రదిస్తానని వివరించింది. తాము దేనికైనా రెడీ అనే ధోరణిలో పాకిస్థాన్ నేతలు మాట్లాడుతున్నారు. ఈసారి సింధు జలాల వాటాలో కోత అనడంతో యుద్ధాన్ని ప్రకటించినట్లేనని పాకిస్థాన్ స్పష్టంచేసింది. సరిహద్దుల్లోకి అత్యాధునిక ఆయుధాలు, క్షిపణులను తరలిస్తోంది. భారత్ కూడా అత్యాధునిక యుద్ధ విమా నాలు, క్షిపణి వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్, దానికితోడుగా యుద్ధ నౌక సూరత్ పాక్‌వైపుకు తరలి వెళ్తున్నాయి. ఇవన్నీ క్రోడీకరించుకుంటే నేరుగా యుద్ధం ప్రకటిం చకపోయినా సరిహద్దుల్లో యుద్ధ ఛాయలు కనిపిస్తున్నాయి.

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.



ఠాగూర్

ప్రయత్నించండి, అపేక్షించండి, అన్వేషించండి కానీ లొంగిపోకండి.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



### భగవద్గీతకు యునెస్కో గుర్తింపు

భగవద్గీతను యునెస్కో గుర్తించి మెమరీ ఆఫ్ ద వరల్డ్ రిజిస్టర్‌లో చేర్చినందుకు భారతీయులు, మరీ ముఖ్యంగా హిందువులు గర్విస్తున్నారని వార్తలు అందుతున్నాయి. కుల,మతాలకు అతీతంగాభారతీయులు అందరూ, ప్రపంచ ప్రజలందరూ సంతోషించాల్సిందే. కానీ యునెస్కో భగవద్గీతను గుర్తించినందుకుకాదు, భగవద్గీత గొప్పతనాన్ని గుర్తించే స్థాయికి యునెస్కో ఎదిగినందుకు. భగవద్గీతను గుర్తించి యునెస్కో తనను తాను గౌరవించుకొంది. అది విషయం.ప్రపంచ మేధావులు ఏనాడో భగవద్గీత గొప్పతనాన్ని గుర్తించి వేనోళ్ల చాటి చెప్పారు.

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురం

### టీచర్లకు బదలీలు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్‌లోని 164 మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులకు బదలీల అవకాశాన్ని కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించాలి. ఇప్పటికే 2018, 2019లో నియమితులైన ఉపాధ్యాయులు ఐదేళ్లకుపైగా సుదూర ప్రాంతాల్లో కొనసాగుతున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ ఉపాధ్యాయులకు చట్ట పరిధిలో బదలీలు జరిపే సందర్భంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకూ అదేవిధంగా అవకాశమివ్వాలి. ముఖ్యంగా మోడల్ స్కూల్స్ డీఎస్సీ 2025 నిర్వహణకు ముందే బదలీలు చేపడితే, మోడల్ స్కూల్స్‌లో సిబ్బంది క్రమబద్ధీకరణ జరిగి, న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

-బి. సురేష్, ఆంధ్రప్రదేశ్

### పెట్రేగిపోతున్న అవినీతి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో అవినీతి పెట్రేగిపోతుంది. ఏ కార్యాలయం వెళ్లినా లంచం ఇవ్వనిదే పని కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక్క జనవరి నెలలోనే ఇరవై మంది ఏ.సి.బి కి చిక్కడం సంచలనం సృష్టించింది.ప్రజలతో నేరుగాసంబంధం ఉండే రెవెన్యూ, మున్సిపల్, విద్యా,ఆర్థిక, పశుసంవర్ధక,పోలీస్, పంచాయతీ రాజ్‌శాఖల్లో అవినీతి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. కొంతమంది లంచావతారులు చేతికి మట్టి అంటకుండా ప్రైవేట్‌వారిని నియమించుకుని లంచాలకు మరిగినారు.అవినీతి అధికారులు ఇకనైనా మారండి. ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించాలి.

-కె. సతీష్ రెడ్డి జయశంకర్, భూపాలపల్లి జిల్లా

### పనుల వేగం పెరగాలి!

రాష్ట్ర రాజధాని అమరావతికి 57 కిలో మీటర్ల రైలు మార్గం నిర్మాణం పూర్తి కావడానికినాలుగు సంవత్సరాలు పడుతుందని రైల్వే శాఖ ప్రకటించింది. 57 కిలో మీటర్ల మార్గానికి అంత సుదీర్ఘ కాలం పట్టడం ఆశ్చర్యంగా ఉంది! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ముఖ్యమంత్రి బుల్లెట్ ట్రైన్ అంటూ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉంది ! నిజానికి ఈ ప్రతిపాదిత మార్గం ఒక రైలు మార్గంనుంచి మరోమార్గానికి అనుసంధానించడమే, అదీ పూర్తిగా మైదానప్రాంతం! ఒక్క కృష్ణానదిపై రైల్వే బ్రిడ్జి తప్పితే మిగిలిన పనులు ఒకటి,రెండుసంవత్సరాల్లో పూర్తి చేయవచ్చు! రైల్వే బ్రిడ్జి కూడా ఇప్పుడు మొదలు పెడితే రెండు సంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు?భూసేకరణ ఇప్పటికే ప్రారంభ మైంది. నిర్మాణ పనులను విభజించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కాలయాపన చేయడం తగ్గించి పనుల్లో వేగం పెంచితే రెండుసంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు. ప్రజా ప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వం రైల్వేశాఖపై పనుల వేగానికి ఒత్తిడి పెంచాలి!

-జి. రామ కృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

ఈ ఎండాకాలంలో ఎండలు మరింత ఉగ్రరూపం చూపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో నీటి సంరక్షణ చర్యలు అత్యవసరమైతే ఆ చర్యలు ప్రస్తుత అవసరాలను తీర్చుకోవడంతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సాగాల్సిన అవసరం ఉంది. అయితే ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పార్కులేషన్ టాంక్స్ నిర్మాణం పైన గ్రామీణ అబివృద్ధి శాఖ అధికారులు దృష్టి సారించాలి. ఇకపోతే రైతులకు కూడా భూగర్భ జలం పెరగడంతోపాటు పశు పక్షాదులకు దాహం తీరే అవకాశం ఉంటుంది.దానివల్ల వేసవిలోకూలీలకు పని దొరకడంతోపాటు ఇంకా నీరుభూమిలోకి ఇంకి జల మట్టం పెరుగుతుంది.

-భారత అవినాష్, జనగామ

### వికలాంగులకు డిప్యుటేషన్ ఆపాలి

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాలలో పనిచేస్తున్న వికలాంగులైన లెక్చరర్స్,ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి.జులై2024లోకొత్తగా లెక్చరర్స్ గా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలలో నియామకం జరిగింది. సంవత్సర కాలం కూడా పూర్తికాకముందే ఇప్పుడే డిప్యూటేషన్ వలన చాలా ఇబ్బందులు కలుగుతాయి. నివాసం ఉండడానికి గదులు కిరాయికి తీసుకొని ఉంటున్నారు. వేరే ప్రాంతాలకు వెళ్లడం చాలా ఇబ్బందికరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చదువుల యజ్ఞంలో సమిధలు

**తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు వాస్తవ పరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఈ బోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలను వివరించలేక మానసిక ఒత్తిడిని తట్టుకోలేక తనువును చాలిస్తున్నారు. అయితే కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థమైనా యాజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపెట్టిన నాలుగు ముక్కలు రాసో,లేక మరో మార్గంలోనో ర్యాంకులు సంపాదించిన కొందరు విద్యార్థులు ఐఐటి లాంటి సంస్థల్లో చేరినా అక్కడ బోధనా పద్ధతుల్లో, విధానాల్లో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి.**

దామెర్ల సాయిబాబ

మేధస్సు పంచేవారు మనిషి, మనసును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు.మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పెంచే వారే కరవైపోతున్నారేమోననిపిస్తున్నది.అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. మొన్న ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలు వెలువడిన ఒక్క రోజే తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకున్నారు.కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేనాటికి మరెందరు సమిధలైపోతారో? వైద్య విద్యతోపాటు ఇంజినీరింగ్ ఇతర ప్రవేశపరీక్షల ఫలితాలు వచ్చే వరకు ఇంకెందరు ప్రాణాలు తీసుకుంటారనే ఆందోళన వ్యక్తమవుతున్నది.నిన్న మొన్నటివరకు ఎంతో ఉల్లాసంగాఉన్న భావిభారత పౌరులు పరీక్షా ఫలితాలు రాగానే ఏదో ఒక్క సబ్జెక్టులో తప్పామనో, లేక అనుకున్న మార్కులు రాలేదనో లాంటి చిన్నచిన్న కారణాలతో ప్రాణాలు తీసుకుంటున్నారు. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి యావత్ దేశం నివ్వెరపోతున్నది.ఒకరు కాదు, ఇద్దరు కాదు యేటా దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతున్నది. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతు లు వెదజల్లే దీపాల్లాంటివారు. భవిష్యత్‌లో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మి కంగా ఆరిపోతున్నారు. కని, పెంచిన వారి ఆశలను చిదిమే స్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరగవు తున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నోకారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడిని తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యంపాలై తనువులు చాలిస్తుంటే మరికొందరు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. భారత్‌లో 1995-2019 మధ్య కాలంలో వివిధ కారణాలతో లక్షా డెబ్బైరెండు వేల మంది బలవన్మ రణాలకు పాల్పడినట్లు జాతీయ నేర గణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టంచేసింది. దేశంలో ప్రతి గంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని ఎన్‌సి ఆర్‌బి గతంలో పార్లమెంటుకే నివేదించింది. పోని పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిల్లోనో, మెడికల్ కాలేజీల్లోనో సీట్లు సంపాదించిన వారు సైతం ఈ చదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరంగా ఐఐటిల్లో సీటు వచ్చిందని చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. మొన్న ఆ మధ్య హైదరాబాద్ ఐఐటిలో చదువుతున్న విద్యార్థి విశాఖపట్నం వెళ్లి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. 2019 లోనే ఐఐటిల్లో నే ఏడుగురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇప్పటివరకు ఈ మధ్యకాలంలో, కేంద్రీయ యూనివర్సిటీల్లో ఇరవైఐదు మంది, ఎన్ఐటిలో మరో ఇరవైఐదు మంది, ఐఐఎమ్‌లలో నలుగురు, ట్రిపుల్ ఐటిలో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. దేశం లో విద్యార్థులు బలవన్మరణాలు ప్రధాన మంత్రి నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షలఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలని తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్'అనే పుస్తకాన్ని ప్రధానమంత్రి స్వయంగా రాశారు.పది, పన్నెండు తరగ తుల విద్యార్థులు పరీక్షలఒత్తిడిని తట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో విశ్లేషించారు. మార్కుల కన్నా, తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు

## ఒక్క మాట

దృష్టిసారించాలనే లాంటి సూచనలు ఎన్నోచేశారు. వాస్తవంగా చూస్తే విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈదురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. గతం లో ఇంతటి దారుణ పరిస్థితులు లేవని చెప్పొచ్చు. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అవలంబించేవారు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి కూడా విద్యార్థులు తరలివచ్చేవారు. అప్పట్లో తరగ తుల్లో తక్కువ బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అత్యం త ప్రాధాన్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వ బడులే కానీ, ప్రైవేట్ బడులు అంతగా లేకపోయేవి. ఎక్కడో ఒకటి, రెండుఉన్నా వాటి నిర్వహకులు లాభాపేక్ష లేకుండా విద్యాబోధనే ధ్యేయంగానడిపేవారు. తెలంగాణలో వాటిని 'కాణిగ' బడులు అనేవారు. ఈబడుల్లో విద్యాభ్యాసం చేసినవారు ఉన్నత చదువులకు ఎదిగి ఎన్నో కీలకమైన పదవులు అలంకరించి సమాజానికి నిరుపమాన సేవలు అందించారు. కానీ రాను రాను విద్యవ్యాపారంగా రూపాంతరం చెందింది.మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యనుఅందించడంలో ప్రభుత్వపరంగా విఫలమవుతున్నారనే చెప్పొచ్చు.విధానాలు, ఆలోచనలు ఎన్నో ఉన్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు రావడంలేదు. అమలులో ఎన్నోలోపాలున్నాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోపక్క పిల్లల చదు వులకై తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగా మారింది. తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసం పుట్టిపెరిగిన ఊరును,తమ జీవనోపాధిని సైతం లెక్కచేయడానికి కడుపు చేతపట్టు కొని పట్టణాలకు, నగరాలకు, వలసవచ్చి చిన్నా చితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి జీతంలో పొదుపుచేసి తలతాకట్టుపెట్టి ఫీజులుకడుతున్నారు. మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదువుతేనే తాము కోరుకున్న ప్రొఫెషనల్ కాలేజీల్లో కావాల్సిన కోర్సులో సీటు దొరుకుతుందనే ప్రచారం పెరిగిపోయింది.మరోపక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నతవిద్యను అభ్యసించిన పిల్లలకే వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖాన్నిపొందాలని ఆరాట పడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్నతీరు ఆందోళన కలిగిస్తు న్నది. ఎన్ని వేలమంది తమ కాలేజీల్లో చదివితే ఎందరికి ర్యాంకు వస్తాయో చెప్పరు.కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకుల గూర్చి పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. తమ కాలేజీల్లో చదివిన వారికే ర్యాంకులు, సీట్లు వస్తాయని భ్రమ లు కల్పిస్తున్నారు. ఈ పోటీలో పిల్లలపై పడుతున్న ఒత్తిడి అంతా ఇంతాకాదు. ఆటపాటల్లో మరో ధ్యాస,వ్యాపకం అవకాశం లేకుండా చదివే లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. వారుపడుతున్న మానసిక ఒత్తిడి అంతా ఇంతాకాదు. ఈమానసిక ఒత్తిడితో పాటు అశాంతిని భరించలేక,అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, తమలో తాము నలిగినలిగి విపరీతమైన టెన్షన్‌కు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తలతాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు వాస్తవ పరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఈ బోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలను వివరించలేక మానసిక ఒత్తిడిని తట్టుకోలేక తనువును చాలిస్తున్నారు. అయితే కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థమై నా యాజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలే కపోతున్నారు. ఇలా బట్టీపెట్టిన నాలుగు ముక్కలు రాసో, లేక మరో మార్గంలోనో ర్యాంకులు సంపాదించిన కొందరు విద్యార్థులు ఐఐటి లాంటి సంస్థల్లో చేరినా అక్కడ బోధనా పద్ధతుల్లో, విధానాల్లో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ఇంకెందరో విద్యాకుసుమాలు రాలిపోకతప్పదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానాల రూపకల్పన దిశగామేధావులు అధ్యయనం చేయాలి. విద్యార్థిలోకాన్ని బలవంతపు చావుల నుంచి బయటపడేసేందుకు ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది.ఇందులో ఎలాంటినిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులను దేశంకోల్పోతుంది. అంతేకాదు తల్లితండ్రుల వైఖరిలో మార్పురావాలి. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో ఆ లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసం కాదు. •

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలేవి?


తరిగోపుల నారాయణ స్వామి

ప్రతి సంవత్సరం భారతదేశంలో సుమారు 1.5 లక్షల మంది రోడ్ యాక్సిడెంట్ల వల్ల మరణిస్తున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతోంది. అనేకమంది శారీరక వైకల్యాలతో బాధపడుతూ, జీవితాంతం బాధపడుతున్నారు. అజాగ్రత్త గమనాలు, రోడ్డుపరిస్థితులు వాహనదారుల నిర్లక్ష్యం, ఈ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు వేగంగా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, నిద్రలేని, అలసటతో వాహనం నడపడం, నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడింగ్ చేయడం, రహదారి మరమ్మతుల లోపం, అశుభ్రమైన రహదారులు కారణాలుగా చెప్పవచ్చు. భారత ప్రభుత్వం రోడ్డు భద్రత కోసం కొన్ని ముఖ్యమైన చట్టాలు, పథకాలను అమలు చేస్తోంది. మోటార్ వాహనాల సవరణ చట్టం - 2019 ప్రకారం జాగ్రత్తగా డ్రైవింగ్ చేయని వారిపై భారీ జరిమానాలు విధించడం ద్వారా భద్రతను పెంచేందుకు చట్టం సవరించబడింది. నేషనల్ రోడ్ సేఫ్టీ పాలసీ ,ఈ పాలసీ ప్రకారం విద్యార్థుల నుంచి డ్రైవర్ల వరకూ ప్రత్యేక శిక్షణలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ కఠిన నియమాలు, ప్రతి వాహనాన్ని సమయానికి పరీక్షించడం, డ్రైవింగ్ పరీక్షలను కఠినతరం చేయడం ద్వారా అర్హులకే లైసెన్స్ ఇవ్వడం జరుగుతోంది. రోడ్ ప్రమాదం జరిగినప్పుడు 108కు కాల్ చేసి అంబులెన్స్ రప్పించండి. ట్రాఫిక్‌ను నియంత్రించి ఇతర ప్రమాదాలను నివారించండి. ఫస్ట్ ఎయిడ్ ఇవ్వగలిగితే ఇవ్వండి. ఆసుపత్రికి వెళ్లే వరకు బాధితునికి ధైర్యం చెప్పండి,గుడ్ సమారిటన్ చట్టం ప్రమాదానికి గురైన వ్యక్తికి సహాయం చేసినవారిని ప్రభుత్వం గౌరవిస్తుంది, విచారణ చేయదు. ఇది సహాయపడేందుకు ప్రజలలో భయం లేకుండా చేస్తుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు ప్రాథమిక వైద్యం ఉచితంగా లభిస్తుంది. ముఖ్యంగా,రూ. 25,000 వరకూ నగదు లేని వైద్యం. ప్రభుత్వ ట్రామా ఆసుపత్రులు ఈ సేవ అందిస్తాయి. బాధితుడి ఆదాయ స్థాయి సంబంధం లేకుండా ఈ సేవ లభిస్తుంది. ఇది ట్రాఫిక్ పోలీస్ లేదా ఆసుపత్రి స్టాఫ్ సహాయంతో నమోదు చేయవచ్చు. చాలా రాష్ట్రాల్లో, ఈ సేవ కోసం ప్రత్యేకమైన అంబులెన్స్‌లు కూడా ఉన్నాయి. సమాజం బాధ్యత, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు గౌరవించాలి. ఇతరులకు అవగాహన కల్పించాలి. స్కూళ్లు, కాలేజీల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ప్రమాద సమయంలో బాధితులకు సహాయం చేయాలి. సోషల్ మీడియాలో రోడ్‌సేఫ్టీపై సందేశాలు షేర్ చేయాలి. తుదిగా మన ప్రాణం మన బాధ్యత అని ప్రతి వాహనదారుడు గుర్తించాలి. మనం పాటించే ఒక్క ట్రాఫిక్ నియమం, ఒక్క హెల్మెట్, ఒక్క సీటుబెల్ట్ మన ప్రాణాన్ని కాపాడగలవు. అలాగే ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలవు. మన భద్రత మన చేతుల్లో ఉంది. ఒక్క బాధ్యతాయుత నిర్ణయం వేల జీవితాలను కాపాడగలదు. ఇలా ప్రతి వాహనదారుడు ,రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ, తన ప్రాణాలను కాపాడుకుంటూ, ఇతరుల ప్రాణాలను రక్షించడంలో కూడా కాపాడడంలో కూడా బాధ్యత వహించాలి. అతివేగం అనర్థదాయకం. •

# మేధోసంపత్తితోనే భవిష్యత్ ఆర్థికాభివృద్ధి!

డాక్టర్. పిఎస్. చారి

మేధోసంపత్తి హక్కులు అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ ఆధారిత వృద్ధివైపు మారుతున్నందున మేధోసంపత్తి హక్కులు గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈహక్కులు ఆవిష్కర్తలు తమపనిని ఎలా ఉపయోగించాలో నియంత్రిం చడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడ్ మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్‌లు, భౌగోళిక సూచనలున్నాయి. ఈ హక్కుల సృష్టికర్తలకు ఒక నిర్దిష్టకాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచమేధోసంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్‌లు రోజువారీ జీవితంపై ఎలాప్రభావం చూపుతాయో అవగాహన పెంచ డానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ ఏప్రిల్ 26ని ప్రపంచ మేధోసంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది.ఈ 2025 సంవత్సర వేడుక మేధోసంపత్తి సంగీతంపై దృష్టిపెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి. మేధోసంపత్తి వ్యక్తులు, వ్యాపారాలు సమాజానికి చట్టపరమైనరక్షణ, పోటీప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టు బడులను ఆకర్షించడం,ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్స హించడం, ఆర్థికవృద్ధి, ప్రపంచగుర్తింపు, విస్తరణ, వ్యక్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా పేటెంట్గ్రాంట్లు, దరఖాస్తుల సంఖ్యను పరిగణన లోకి తీసుకున్నప్పుడు 2023లోచైనా అత్యధిక మేధోసం పత్తిని కలిగి అత్యధిక సంఖ్యలో పేటెంట్లను జారీచేసి, యునైటెడ్స్టేట్స్ నఅంతర్జాతీయ మేధోసంపత్తి సూచికలో, యునైటెడ్స్టేట్స్ 95.48శాతం స్కోరుతో సూచికలో ముం దుంది. తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధిచెందిన దేశాలు మేధోసంపత్తిహక్కులను పొందడం లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కుల ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేధోసంపత్తి హక్కులసంస్థ ప్రపంచ వాణిజ్యసంస్థ,వాణిజ్యమేధో సంపత్తి హక్కులు ఒప్పందం ద్వారా ప్రపంచ మేధోసంపత్తి నియ మాలపై విధాన ప్రభావంతోపాటు బలమైన పరిశోధన అభి వృద్ధి, పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన, చట్టపరమైన మేధోసంపత్తి మౌలికసదుపాయాలు, జ్ఞాన ఆధారిత ఆర్థికవ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార




వ్యూహం ఉన్నాయి. భారతదేశం పనితీరును చూసినప్పుడు, భారతదేశం 38.64శాతం స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేధోసంపత్తి చట్రాన్ని సూచిస్తుంది. 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వస్థానంలోఉంది. ట్రేడ్‌మార్క్‌లో భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా 4వస్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 6.1శాతం పెరుగుదల. ఇది భారతదేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్ కార్యాలయం 1 లక్షకుపైగా పేటెంట్లను మంజూరు చేసింది. ఇది మునుపటి సంవత్సరంకంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేధోసంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్యా,సాంస్కృతిక కారణాలవల్ల అభివృద్ధి చెందినదేశాల కంటే వెనుకబడిఉన్నాయి. భారతదేశం తన స్థూలదేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్నిపరిశోధన అభివృద్ధిలో 0.7శాతం పెట్టుబడి పెడుతుంది.ఇది అభివృద్ధిచెందిన దేశాలలో దాదాపు 2-3శాతం. భారతదేశంలో అగ్రశ్రేణిసంస్థలు ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేధోసంపత్తి హక్కుల అవగాహన కోసం మొత్తం పర్యావరణవ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేధోసంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచి ఉండటం బలహీనమైన అమలు మేధోసంపత్తి హక్కులదాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేధోసంపత్తిహక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్లు అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేధోసంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థికవ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటేసేవల ద్వారా ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దానిమేధో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది. దేశంలో మేధోసంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేధోసంపత్తి హక్కులను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేధోసంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్షకోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ ట్రేడ్‌మార్క్ అప్లికేషన్‌లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లోస్టార్టప్‌ల మేధోసంపత్తి రక్షణపథకం వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి. నేషనల్ భారతదేశంలో ప్రభావవంతమైన మేధోసంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేధోసంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సముపార్జనను సులభతరం చేయడానికి పేటెంట్స్ (సవరణ) నియమాలు, 2024ను నోటిఫైచేశారు. మేధోసంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపీని రక్షించుకోవడానికి ప్రోత్సహించడానికి ఫీజు రాయితీలు ఇవ్వబడ్డాయి. స్టార్టప్‌లు చిన్నసంస్థలకు పేటెంట్లలో 80శాతం వరకు, ట్రేడ్‌మార్క్‌లలో 50శాతం డిజైన్లలో 75శాతంవరకు ఫీజురాయితీ ఇవ్వబడుతోంది. మేధోసంపత్తి దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది కాబట్టి, దీర్ఘకాలిక వ్యూహంతో మరిన్ని మేధోసంపత్తి హక్కులని సాధించాలి. •

గుంటూరు వార్త

# అధైర్యపడొద్దు..దొంగలను పోలీసులు పట్టుకుంటారు

## -రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్



**కొల్లిపర,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** దొంగతనాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో ఇటీవల కాలంలో రాత్రి..పగలు అనే తేడా లేకుండా వరుస దొంగతనాలు జరగటంతో విషయం తెలుసుకున్న మనోహర్ పోలీసు అధికారులతో కలసి గ్రామంలో పర్యటించారు.దొంగ తనం జరిగిన భాదితులను కలసి ఎవరెవరి గృహాలలో ఎంత పోయింది అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అధైర్యపడవద్దని దొంగలను పోలీసులు పట్టుకు తీరుతారని చెప్పారు.క్షేత్రస్థాయిలో సాంకేతికంగా ఉన్న మా దగ్గర సమాచారాన్ని బట్టి దొంగలను ఎట్టి పరిస్థితులలో పట్టుకు తీరుతామన్నారు.మనోహర్ వెంట నాయకులు యర్రు వెంకయ్యనాయుడు,అడపా నారాయణరెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి,భీమవరపు కిషోర్‌రెడ్డి,కట్టా శ్రీహరిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తాం

## -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** తుపాకుల మోతలతో భారతావనిని భయపెట్టలేరని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ. ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి హిమనీ సెంటర్ వరకు కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెమ్మసాని రవి, కోవెలమూడి నాని, ఇంచార్జ్ మేయర్ సజీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ వంటి పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు మారణకాండను ప్రపంచం మొత్తం ఖండిస్తోందని తెలిపారు. ఇది కేవలం పిరికిపంద చర్య అని ఆయన దుయ్యబట్టారు. మతతత్వ ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాద వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు భారతదేశం నడుము కట్టిందని, ఉగ్రవాదుల చర్యలకు దీటుగా బదులిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి శాంతి పరిరవెల్లి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# "మలేరియా అంతం మనతోనే" పోస్టరును ఆవిష్కరించిన కలెక్టరు

**గుంటూరు కలెక్టరేట్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా "మలేరియా అంతం మనతోనే" అంశంతో రూపొందించిన ప్రచార పోస్టర్లు,బ్యానర్లు,వడదెబ్బపై ప్రజలకు అవగాహన నిమిత్తం రూపొందించిన పాంప్లెట్లు శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆవిష్కరించారు.కార్యక్రమంలో డాక్టర్ కె.విజయలక్ష్మి,డిఎంహెచ్ఓ,ప్రోగ్రామ్ ఆఫీసర్స్




డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు,డాక్టర్ సిహెచ్ రత్నమన్మోహన్,డాక్టర్ రోహిణి రత్నశ్రీ,సుబ్బరాయణం,జిల్లా మలేరియా అధికారి మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హాల్ టిక్కెట్లు నిలిపివేయడం పై నారా లోకేష్ స్పందించాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పిజీ విద్యా సంవత్సరం ముగుస్తున్న వేళ అనేక కళాశాలల్లో విశ్వవిద్యాలయాల్లో ఫీజులు కట్టలేదనే వంకతో హాల్ టికె ట్లు నిలిపివేయడంపై రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ స్పందించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పాలం నాసరయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.నారా లోకేష్ కలగజేసుకొని ఫీజు రియింబర్స్ మెంట్ ఎంతైతే పెండింగ్‌లో ఉందో ఆ మొత్తాన్ని కళాశాల/యూనివర్సి టీ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మెస్‌చార్జీలు పూర్తిగా కడితే కానీ హాల్ టిక్కెట్లు ఇవ్వననటం సరికాదన్నారు.నారా లోకేష్ స్పందించి యూనివర్సి టీ యాజమాన్యంతో మాట్లాడిఅందరూ పరీక్షకు హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నాణ్యతపై ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులదే భాధ్యత : నగర కమిషనర్

**గుంటూరుకార్పొరేషన్,ఏప్రిల్25,ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు టెండర్ పొందిన కాంట్రాక్టర్లు తప్పనిరిగా నిర్దేశిత గడువు మేరకు పనులు పూర్తీ చేసేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ కొరెటేపాడు, పెద్దపలకలూరు రోడ్, ఉద్యోగ నగర్, జేకేసి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను తనిఖీ చేసి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో టెండర్ అగ్రిమెంట్ లోని గడువు మేరకు కాంట్రాక్టర్లు పనులు పూర్తీ చేయాలని, పనుల జాప్యం వలన స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయ న్నారు. పనులు జరిగే సమయంలోనే నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యతపై ఫిర్యాదులు వస్తే సంబందిత ఇంజినీరింగ్ అధికారులే భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. సిసి రోడ్ల ఏర్పాటుకు ముందే తప్పనిసరిగా డ్రైన్ నిర్మాణం చేయాలన్నారు. సచివాలయాల వారీగా ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సరఫరా సమయాల్లో శ్యాంపిల్స్ సేకరించాలని, కలుషిత నీటి సరఫరా గుర్తిస్తే తక్షణం తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, శ్రీనివాస్, ఎస్ఎస్ సోమశేఖర్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఏపీ పాలిసెట్ 2025 హాల్‌టికెట్లు విడుదల

**మాచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డు ఏపీ పాలిసెట్ 2025 పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ హాల్ టికెట్లను విడుదల చేసింది. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్ట్ ఈ నెల 30వ తేదీన జరగనుంది. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. వాటిని అభ్యర్థులు ప్రింట్ తీసుకొని పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌లో నియమ నిబంధనలు విద్యార్థులు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. చివరివరకు వేచి చూడకుండా ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకోవాలని సూచించారు.

# ఆణిముత్యాలకు అరుదైన గౌరవం

## - పూర్తిస్థాయి చదువులకు అండగా ఉంటాం - విద్యార్థినుల ఇళ్లకు వెళ్లి అభినందించిన కలెక్టర్

**కారంపూడి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** చదువులమ్మ తల్లి నీడలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థినులు అధికారుల మన్ననలను ఆణిముత్యాలు అందుకున్నారు. మార్చి నెలలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో మండలంలోని ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పావని చంద్రిక 600 మార్కులకు 598 మార్కులతో ఉత్తీర్ణత సాధించి స్టేట్ ఫస్ట్‌ర్యాంకు సాధించారు. కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కోనేటి కావ్యశ్రీ 600 మార్కులకు 591 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లాస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడంతో శుక్రవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారి గృహాలలో కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన పావని చంద్రికను ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజా నాయక్ దత్తత తీసుకొని చదువులకు అయ్యే పూర్తి ఖర్చులను భరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు సాధించిచిన కావ్యశ్రీని దత్తత తీసుకొని చదువులకు అయ్యే ఖర్చు చెల్లిస్తానని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. దీంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.





**రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయండి :** ఒప్పిచర్ల గ్రామంలో ఎస్ పేట నుంచి జిల్లా పరిషత్ హైస్కూలు వరకు రోడ్డు అధ్వానంగా ఉండటంతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. కోటి 30 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేశామని జిల్లా పరిషత్‌లో నిధుల కొరత కారణంగా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని కలెక్టర్‌కు తెలిపారు. జడ్పీ సీఈఓతో మాట్లాడి నిధులు మంజూరయ్యే విధంగా చూస్తామని తెలిపారు. తొలుత పేటసన్నెగండ్ల గ్రామంలో ఉపాధిహామీ పథకంతో జరుగుతున్న నీటి కుంట పనులను పరిశీలించారు. కారంపూడిలోని వినుకొండ రోడ్డులో పశువుల దాహార్తి కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, గురజాల ఆర్‌డీఓ మురళి, తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ కసిన్యా నాయక్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం అనంతశివ, ఉపాధ్యాయులు పిన్నెల్లి వెంకటేశ్వర్లు, బిక్షమయ్య, వీఆర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పల్లెలో వికసించిన విద్యా కుసుమం

## - పదో తరగతి ఫలితాల్లో స్టేట్ 2వ ర్యాంకు సాధించిన తుమృకోట విద్యార్థిని సమీర

**రెంటచింతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే అందరూ తక్కువగా అంచనా వేస్తారు. కానీ ప్రతి ఏ ఒక్కరి సొత్తు కాదని, ఆత్మవిశ్వాసంతో విజయతీరాలకు చేరవచ్చని నిరూపించింది జడ్పీ పాఠశాల విద్యార్థిని షేక్ సమీర. ఇటీవల ప్రకటించిన ఏపీ ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 596 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల కేటగిరీలో మండలంలోని తుమృకోట గ్రామానికి చెందిన షేక్ సమీర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండోస్థానంలో నిలిచింది. తండ్రి మోటార్ రీవైండింగ్ మెకానిక్‌గా జీవనం సాగించే సామాన్య కుటుంబంలో షేక్ జానీ కుమార్తె సమీర మాచర్లలోని జడ్పీ బాలికల పాఠశాలలో చదువుతూ హాల్ టికెట్ నం. 2515111378 తో పదో తరగతి పరీక్షలు రాసింది. తన అసమాన ప్రతిభతో పరీక్ష ఫలితాల్లో మొత్తం 600 గాను 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకులో నిలిచి అబ్బురపరచింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ లెక్కలు, సైన్స్, సోషల్, ఫస్ట్ లాంగ్వేజ్‌లలో నూటికి నూరు శాతం మార్కులతోపాటు సెకండ్ లాంగ్వేజ్‌లో 99, మూడో లాంగ్వేజ్‌లో 97 మార్కులతో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సమీర పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని ఇటీవలే అందుకుంది. మంచి ఉత్తీర్ణతతోపాటు పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన సమీర ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం మన్ననలు పొందింది. మంచి మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించి తమ గ్రామానికి వన్నె తెచ్చిన విద్యార్థిని సమీరాను తుమృకోట గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా సమీర మాట్లాడుతూ తన భవిష్యత్తు లక్ష్యం మాత్రం సివిల్స్ రాసి ఐఏఎస్ అవ్వాలనే అభిలాషను వ్యక్తం చేసింది..



# గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిన అంకిత్ పాల్

**సత్తెనపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన జె.జె.ట్యూషన్ నిర్వాహకుడు (ఆంగ్ల అధ్యాపకుడు) ప్రత్తిపాటి బాబు కుమారుడు ప్రత్తిపాటి అంకిత్ పాల్ గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకున్నారు. విజయవాడలోని హాలెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా సంగీతం నేర్చుకొని 2024 డిసెంబర్ 1న 18 దేశాల్లోని 1046 మందితో స్వరాలు ఆలపించి ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం గిన్నిస్ బుక్ రికార్డు ధృవీకరణ పత్రం, మెడల్స్‌ను విజయవాడలో అందుకున్నారు. ఇతని మాతృమూర్తి వరలక్ష్మి ఉపాధ్యాయురాలు. అంకిత పాల్ ప్రస్తుతం పీఎం కేంద్రీయ విద్యాలయంలో ఎనిమిదోవ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.




# రోల్ మోడల్‌గా గుంటూరు ఈస్ట్

## -ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు,ప్రభాతవార్త,ఏప్రిల్25,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఒక యజ్ఞంలా పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరులోని 6వ డివిజన్ రైలు పేటలో రూ.36 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంటూరు పట్టణం రోల్ మోడల్ గా మారుతోందని తెలిపారు. ఏ వీధికెళ్లినా అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని, ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని చెప్పారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోనే 50 శాతానికిపైగా రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలు చేపట్టామని, మిగిలిన వాటినీ త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. స్థానిక నాయకులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో తూర్పు నియోజకవర్గంలో అడుగుపెట్టాలంటే ఎక్కడ సర్రున జారి కింద పడతామోననే భయం ఉండేదని చెప్పారు. మురుగు రోడ్లపై ప్రవహించేదని, రోడ్లు గుంతలుగా మారి అధ్వానంగా ఉండేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, ఇంచార్జ్ మేయర్ సజీల, కార్పొరేటర్ పోతుల సమత, డివిజన్ అధ్యక్షులు, జీజ, పోతురాజు చంద్ర, బాజీ మాస్టర్, గంట కిరణ్, ఫిరోజ్, సుభాని, వంగర ఏడుకొండలు, మస్తాన్ రెడ్డి, ఏసమ్మ, బాబు,వలి, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.



# సహృదయంతో పాడి రైతు కుటుంబాన్ని ఆదుకున్న మంత్రి నారా లోకేష్

## -స్థానిక నాయకుల ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత

**మంగళగిరి,ఏప్రిల్25,ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ పాడి రైతు కుటుంబానికి అండగా నిలబడి తన సహృదయాన్ని మరోసారి చాటుకున్నారు. మంగళగిరి మండలం, బేతపూడి గ్రామానికి చెందిన కలవకొల్లు ప్రసాద్ రావు యొక్క 15 పాడి గేదెలు ప్రమాదవశాత్తు ఐదు రోజుల క్రితం మృతి చెందాయి. రూ. 18 లక్షల విలువైన పాడి గేదెలు మృతి చెందటంతో తమ కుటుంబం జీవనాధారం కోల్పోయామని, తమను ఆదుకోవాలని ప్రసాద్‌రావు మంత్రి నారా లోకేష్‌ను స్థానిక నాయకుల ద్వారా కోరారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ శుక్రవారం స్థానిక నాయకుల ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేయించారు. ఆర్థిక సహాయం అందజేయడం పట్ల రైతు కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కలవకొల్లు ప్రసాద్ రావు మిత్రులు అందరూ కలిసి మరో రూ. 3 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ పాడి గేదెలు మృతి చెందటంతో ప్రసాద్‌రావు కుటుంబం ఎంతో నష్టపోయిందని, ప్రతిరోజు పాలిచ్చే గేదెలు మృతి చెందడం ఎంతో బాధాకరం అన్నారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ స్పందించి సహృదయంతో రైతు కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు. అలాగే ఎమ్మెల్యేగా భారీ మేజార్టీతో గెలిచి మంత్రి అయిన తర్వాత కూడా ఏ సమస్యతోనైనా ఏవరైనా ఇబ్బంది పడుతుంటే వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యారావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ్మ, కోసూరు గోవిందరావు, గైరుబోయిన భాస్కరరావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, ఆరుద్ర శివాజీ, అడపా మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులు, విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు : బాపట్లజిల్లా కలెక్టరు

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** గిరిజనులు, విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గిరిజనులు విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజనులు విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను పరిష్క రించడానికి ప్రభుత్వం ప్రతి4వ శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల మండలం వెదుళ్ళపల్లి, స్టువర్ట్ పురం ప్రాంతాలలో లో ఓలేటేజ్ సమస్య వల్ల విద్యుత్ ఉపకరణాలు కాలిపోతున్నాయని సమస్యను పరిష్క రించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులకు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. బాపట్ల మండలం అడవి పంచాయతీ యానాది కాలనీలో త్రాగునీటి సమస్య ఉందని ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.ఈ విషయమై పరిష్కరించ వలసిందిగా గ్రామీణ నీటి సరఫరా శాఖ సూపరిన్డెంట్ ఇంజనీర్‌ను కలెక్టర్ ఆదేశించారు. చీరాల మండలం బుర్ల వారి పాలెం వద్ద సిమెంట్ కల్వర్ట్ నిర్మించవలసిందిగా ప్రజలు కోరారని ఈ విషయం పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజన ప్రజలకు అవసరమైన గృహాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖఅధికారి పురుషోత్తం, జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ దిబోరా, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివలీల,గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామాప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి ,జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశం

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలన్నారు. బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. సమస్యల ను ఓపికగా వినాలన్నారు. పోలీస్‌శాఖపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలన్నారు. మహిళలు, బాలికలు, చిన్నారుల నుండి వచ్చిన ఫిర్యాదులపై వేగంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ కు వచ్చే ఫిర్యాదులను ఖచ్చితంగా శ్రద్ధ వహించాలన్నారు. ఫోక్సో కేసులు, మహిళలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని పూర్తిగా కట్టడి చేయాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని, విచారణ దశలో ఉన్న కేసులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి దర్యాప్తులో వేగం పెంచాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, డిఎస్పీలు కె.నాగేశ్వరరావు, హనుమంతరావు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.



# ప్రజల అర్జీలను కాగితాల్లా చూడకండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్25,ప్రభాతవార్త:** ప్రజల అంతరంగాన్ని గ్రహించినపుడే వారి పిర్యాదులకు అధికారులు న్యాయం చేయగలరని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. శుక్రవారం టిడిపి క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజలనుంచి సమస్యలపై అర్జీలను ప్రత్తిపాటి, కూటమి నాయకులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే అర్జీలు కేవలం కాగితాలు మాత్రమే కాదని, వాటిలో అనేకమంది వేదన, ఎప్పటినుంచో వారనుభవిస్తున్న బాధలు, అనేక అపరిష్కృత సమస్యలు ఉంటాయనే వాస్తవాన్ని అధికారులు గ్రహించాలని సూచించారు. పట్టణంలోని చీరాలరోడ్డులో మాజీమంత్రి రజిని మరిది విడదల గోపికి సంబందించిన లేఔట్‌కు ఎటువంటి అనుమతులు లేవని, అది అనధికారికంగా గత ప్రభుత్వంలో నిర్మించి ప్రజలను మోసం చేశారని మల్లెల శివనాగేశ్వరరావు మరికొంతమంది ప్రత్తిపాటి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి అప్పటికప్పుడే వాటి పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్ధులు లేరంటూ తమ గ్రామంలోని ప్రాథమిక



పాఠశాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, పాఠశాలలో 25మంది విద్యాభ్యాసం చేస్తున్నారని పురుషోత్తమపట్నం గ్రామస్తులు ప్రత్తిపాటి దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యను డిఈఓ దృష్టికి తీసుకువెళ్లి గ్రామస్తుల విజ్ఞప్తిని పరిశీలించి పాఠశాలను కొనసాగించాలని కోరారు.అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని విద్యార్ధులకు న్యాయం చేస్తామని డిఈఓ ప్రత్తిపాటికి తెలియచేశారు. ప్రభుత్వం కొత్తగా ఫించన్లు మంజూరు చేసిందని, అర్హులైనవారిని గుర్తించి ఫించన్లు అందించాలని ప్రత్తిపాటి సెర్ప్, సచివాలయ సిబ్బందిని అదేశించారు. ఒంటరి మహిళలు, వృద్దులు, వితంతువులు, దివ్యాంగులలో ఎవరికి అన్యాయం జరగటానికి వీలులేదని మాజీమంత్రి స్పష్టం చేశారు. పట్టణంలో ఏ వార్డులలో ఇంకా తాగునీరు సక్రమంగా అందటంలేదని మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందిని ప్రశ్నించారు. గతంలో చెప్పినట్లుగా ఆ సమస్యలను పరిష్కరించారా లేదా అని ప్రజలను ప్రత్తిపాటి ఆరాతీసారు. సబ్సిడి రుణాలకు ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను త్వరగా గుర్తించి రుణాలు అందించాలని ప్రత్తిపాటి బ్యాంకర్లకు సూచించారు. అన్నిపత్రాలు ఉన్నా, అర్హతలు ఉన్నా తనకు రుణం మంజూరు చేయలేదన్న యువకుడి పిర్యాదుపై ప్రత్తిపాటి బ్యాంకర్లతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం అర్హులందరికి సకాలంలో రుణాలు అందించి వారి జీవితాలు నిలదొక్కుకునేలా చూడాల్సిన భాద్యత బ్యాంకర్లపై ఉందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, సమద్‌ఖాన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, మద్దిబోయిన శివ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెదనందిపాడులో నేడే మెగా వైద్య శిబిరం

**పెదనందిపాడు ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** గుంటూరు శ్రీ అంజలి హార్ట్ లంగ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే. పెదనందిపాడు అశోక హైస్కూల్లో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ అంజలి హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. ఈ శిబిరంలో 8 రకాల వ్యాధులకు ఉచితంగా సేవలందిస్తున్నట్లు వారి పేర్కొన్నారు ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల వారు కూడా సద్వినియోగ పరుచు కోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 7032660189 ఫోన్లో సంప్రదించాలన్నారు.

# నెలాఖరుకు రీ సర్వే పూర్తి చేయాలి

-రైతుల సమస్యలు త్వరగా పూర్తి చేస్తాం
-సమస్యలున్న రైతులతో ముటేషన్లకు అర్జీలు నమోదు చేయించండి
-అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
-తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ పరిశీలించారు. ఈ నెలాఖరుకు జీటి వర్క్ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా రైతులకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా సిబ్బంది



పనిచేయాలన్నారు. రైతులకు భూములకు సంబంధించిన ముటేషన్లను వారితో విఆర్వోలు స్వయంగా అర్జీలు దాఖలు చేయిస్తే పూర్తి చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. గ్రామంలో మొత్తం 18బ్లాకులుగా విభజించి సర్వే జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 12బ్లాకులు పూర్తి అయ్యాయన్నారు. ఆరు టీములు సర్వే పనిలో నిమగ్నమయ్యాయన్నారు. రైతులు కూడా సహకరిస్తున్నట్లు చెప్పారు. ఈ గ్రామానికి చుట్టు ప్రక్కల ఎనిమిది గ్రామాలతో సంబంధముండడంతో కొద్దిగా ఆలస్యమవుతుందన్నారు. రీ సర్వేను నూరుశాతం పక్కాగా నిర్వహించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో నెరవేర్చాలన్నదే తమ ముందున్న కర్తవ్యమన్నారు. రైతులు రీ సర్వే జరిగే ప్రాంతానికి వచ్చి వారి వద్ద వున్న పత్రాలు చూపిస్తే మరింత వేగవంతంగా రీ సర్వే పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ రీ సర్వే జరుగుతున్న తీరును తహశీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రామారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగదాటి శ్రీనివాస్, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులున్నారు.

# వేసవికాలం ప్రజల దాహార్తిని తీర్చడానికి దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్25,ప్రభాతవార్త:** మండుతున్న ఎండలనుంచి ప్రజలకు ఉపశమనం కలిగేంచేందుకు దాతలు, స్వచ్ఛంద



సేవాసంస్థలు ముందుకు వచ్చి మంచినీరు, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయాటాన్ని ఒక భాద్యతగా భావించాలని ఆయన కోరారు. పట్టణంలోని అడ్డరోడ్డు కళామందిర్ సెంటర్ కూడళ్లలో ప్రభుత్వ ఆదేశాలతో స్ధానిక మున్సిపాలిటి వారు ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రారంభించారు. వేసవికాలం ముగిసేవరకు ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని మున్సిపల్ సిబ్బందిని ప్రత్తిపాటి ఆదేశించారు. తాగునీటికి వృధా చేయకుండా, ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం సూచించిన విధంగా పట్టణంలో సంచరించే మూగజీవాలకు కూడా తాగునీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, వేసవితాపం నుంచి వాటి ప్రాణాలు కాపాడాలని ప్రత్తిపాటి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, డిఈ షేక్ అబ్దుల్‌రహీం, జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, గంగా శ్రీనివాసరావు, తోట సత్యనారాయణ, ఆరికట్ల కోటేశ్వరరావు, మిరియాల రత్నకుమారి, షేక్ వహబ్, కనమర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మే1 నుండి సమ్మర్ కోచింగ్ క్యాంపు : నగర కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్25,ప్రభాతవార్త :** జిఎంసి ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి సమ్మర్ కోచింగ్ క్యాంప్ జరుగుతుందని, క్యాంప్ లో పాల్గొనే ఆసక్తి కల్గిన 14 ఏళ్లలోపు బాలబాలికలు స్టేడియం, స్విమ్మింగ్ పూల్‌లలో శనివారం నుండి అందుబాటులో ఉండే దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5:30 నుండి 7 గంటల వరకు క్యాంప్ జరుగుతుందన్నారు. క్యాంప్ లో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, స్కేటింగ్, టెన్నిస్, షటిల్ బ్యాట్మింటన్, చెస్, యోగా ధ్యానం, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్ అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. నెల రోజుల శిక్షణ అనంతరం జరిగే క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు, బహుమతులు అందిస్తామని తెలిపారు.



# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** మలేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ షారోను సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షారోను మాట్లాడుతూ ఇంటిలోపల, బయట నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. దోమ తెరలు వాడడం వల్ల ఈ వ్యాధికి దూరంగా ఉండవచ్చన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం ద్వారానే అనేక రకాలైన వ్యాధులు వ్యాప్తిస్తుంటాయన్నారు. జ్వరముగా ఉన్నట్లయితే తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యుల సలహా మేరకు మందులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ కె.హరిబాబు, కోటేశ్వరరావు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# పది ఫలితాలలో సెయింట్ ప్యాట్రిక్స్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ

**గుంటూరుతూర్పు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** పది ఫలితాలలో సెయింట్ ప్యాట్రిక్స్ హై స్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారని సెయింట్ ప్యాట్రిక్స్ విద్యాసంస్థల డైరెక్టర్ సాయిబాబు అన్నారు. శుక్రవారం లాలాపేట లోని స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో 10 ఫలితాలలో 590, 585, 582 ,మార్కులు సాధించిన షేక్ హుమేరా, హుమేరా పర్వీన్, ఆఫియా అమ్తుల్ లను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది ఫలితాలలో ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా తమ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించి గుంటూరు నగరంలో నెంబర్ వన్ గా నిల్చారని చెప్పారు. భవిష్యత్తు కాలంలో తమ సెయింట్ ఫ్యాట్రిక్స్ హై స్కూల్ విద్యార్థులు మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.



# నవయుగ వైతాళికులు డాక్టర్ కత్తి పద్మారావు దంపతులు

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** కొన్నివేల వర్ణాంతర, కులాంతర వివాహాలు నిర్వహించిన మహాకవి డాక్టర్ కత్తిపద్మారావు, మాతా



రమాబాయి అవార్డు గ్రహీత కత్తి స్వర్ణకుమారి ఈ సమాజానికి నవయుగ వైతాళికులని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ నేతల రమేష్ అన్నారు. స్థానిక లుంబినీవనాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలను నీతిగా, నిజాయితీగా నడిపిన త్యాగమూర్తులని వారిరువురిని కొనియాడారు. డాక్టర్ కత్తిపద్మారావు, కత్తి స్వర్ణకుమారి ఆధునిక మహాత్మాపూలే, సావిత్రిబాయిపూలే వంటి వారని చెప్పారు. కారంచేడు, చుండూరు, పిప్పర, కొత్తకోట, దంతారి, లక్ష్మీపేట వరకు ఎన్నో ఉద్యమాలన చేసిన పోరాటయోధులన్నారు. అందుకే వీరిరువురిని పశ్చిమ గోదావరి జిల్లా తరపున సత్కరించేందుకు వచ్చామన్నారు. ఎంతో మంది నాయకులను వీరు తయారు చేశారన్నారు. ఇకపోతే లుంబినీవనంలోని గ్రంథాలయాన్ని సందర్శించామన్నారు. ఇక్కడ ఉన్నన్ని గ్రంథాలు ప్రపంచంలో ఏ గ్రంథాలయంలో లేవన్నారు. 1989ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటి ఆక్ట్ తెచ్చిన ఘనత డాక్టర్ కత్తిపద్మారావుకు దక్కుతుందన్నారు. తొలుత పద్మారావు, స్వర్ణకుమారిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిగురుపాటి రత్నాకరరావు, నేతల భలేస్వామి, మాకారపు రాజు, గద్దె అచ్యుతరావు, పిఆర్వోలు గేరా ప్రసన్నకుమారి, శ్యామల, జొన్నలగడ్డ రాణి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఎన్ఆర్‌టి సెంటర్ వద్ద మానవహారం, దిష్టిబొమ్మల దగ్గం

**చిలకలూరిపేట,ఏప్రిల్25,ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన



దాడికి నిరసనగా శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్ ఆధ్వర్యలో నరసరావుపేట సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం జనసైనికులు టెర్రరిస్టుల గడ్డిదిష్టిబొమ్మలను దగ్గం చేశారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ 28మంది అమాయకులైన యాత్రికులను ఉగ్రవాదులు చంపటం దేశంలోని ప్రతిఒక్కరిని కలిచివేశిందని అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చెప్పినట్లు ఈ ఉగ్రవాదులను ఏరిపారేయాలని, చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తూ జోహర్లు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, ఖాదర్‌భాష, మునీర్‌హసన్, కే శివశంకర్, లీలా కిషోర్, వీరమహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు నారా లోకేష్ పెళ్లికానుక

**మంగళగిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణ పరిధిలోని 24 వ వార్డు ఏమినేని శివ నాగేశ్వరరావు కుమారుని వివాహానికి మంత్రి నారా లోకేష్ పంపిన పెళ్ళికానుక ను తెలుగుదేశం నాయకులు అందజేశారు. వధూవరులకు హేమాశ్రీ, దుర్గా సతీష్ కుమార్ కు నారా లోకేష్ పంపిన నూతన వస్త్రాలు బహూకరించడం జరిగిందనీ మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ బీసీసెల్ అధ్యక్షుడు గంజి చంద్రశేఖరరావు,గుంటూరు పార్లమెంటరీ పద్మశాలి సాధకార సమితి సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ,ఆకురాతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యాహక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి

**-మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి**

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** విద్యాహక్కు చట్టం-2009పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాస రెడ్డి సూచించారు. విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)సిపై అవగాహనా నిర్వహించారు. ఈ సెక్షన్‌ను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాల పిల్లలకు, బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకట తరగతిలో ప్రవేశానికి ఈ సెక్షన్ ఉపయోగపడు తుందన్నారు. అర్హులైన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే నెల 15వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సెక్షన్ ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్లిలలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాలు, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతంలో రూ.1.44లక్షలు లోపు ఆదాయం ఉన్నవారు అర్హులని చెప్పారు. ధృవీకరణకు ఆధార్‌కార్డు, బియ్యంకార్డు, డ్రైవింగ్ లైసెన్స్, తదితర గుర్తింపు కార్డులు జత చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు దేవరపల్లి దాసు, డి.విమల, జి.విజయ్ ఏసుబాబు తదితరులున్నారు.



# ఉగ్రదాడికి నిరసనగా కళామందిర్ సెంటర్‌వద్ద మానవహారం నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరులు

**చిలకలూరిపేటటౌన్, ఏప్రిల్25, ప్రభాతవార్త:** కాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో యాత్రికులపై ఉగ్రవాదులు దాడిచేసి 28మందిని అమానుషంగా హతమార్చడాన్ని ముస్లిం మైనారిటి వర్గాలు తీవ్రంగా ఖండించాయి. దీనిని నిరసిస్తూ శుక్రవారం కళామందిర్ సెంటర్ వద్ద ఆ వర్గాలు మానవహారంగా ఏర్పడి ఉగ్రవాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు. ఉగ్రవాదాన్ని అరికట్టాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం మైనారటి సోదరులు వేలాదిగా పాల్గొన్నారు.



# బొప్పూడి గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్న రూరల్ ఎస్ఐ అనిల్‌కుమార్

**చిలకలూరిపేటరూరల్, ఏప్రిల్25, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామ శివార్లలో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా రూరల్ ఎస్ఐ జి అనిల్‌కుమార్ తన సిబ్బందితో దాడిచేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి రూ 25వేల నగదు, పేకముక్కలను స్వాధినం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ.

పెదనందిపాడు ఏప్రిల్ 25 (ప్రభాతవార్త): ప్రపంచ మలేరియా దినోత్స్నవ సందర్బంగా శుక్రవారం పెదనందిపాడు మండల ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో వీధులలో ర్యాలీ జరుపుచూ ప్రజలకు




మలేరియా పై అవగాహన కలిగించారు మలేరియా అంతం మనతోనే, మన ఆరోగ్యం మన చేతుల్లోనే, దోమ పుట్ట రాదు.. దోమ కుట్ట రాదు, నెట్టు కట్టు.. దోమ ఫట్, చిన్న దోమ.. పెను ప్రమాదం, దోమకాటు... ఆరోగ్యానికి చేటు, వేప ఆకు పొగ... దోమల కు సెగ, నీటి నిలువలు... దోమలకు ఆవాసలు, ప్రతి శుక్రవారం.. ఫ్రైడే ని పాటించండి.. అంటూ నినాదాలతో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద స్వామి, షేక్ సుజ, ఆరోగ్యపరి వేక్షకులు ఈ.చెన్నయ్య పి. అరుంధతి, మహిళా ఆరోగ్య కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్బన్ సిఐగా వీరా నాయక్

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** పొన్నూరు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా లావూరి వీరానాయక్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గుంటూరు రేంజ్ ఆఫీసు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈయన గతంలో నగరంపాలెం, నెల్లూరు బాలాజీనగర్, గుంటూరు ట్రాఫిక్, బాపట్ల సీసీఎస్ తదితర చోట్ల విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరా నాయక్ మాట్లాడుతూ వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వేసవి సెలవులకు వేరే చోటకు వెళ్ళేవారు ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. ఇంటికి తాళం వేసి వేరు ప్రాంతాలకు వెళ్ళేవారు తమకు తెలియజేస్తే ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యం ద్వారా ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఇంటి వద్ద నిఘా ఉండేవిధంగా చర్యలు తీసుకొంటామన్నారు. బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్ళవద్దని కోరారు. అసాంఘిక కార్యక్రమాలు ఎవరు నిర్వహించినా నేరస్తులవుతారని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, పేకాట, సింగిల్‌నెంబర్, తదితర అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు ప్రత్యేక నిఘా ఉందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటివారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు పోలీసు వారికి సహకరిస్తే సుపరిపాలన అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు ప్రజలు గుర్తిస్తే తమకు తెలియజేవచ్చున్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



# 20వ వార్డు తెదేపా నాయకుడు సయ్యద్ బుజ్జిబాజీని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్25,ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు సయ్యద్ బుజ్జిబాజీ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స అనంతరం ఇంటివద్ద ఉన్న బుజ్జిబాజీని మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. ఆరోగ్యవిషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాటితో పాటు జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకుడు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్‌ఖాన్, గంగా శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, వార్డు పార్టీ నాయకులు ఉన్నారు.



# లక్ష్యం ప్రగతికి మార్గం : ఎంఈఓ శ్రీనివాసరావు

**పెదనందిపాడు ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) :** 10 వ. తరగతి లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు మనోధైర్యంతో చదువుకొని ఇంటర్లో ర్యాంకులు సాధించిన వారు చాలామంది ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలగా చదివి ఉన్నత స్థానాల కు ఎదగాలని. పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి ముద్దన శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక అశోక పాఠశాలలో పదవ తరగతిలో విద్యార్థులు నూటికి నూరు శాతం . ఫలితాలు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థులను అభినందించేందుకు పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ .పోపూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ బిడ్డలు చక్కగా చదువుకునేందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. ఫలితాలలో ప్రథమ స్థానం సాధించిన చుండూరు దివ్య(572). ద్వితీయ స్థానంలో ఉన్న బండి రేణుక(535). తృతీయ స్థానంలో ఉన్న జీ సూర్య ప్రకాష్ (520) లను ఎంఈఓ శ్రీనివాసరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి నాగేశ్వరమ్మ. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పశు సంక్షేమ పథకం పాల ఉత్పత్తిదారులకు భరోసా

**-సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు**

**పొన్నూరు, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** సంగం డెయిరీ అమలు చేస్తున్న పశు సంక్షేమ పథకం పాల ఉత్పితదారులకు భరోసాగా నిలుస్తుందని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామానికి చెందిన పశు సంక్షేమ పథకంలో నమోదు కాబడిన పశువు మరణించడంతో రైతు షేక్ జాన్‌బాషాకు రూ.70వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సంగం డెయిరీ అభివృద్ధికి, సంగం డెయిరీకి పాలు పోస్తున్న రైతులు, పశువుల సంక్షేమానికి సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. సంగం డెయిరీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పాలు పోసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం నిర్వాహకుడు గరిగంటి సాయిబాబు, షేక్ సైదావలి, వేజండ్ల సంగం డెయిరీ బిఎంసి ఇన్‌చార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వర్క్‌షాప్‌ను ప్రారంభించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** శివప్రియ నగర్‌నందు షేక్ జానీభాష ఏర్పాటుచేసుకున్న జానీ ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌ను మాజీమంత్రి, స్ధానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కన్వీనర్ తోట రాజారమేష్, టిడిపి నాయకులు, షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్‌ఖాన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, తోట రమేష్, తోట పూర్ణచంద్రరావు, తోట చంద్రశేఖర్, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లాలు పాల్గొన్నారు.



# 27న ఉప్పలపాడు లో ఉచిత కంటి వైద్య శిబిరం

**పెదనందిపాడు 25 (ప్రభాతవార్త) :** పెదనందిపాడు రోటరీ క్లబ్ వారు దాతలు అరవపల్లి సత్యవతి. రాంబాబు. దీపల సహకారంతో మండలంలోని ఉప్పలపాడు శ్రీ సత్య సాయి దేవస్థానం లో 27వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు. రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ శివప్రసాద్. ఎన్ వి ఎస్ నాగేశ్వరరావు లు శుక్రవారం తెలిపారు. పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అమృత్వ నివారణ సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 9866332703,9849806085.లో సంప్రదించాలన్నారు.

# పిఎం, సిఎం పర్యటనలపై ఆర్డీవో, ఎమ్మెల్యే సమీక్ష

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొనే సభను విజయవంతం చేయడంపై శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో ఆర్డీవో మధులత అధ్యక్షతన మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అమరావతిలో మే 2వతేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటన జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రధాని పర్యటనను, సభను నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు సంబంధించి పల్నాడు జిల్లా నుండి లక్షల సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్ళేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అదే విధంగా డివిజన్ స్థాయిలో ప్రత్యేకంగా నియోజకవర్గ స్థాయిలో సభకు వెళ్ళే వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుందన్నారు. పురపాలక సంఘ పరిధిలో వార్డుల నుండి సభకు వెళ్ళేవారి కోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుతామన్నారు. అదే విధంగా బస్సులలో భోజన సదుపాయం ఏర్పాట్లను అధికారులు చూడాలన్నారు. దీంతో పాటు ప్రత్యేకంగా పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ఉన్న లోపాలను సరిదిద్దుకోవాలని సూచనలు చేశారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని ఆర్డీవో మధులత, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు ఆదేశాలిచ్చారు. మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు, ఎం.ఇ.కనకారావు, అధికారులు ఉన్నారు.



# పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే అధికారుల లక్ష్యం

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే అధికారుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పొదుపు మహిళల జీవనోపాధుల వృద్ధిపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 3.39 లక్షల మంది పొదుపు మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారన్నారు. వారి ఆర్థిక స్థితిగతులు మార్చాలన్నారు. ఇందుకోసం 59,812 మంది మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించాలన్నారు. ఆయా పథకాల ద్వారా రాయితీ రుణాలు పంపిణీ చేయాలన్నారు. వివిధ రంగాలలో జీవనోపాధి కొరకు యూనిట్లను స్థాపించాలన్నారు.ఆర్థికంగా ఎదగాలనే ఆసక్తి ఉన్న మహిళా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకతతో పక్కాగా జరగాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు, ఆశయాలకు తగినట్టుగా అధికారులు పనిచేయాలన్నారు. ఒక్కొక్క మహిళకు కనీసం రూ.ఒక లక్ష నుంచి రూ.పది లక్షల వరకు రుణాలు కల్పించాలన్నారు. 16 శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొదుపు మహిళల జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమం జయప్రదంగా సాగడానికి ఆయా నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు.శ్రీనిధి, ఉన్నతి పథకాల ద్వారా 12,500 పాడి గేదెల యూనిట్లు పంపిణీ చేయడానికి రూ.125 కోట్లు వెచ్చించాలన్నారు. అదే మాదిరిగా మూడువేల యూనిట్లు గొర్రెలు మేకలు, 2000 యూనిట్లు బేకరీలు, కోళ్ల ఫారాలు, 287 యూనిట్లు పౌష్టికాహారాల ఉత్పత్తి కొరకు ఉద్యాన పంటలు సాగు చేసేలా చూడాలన్నారు. పీఎంఈజిపి కింద 125 యూనిట్లు, ఒక వెయ్యి యూనిట్లు పీఎంఎఫ్ఎంఈ యూనిట్లు, 3,250సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు సహకరించాలని కలెక్టర్ చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 25 వేల మంది మహిళల గృహాలకు రాయితీపై సౌర విద్యుత్ ఇప్పించాలన్నారు. పశు దానా ఉత్పత్తి కొరకు 12,500 యూనిట్లు రాయితీపై ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 1,031 గ్రామ సంఘాల ద్వారా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమం జయప్రదానికి కృషి చేయాలని, అధికారులు నిబద్ధత పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, కమిటీలోని సభ్యులైన అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్టణంలోని వివిధ వార్డుల నుండి, నరసరావుపేట, రొంపిచర్ల మండలాల్లోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో అర్జీదారులు ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు దరఖాస్తులను అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఎక్కువగా అర్జీదారులు తమకు ఇళ్ళ స్థలాలు కావాలని, రేషన్‌కార్డులు ఇప్పించాలని, పెన్షన్లు ఇప్పించాలని కోరారన్నారు. అదే విధంగా చదువుకున్న తమ పిల్లలకు ఉద్యోగ అవకాశాలు చూపాలని కోరడం జరిగిందన్నారు. వీరితో పాటు స్థానికంగా తమ వీధులలో డ్రైన్ల నిర్మాణం, సి.సి.రోడ్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారవేదికను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సత్వరమే పరిష్కారమయ్యే అవకాశం ఉన్న సమస్యలకు సంబంధించి ఆయాశాఖల అధికారులకు ఆదేశాలిచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి, కొల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణ వాసులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందించారు. వచ్చిన వినతులలో గృహ, పెన్షన్, వైద్యం, రేషన్‌కార్డులు, ఇళ్ళ స్థలాలకు సంబంధించి అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ భరోసా ఇచ్చారు.




# బాధితులకు అండ సిఎం సహాయ నిధి

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** బాధితులకు సిఎం సహాయ నిధి అండగా ఉంటుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.శుక్రవారంస్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 14 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ. 10,18,780 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం మండలం ఎం వి రాజుపాలెంకి చెందిన ఆట్ల శివరామ కృష్ణారెడ్డి కి రూ. 2,06,421లు,ఎమ్ వి రాజుపాలెంకి చెందిన ఆట్ల వెంకటేశ్వర రెడ్డికి రూ. 1,53, 329లు,ఎం వి రాజుపాలెం కి చెందిన ఆట్ల కేశవరెడ్డికి రూ. 99,157లు, బుద్ధాం గ్రామానికి చెందిన ఏమినే ఏడుకొండలుకి రూ. 92,328లు, బుద్ధం గ్రామానికి చెందిన నర్రా శివ నాగరాజుకి రూ. 62,983లు, సమ్మెటివారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు కృష్ణారెడ్డికి రూ. 62, 266లు,ఎం వి రాజుపాలెం గ్రామానికి చెందిన షేక్ మాలిన్ బేగ్‌కి రూ. 58,752లు,పాతనందపాలెం గ్రామానికి చెందిన కుంచాల పిచ్చి రెడ్డికి రూ. 50,895లు, శీలంవారి పాలెం గ్రామానికి చెందిన శీలం నాగిరెడ్డి కి రూ. 47,175లు,శీలంవారి పాలెం గ్రామానికి చెందిన జయలక్ష్మి కి రూ. 43,727లు,కర్లపాలెం గ్రామానికి చెందిన షేక్ నూర్జహాన్ కి రూ. 40,000లు,నమ్మటివారిపాలెం గ్రామానికి చెందిన శీలం వీరస్వామి రెడ్డికి రూ. 35,000లు, కర్లపాలెం గ్రామానికి చెందిన బిట్టు వెంకట ప్రశాంత్ శ్రీ కి రూ. 35,000లు, కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామానికి చెందిన గూడెంశెట్టి సత్యనారాయణకి రూ. 31,741ల చెక్కులను ఆయన అందజేశారు.




# మండలంలో పబ్లిక్ గ్రీవెన్స్ సెల్

**కొల్లూరు, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని ది ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ నందు శుక్రవారం పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ గ్రీవెన్స్‌కు విశేషమైన స్పందన వచ్చినది. ఈ కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొనడం జరిగింది. మండల పరిధిలోని అనేక మంది ఈ గ్రీవెన్స్‌లో పాల్గొని వారి సమస్యలను నక్కా ఆనందబాబుకు తెలియజేయడం జరిగింది. వెంటనే ఆయన స్పందిస్తూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, కొల్లూరు మండల తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎన్.నరసింహారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు యలవర్తి కోటేశ్వరరావు, సుంకర రామ్మోహన్‌బాబు, మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు స్ఫూర్తిదాయకంగా, ఆహ్లాదకరంగా కొనసాగాలి

**పిట్టలవానిపాలెం,ఏప్రిల్25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగుపాలెం గ్రామంలోని యువతకు వేసవిసెలవులలో క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో సంగుపాలెం, కురప్పాలెం యువకులకు క్రికెట్ బ్యాట్లు, బంతులు పంపిణీ చేయటం జరిగిందని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల వలన అహ్లాదం, ఉత్సహం, ఐక్యత, ప్రేమ, అనురాగం, పట్టుదల, శారీరక వ్యాయామం, పోటీతత్వం అలవాడుతాయన్నారు. ఈ వేసవిలో యువత ఎండలకు తిరగకుండా, చేదువ్యసనాలకు అలవాటుకాకుండా మంచి వాతావరణంలో క్రీడలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నామని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలను ప్రోత్సహిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ క్రీడలను ప్రోత్సహిస్తూ, క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తూ, క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందిస్తూ, వారిని ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న శాసనసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బర్మా జాన్ బాబు, బర్మా శామ్యూల్ చందోలు జగ్జీవన్ రావు, చందోల్ రవి మరియు యువకులు పాల్గొన్నారు.




# పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర వాదం నశించాలి

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర వాదం నశించాలని సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు అన్నారు.పెహల్ గ్రామ్ లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా శుక్రవారం నాడు బాపట్ల జమ్ములపాలెం ఫ్లైఓవర్ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా నాయకులు ఇతర లౌకిక ప్రజాస్వామ్యవాదులు అందరు కలిసి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ ప్రజాస్వామ్య లౌకికవాదులు ఖ లిలు ద్దీన్ మేక తోటి శరత్ ఐజాక్ ప్రవీణ్ ఎల్ఐసి ప్రసాదరావు గొర్ల ఏడుకొండలు షేక్ ఇలియాస్ బోయిన సూరి బాబు వడ్లమూడి వెంకట భాస్కరరావు ఎర్రాకుల వాసు దర్శి భాస్కరరావు కొమ్మన బోయిన ఫణికుమార్ మైనారిటీ సోదరులు నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

**కొల్లూరు, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) :** జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కంచర్ల ఏసుబాబు బైక్ యాక్సిడెంట్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందడంతో పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడంతో వారి కుటుంబానికి భరోసాగా రూ.5లక్షలు చెక్కును వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తూ భవిష్యత్తులో వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధన్‌ప్రసాద్, జువ్వలపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి

**పిట్టలవానిపాలెం,ఏప్రిల్25,ప్రభాతవార్త:** వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అని చందోలు ఎస్ ఐ శివకుమార్ యాదవ్ అన్నారు.మండల పరిధిలోని రెడ్డి పాలెం సెంటర్‌లో శుక్రవారం ఆయన వాహన తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు.సరియైన వాహనపత్రాలు లేని వాహనాలను ఆయన కేస్ లు నమోదు చేసి అపరాధ రుసుము విధించారు.



# ఉగ్రదాడిని నిరసిస్తూ మాచర్లలో ర్యాలీ

**మాచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో గురువారం రాత్రి కశ్మర్ పహల్గాంలోని ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. సీపీఐ కొమెరా వీరాస్వామి భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సుమారు 26 మంది యువకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఘటనను ఉగ్రవాదుల పిరికిపందల చర్యగా భావిస్తున్నామన్నారు. ఉగ్రమూకలతో పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతుందని, భారత్ చేతిలో తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. భారత సైనికులు కన్నెర్ర చేస్తే పాకిస్తాన్‌కు మనుగడ కష్టమేనన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రాంతంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, చరిత్రలో మర్చిపోలేని ఘటనకు నిఘా వర్గాల వైఫల్యమే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలతో పాటు, గుర్రంపై పర్యటకులను బైసారన్ తీసుకువెళ్లే హుస్సేన్ కుటుంబాన్ని కూడా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, ఏఐవైఎఫ్ నాయకులు నర్రా రంగస్వామి, ఎంసీపీఐయు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ యూనియర్ రాష్ట్ర నాయకులు ఎస్ఎండీ బాషా, ఎనగంటి చిన్న రామయోగి, మంజుల లక్ష్మయ్య, కొణపర్తి బ్రహ్మాచారి, ప్రదీప్, అనిల్, నారాయణ, సాయి గణేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితునికి తెదేపా నేతల ఆపన్నహస్తం

**రెంటచింతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** స్థానిక రేగుల మాన్యంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఘటనలో పూరిగుడిసె దగ్ధమై నిరాశ్రయుడైన బాధితునికి స్థానిక తెదేపా నేతలు ఆపన్నహస్తం అందించి ఆదుకున్నారు. రేగులమాన్యంలో నివాసం ఉంటూ ఇంటి నిర్మాణానికి ఉపయోగించే సిమెంటు వరలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న చలంచర్ల శ్రీను పూరి గుడిసె శుక్రవారం ఉదయం విద్యుదాఘాతంతో చెలరేగిన మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. అగ్ని ప్రమాదంలో వరలు కాలిపోవడంతో రూ.80 వేల ఆర్థిక నష్టం జరిగి కుటుంబం నిరాశ్రయమైంది. ప్రమాద సమాచారంతో తెదేపా నేతలు తక్షణం స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. సంఘటనా స్థలికి వెళ్లిన తెదేపా నేతలు బాధితుడికి నిత్యావసర సరకులతోపాటు రూ.5 వేలు నగదు ఆర్థిక సహాయంగా అందించి మానవత్వం చాటుకున్నారు. బాధితుని పరామర్శించిన తెదేపా నేతలు పునరావాసానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నేతలు గొంటు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, నారాయణపురం శ్రీనివాసరావు, మారాసు శ్రీను, బాలస్వామి, హనుమంతు, గోపయ్య, రాయపరెడ్డి, వీఆర్వోలు నాసరరెడ్డి, విఘ్నేష్ పాల్గొన్నారు.




# కలిసికట్టుగా పనిచేద్దాం!

**రెంటచింతల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని తహశీల్దారు మేరీ కనకం అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దారుకు అభినందనలు తెలిపేందుకు శుక్రవారం కార్యాలయానికి వచ్చిన ప్రజాప్రతినిధులతో సమావేశమై ఆమె మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నేతలను గౌరవిస్తానని, వారితో సత్సంబంధాలు కలిగి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారును మాజీ ప్రజాప్రతినిధులు శాలువా కప్పి సత్కరించగా ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ప్రజాప్రతినిధులు ఆదూరి ఇన్నారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి, గంజి బాలరెడ్డి తదితరులున్నారు.



# ప్రిన్సిపాల్ డి వెంకట్రావుకు పురస్కారం

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** 2024-25 సంవత్సరంలో రాష్ట్రీయ గ్రామీణ స్వశక్తీకరన్ అభియాన్ పథకం కింద అత్యధిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ డి వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వం నుండి అత్యుత్తమ అధికారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరావు ను శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, సభ్యులు ఎం. నరసింహా రావు, ఈ టి సి వైస్ ప్రిన్సిపల్ పి పద్మజ, ఫ్యాకల్టీ సభ్యులు కే లలిత, పి రామకృష్ణ, జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మాతృ శివానంద కళాక్షేత్రంలో చిన్నారులకు శిక్షణ

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** నరసరావుపేటలోని మాతృ శివానంద కళాక్షేత్రంలో చిన్నారులకు వివిధ రంగాలలో ప్రత్యేకమైన శిక్షణను నిర్వాహకులు అందిస్తున్నారు. చదువుతో పాటు చిన్నారులు కలలు నేర్చుకోవాలని శిక్షకులు తెలియజేస్తున్నారు. ఇటువంటి కళా ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో దాగివున్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని శిక్షకులు వివరిస్తున్నారు. తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి ప్రాంతాలలో ప్రత్యేక ప్రదర్శనలు తమ విద్యార్థులు అందించడం సంతోషంగా ఉందన్నారు. శిరీష, సాత్విక, వైష్ణవిలు బ్రహ్మోత్సవాలకు సైతం హాజరై ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. డ్యాన్స్ మాస్టర్ డాక్టర్ కృష్ణశ్రవణ్ తమ విద్యార్థులను ప్రతిభను తెలియజేశారు.



# 590 మార్కులు సాధించిన విద్యార్థిని రమ్యశ్రీకి సన్మానం

**మాచర్లటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం అయ్యప్పరెడ్డి హరిణి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నూరుశాతం ఉత్తీర్ణతకు సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. కంభంపాటి రమ్యశ్రీ 590 మార్కులు, జి.ప్రవల్లిక 588 మార్కులు, బాల్యం శతరెడ్డి 584 మార్కులు, శ్రీకాంత్‌రెడ్డి 581 మార్కులు, శివసత్యమోహన్ 578 మార్కులు, సింధుశ్రీ 576 మార్కులు సాధించినట్లు ఆమె వివరించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



# 29వ వార్డు వైకాపా కౌన్సిలర్ తెదేపాలో చేరిక

**మాచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ వైకాపా ముస్లిం మైనార్టీ కౌన్సిలర్ శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. 29వ వార్డు కౌన్సిలర్ సుభానీ వెల్దుర్తిలోని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి తెదేపా కండువాను కప్పుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు తెదేపాలో చేరినట్లు ఆయన తెలిపారు.



# పార్కులను పట్టించుకోండి సారూ!

**మాచర్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఉన్న శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ పార్కు డంపింగ్ యార్డును తలపిస్తోంది. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే సందర్శకులు సేద తీర్చేందుకు వీల్లేకుండా పోయింది. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. పార్కులు బీరు సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు పడి వ్యర్థాల కేంద్రంగా మారింది. మున్సిపల్ అధికారులు పార్కును అందుబాటులోకి తేవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.




# క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొల్లూరు, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త) :** మండలంలోని జడ్పీహెచ్ హైస్కూలు పెరేడ్ గ్రౌండ్లో శుక్రవారం క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంటును ప్రారంభించిన వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# శక్తి యాప్‌పై మహిళలకు విస్తృత అవగాహన

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** మహిళలు అత్యవసర పరిస్థితులలో తక్షణ పోలీస్ సహాయం పొందేందుకు శక్తి యాప్ రూపొందించబడిందని శక్తి టీమ్ ఎస్.ఐ హాబిబాలు తెలిపారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని శక్తి బృందాలు కళాశాలలు, కార్యాలయలు,



అంగన్వాడీ కేంద్రాలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని కె.ఎస్.ఆర్ హ్యాంలూమ్స్ నందు విధులు నిర్వహిస్తున్న మహిళలకు శక్తి యాప్ ఆవశ్యకత, అందులో నిక్షిప్తమైన సమాచారం, వినియోగించు విధానం తదితర విషయాల గురించి శుక్రవారం చీరాల సబ్ డివిజన్ శక్తి టీమ్ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులు నిమిషాల వ్యవధిలో మీ చెంతకు చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు. మొబైల్ లో శక్తి యాప్ ఉంటే రక్షణగా మీ చెంత ఎల్లప్పుడూ పోలీస్ ఉన్నట్లేనన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు శక్తి యాప్ లో సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ను ఎంచుకుంటే వాలు, ధీమాగా, ధైర్యంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చునని తెలిపారు. మహిళలు యాప్ వినియోగించుకొని ఏదైన కొత్త ప్రదేశంలో రాత్రి సమయంలో వేచి ఉండేందుకు సురక్షితమైన షెల్టర్ ల సమాచారాన్ని తెలుసుకోవచ్చునని తెలిపారు. దీనిలో అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించిన సమాచారం, దగ్గరలో ఉండే పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ లు, పోలీస్ అధికారి మొబైల్ నెంబర్ లు తదితర వివరాలతో పాటు ఇతర విస్తృతమైన సమాచారం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క మహిళా తమ మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకొని సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల శక్తి బృందం సభ్యులు, కె.ఎస్.ఆర్ హ్యాంలూమ్స్ యాజమాన్యం, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మే 8వ తేదీన ఉత్తమ కలెక్టర్ గా అవార్డు అందుకోనున్న వెంకటమురళి

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** రెడ్ క్రాస్ సంస్థలో ఎక్కువ శాతం సభ్యత్వాలు సేకరించినందుకు గాను జిల్లాకలెక్టర్ జె.వెంకట మురళి గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు. బాపట్ల జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు సహకారం తో 16లక్షల రూపాయలు సభ్యత్వాలు మరియు రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు సేకరించిన 2లక్షల రూపాయలు రెడ్ క్రాస్ సంస్థకు అందజేశారు. జిల్లా కలెక్టర్ చేసిన సేవలను గుర్తించి గవర్నర్ మే 8వ తేదీన ఉత్తమ కలెక్టర్ గా అవార్డును ప్రధానం చేయుటకు ఎంపిక అయినట్లు గవర్నర్ కార్యాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్ కు ఫోన్ సమాచారం వచ్చింది.



ఉత్తమ కలెక్టర్ గా ఎంపిక అయినందుకు జిల్లా అధికారులు కలెక్టర్ వెంకట మురళిని అభినందించారు. బాపట్ల జిల్లా అధికారులు రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణబట్టు సహకారంతో చేయగలిగామని కలెక్టర్ చెప్పారు.

## తుఫాన్,వరదలు వచ్చినప్పుడు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** వరదలు తుఫాన్ లు వచ్చినప్పుడు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు.



శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దక్షిణ పశ్చిమ రుతు పవనాలు వీస్తాయనే భారతీయ వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియ జేశారు. జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రహదారులు, విద్యుత్ సౌకర్యం వెంటనే పునరుద్దించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. మత్స్యకార గ్రామాలలో వృద్ధులను,చిన్న పిల్లలను, గర్భిణీ స్త్రీలను, పూర్తిగా మంచం మీద ఉన్న వారిని గుర్తించాలని ఆయన చెప్పారు. తుఫానులు వరదలు సమయాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి తుఫాన్ షెల్టర్ల మరమ్మతులు చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఎక్కువగా కృష్ణానది పరివాహ ప్రాంతంలో కరకట్టకు గండ్లు పడే ప్రాంతాలను గుర్తించి అవసరమైన వాటికి మరమ్మతులు చేపట్టడానికి ప్రతిపాదనలు తయారు చేయ వలసిందిగా ఇంజనీరింగ్ అధికారు లను కలెక్టర్ ఆదేశించారు.తుఫాన్లు వరదలు సమయాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మెడిసిన్స్ అందుబాటులో ఉంచు కోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆయన ఆదేశించారు. తుఫాన్లు వరదలు సమయాల్లో మండల , డివిజన్ , జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. తుఫాన్లు వరదలు వచ్చే సమయాల్లో ప్రజలకు రేడియోలు టీవీలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ , జిల్లా సహకార శాఖ అధికారి శ్యామ్ సన్, జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాస నాయక్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఉద్యానవన పంటల సాగుదిశగా ప్రోత్సహించండి

### -ఉద్యానవనశాఖ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్25,ప్రభాతవార్త:** హార్టీకల్చర్‌కు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాల గురించి రైతాంగానికి వివరించి పంటలు సాగుచేసేలా చూడాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి సూచించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఉద్యానవనశాఖ అధికారులతో



నిర్వహించిన సమీక్షలో అధికారులకు ప్రత్తిపాటి పలు సూచనలు చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చేలా అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు శిక్షణ ఇవ్వాలని ప్రత్తిపాటి కోరారు. ఉద్యానవన పంటల సాగుదారులకు ప్రభుత్వం అందించే రాయితీలు, పరికరాల రుణాలపై సంబందిత శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. చిలకలూరిపేట పరిసర ప్రాంత రైతులు ఎక్కువగా వాణిజ్యపంటలు సాగుచేస్తూ నష్టపోతున్నారని, వారిని ఉద్యానవన పంటల సాగువైపు మళ్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. తృణధాన్యాలు, పూలు,పండ్లతోటల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆయా ఉత్పత్తులకు మార్కెట్‌లో ఉండే గిరాకి, వాటికి లభించే ధరల వివరాలు రైతులకు తెలియచేయాలని అన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో డ్రాగన్, బొప్పాయి సాగు చేపట్టారని, ఆయా పంటల సాగులోని లాభనష్టాలపై అధికారులు అధ్యయనం చేయాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యానవన పంటలు సాగుచేసిన రైతులకు ప్రభుత్వం నుంచి రూ50లక్షలు సబ్సిడి అందినట్లు, భవిష్యత్‌లో అది మరింత పెరిగేలా చూస్తామని ఉద్యానవన శాఖాదికారి విషాల్ ప్రత్తిపాటికి తెలియచేశారు. ప్రభుత్వం నుంచి రావల్సిన సబ్సిడీలు, పరికరాలు, ఇతర రాయితీలపై హార్టీకల్చరల్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని, ఏదైనా సమస్యలు ఉంటే తక్షణమే తెలియచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, కందిమళ్ల రఘురామారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా జిజిహెచ్‌లో " చెక్ బీపీ స్టాప్ స్ట్రోక్ "

**గుంటూరుతూర్పు,ఏప్రిల్25,ప్రభాతవార్త :** ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా" చెక్ బీపీ స్టాప్ స్ట్రోక్ " అనే ఒక క్యాంప్ ని కండక్ట్ చేశారు. దీనిలో భాగంగా పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో ప్రజలకు రోగులకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు. జిజిహెచ్ గుంటూరు నందు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది వీరి యొక్క శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు.దీనిలో భాగంగా బీపీ ని చెకప్ చేసుకోవడం ఎంత అవసరమని, బీపీ చెకప్ చేసుకోకపోవడం వల్ల ఈరోజు ఉన్న ఆహారపు అలవాట్లు జీవన




విధానం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ రావడం చాలా సహజంగా మారిపోయిందని, ఖచ్చితంగా బీపీ చెక్ అప్ చేయించుకొని బీపీ ఉన్న ఎడల తప్పనిసరిగా వైద్యులు సూచించిన మందులు నిరంతరం వాడుకోవాల్సిందిగా ప్రజల్ని ఉద్దేశించి డాక్టర్ బిందు నర్మదా, డాక్టర్ భార్గవిలు సూచించారు.దీనిలో బాగంగా రోగుల సహాయకులు వారికి ఉన్న అనుమానాలు వైద్యులని అడిగి నివృత్తి చేయించుకున్నారు. వారి యొక్క బీపీ మరియు షుగర్ ని చెక్ అప్ చేయించుకుని వైద్యులు సలహాలు తీసుకున్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ మాట్లాడుతూ... జీవన విధానము శైలి మరియు తరచుగా హెల్త్ చెకప్ చేయించుకోవాల్సిన అవసరము మరియు ప్రజలలో కొందరు చెప్పే టేక్ ఇట్ ఈజీ విధానాన్ని విడిచి తప్పనిసరిగా తప్పనిసరిగా వారి యొక్క ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండి ముందు రాబోయే దుష్పరిణామాలు నుండి తగిన జాగ్రత్తలు తీసుకుంటే తప్పించుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు.వీటితోపాటు ఆసుపత్రిలో పాటించాల్సిన సాధారణ నియమావళి మరియు సిబ్బందితో సహకరించాలని అందరినీ కోరారు. ఈ కార్యక్రమానికి గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ యన్. సుందరాచారి,ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి విజయ, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్ అరుణ,సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**బాపట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** బాపట్ల శ్రీ భావపురి విద్యాసంస్థల నందు రాష్ట్ర ప్రభుత్వం,మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్ మెంట్ ఆఫ్ మైనారిటీస్ సిఈడిఎమ్ ద్వారా ముస్లిం, క్రిస్టియన్ ( బీసీ సీ),నూర్ బాషా లేదా దూదేకుల,శిక్కు, బౌద్ధ, జైన మరియు పారశీక వంటి మైనారిటీ అభ్యర్థులకు సెకండరీ గ్రేడ్ టీచర్ టీబిగి లకు 60 రోజులు, స్కూల్ అసిస్టెంట్ అన్ని సబ్జెక్టులకు 45 నుండి 50 రోజులు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించే కరపత్రాల



ను కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ గత గినిగి మార్క్స్ మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు,కుల,ఆదాయ ధ్రువీకరణ, టెన్త్,ఇంటర్, డిగ్రీ, బీఈడీ లేదా డీఈడీ వంటి సర్టిఫికెట్ లు మూడు కలర్ పాస్ పోర్ట్ ఫోటోలు అన్ని రెండు సెట్లు జెరాక్స్ కాపీలతో తమ పేరు నమోదు చేసుకుని శనివారం నుండి తరగతులకు హాజరు కావాలని శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు.

## ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా పనిచేయండి : క్లస్టర్ ఇన్‌చార్జిలను కోరిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్25,ప్రభాతవార్త:** విపక్షం చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మకుండా చూడాల్సిన భాద్యత పసుపు సైనికులదేనని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి




తెలిపారు. భవిష్యత్‌కు గ్యారెంటీని ప్రజలలోకి విస్త్రతంగా తీసుకెళ్లిన క్లస్టర్ ఇన్‌చార్జిలకు శుక్రవారం టిడిపి క్యాంపు కార్యాలయంలో ప్రశంసా పత్రాలను ప్రత్తిపాటి ఆందచేశారు. ఎన్నికలకు ముందు ఎంతకసితో పనిచేశారో,ఇప్పుడు ప్రభుత్వం తరుపున ప్రజలకోసం అంతే కసితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జిల పనితీరును ప్రత్తిపాటి మెచ్చుకొని వారిని భుజం తట్టి అభినందించారు. పార్టీ మేనిఫేస్టోలను, విధివిధానాలను ప్రజలకు పరిచయం చేయడంలో ఎంత ఉత్సాహంగా పనిచేశారో, అంతకు రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్‌లో పార్టీ శ్రేణులు పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. మన ఎదుగుదలను, ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఒర్వలేని విపక్షం, ఆ పార్టీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు విశ్వసించకుండా వారికి వాస్తవాలు తెలియచేయాలని అన్నారు. నిరంతరం ప్రజలలో ఉండేవారికి పార్టీ అధినాయకత్వం సరైన గుర్తింపు ఇస్తుందనే వాస్తవాన్ని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. 12మంది క్లస్టర్ ఇన్‌చార్జిలకు ప్రత్తిపాటి ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమద్‌ఖాన్, గంగా శ్రీనివాసరావు, మద్దిబోయిన శివ,ముల్లా కరిముల్లా, గంజి శ్రీనివాసరావు, జ్ఞాన్‌రెడ్డి, మురకొండ మల్లిబాబు, వివిధ హోదాలలు ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ప్రజాదర్బార్ ద్వారా కలిగిందని, ఇది తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. సీఎం



చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి వారం "ప్రజాదర్బార్" నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించే విధంగా పని చేస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, పెద్ద ఇల్లు ఉందని, ఇలా ఏవేవో కుంటిసాకులు చెప్పి పింఛన్లు, రేషన్ కార్డులకు ఎగనామం పెట్టారని తెలిపారు. దీంతో ప్రజాదర్బార్ లో ఎక్కువ శాతం పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని తెలిపారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే కడుపు నిండా ఆహారం పెట్టే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. మూడు నెలల్లో మంచి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టబోతున్నారని అన్నారు. ప్రజలు స్థానిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, వీటిని ఎప్పటికప్పుడు నాయకులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి సమాధానం చెప్పాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీ ఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, ఇంచార్జ్ మేయర్ సజీలా, కార్పొరేటర్ పోతురాజు సమత, డివిజన్ అధ్యక్షులు జీజా, కొత్తూరు వెంకట్, ఆళ్ల నాని, రాంబాబు, పద్మావతి,బాజీ మాస్టర్, పోతురాజు చంద్ర, కొనకళ్ళ సత్యం, వేదాంతం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

**బావట్ల,ఏప్రిల్25,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించటం కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ప్రజా దర్బార్



నిర్వహించారు.అర్జీదారుల నుండి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ శాఖ పరిధిలో 3పిర్యాదులు,లోన్ల గురించి,రోడ్లు కాలువలు గురించి ఫిర్యాదులు మొత్తం 11 అర్జీలు స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన ఆధ్వర్యంలో నిరసన

**పత్తిపాడు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయి నాయకులందరూ ముష్కర్ల దాడిలో చనిపోయిన భారతీయులందరికీ సంతాపం తెలియజేస్తూ ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి చట్టల త్రినాథ్‌ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు మెరికనపల్లి సాంబశివరావు పెదనందిపాడు మండల అధ్యక్షుడు



ఆముదాలపల్లి నరేంద్ర కాకుమాను మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాసరావు వట్టిచెరుకూరు మండల అధ్యక్షుడు పత్తి భవనారాయణ ప్రత్తిపాడు జనసేన నాయకులు మేరికనపల్లి గోపి బోలే ప్రవీణ్ ఒంగిపురం గ్రామ ఉపసర్పంచ్ పుప్పాల రామ్మోహన్‌మరి జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారుత్రినాథ్ మాట్లాడుతూ కాశ్మీర్లో ముష్కరులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారుమతం పేరుతో మనుషుల్ని చంపుకునే సంస్కృతి ఇంకా పాకపోవడం చాలా దారుణం అన్నారుఇరుదేశాల మధ్య పరస్పర సంబంధాలు కొనసాగాలనిఒకరికి ఒకరు సహకరించుకుంటూ ఉండాలని కోరుకుంటూ ఉంటేపాకిస్తాన్ మాత్రం అందుకు విరుద్ధంగా భారతీయులపై ఇలాంటి దాడులు చేయడం చాలా దుర్మార్గంభారతీయులందరూ కూడా దీన్ని ముక్తకంఠంతో ఖండించాలని జనసేన పార్టీ తరపున కోరుచున్నాము

## ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలకు అటానమస్ హోదా

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలకు అటానమస్ హోదా లభించింది. వివరాలను కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలియజేశారు. విద్యా ప్రమాణికత, పరిశోధనలలో నాణ్యత, విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధికి చేసిన కృషికి యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ అటానమస్‌ను ప్రకటించింది. ఇరవై సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. బోధనా సిబ్బంది, విద్యార్థులు, పాలకమండలి సభ్యులు, తల్లిదండ్రుల కృషి ఫలితంగా అటానమస్ సాధ్యమైందన్నారు. ఈ అవకాశాన్ని తాము బాధ్యతగా స్వీకరిస్తున్నట్లు తెలియజేశారు. మెరుగైన విద్యా ప్రమాణాలు మరింతగా అభివృద్ధి చేసి విద్యార్థులకు అందిస్తామన్నారు.



విద్యార్థుల నైపుణ్యాలను, ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన మెళకువలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపాల్ భార్గవభూషణ్, అకడమిక్ డీన్ సురేఖ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఖోఖో పోటీలకు కనిగిరి విద్యార్థుల బృందం ఎంపిక

**కనిగిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఢిల్లీలో ఈనెల 30 నుంచి మే 5 వరకు జరగనున్న 67వ అండర్-19 జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టులో నలుగురు కనిగిరి విద్యార్థులు చోటు దక్కించుకున్నారు. ఎంఎస్ఆర్ గర్ల్స్ జూనియర్ కళాశాలకు చెందిన కే.వర్షిని, ఆర్.యశోద, ఏ.పురందేశ్వరి, ఎం.సుమతి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు గత ఏడాది డిసెంబర్ 20 నుంచి 22వరకు చిత్తూరు జిల్లా పుత్తూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-19 ఖోఖో పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించి మొదటి స్థానం సాధించారు. ఈ విజయంతోనే వీరు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విశేషంగా, రాష్ట్ర జట్టులోని 12 మందిలో 12 మంది కూడా కనిగిరికి చెందిన వారే కావడం గమనార్హం. ఈ విద్యార్థులకు శిక్షణను అందించిన కోచ్ బి.కాశీవిశ్వనాథ్‌రెడ్డి ఖోఖో అభ్యసంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో కనిగిరి ఖోఖో అకాడమి రాష్ట్ర స్థాయిలో ఎన్నో విజయాలను సాధించింది. గత మూడు సంవత్సరాలుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టు వరుసగా ప్రథమ స్థానం సాధించడంలో ఈ అకాడమీ కీలక పాత్ర వహించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర ఖోఖో సంఘం చీఫ్ పాటర్న్, కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాగుంట చారిటబుల్ ట్రస్టు అడ్వైజర్ డి.కృష్ణారెడ్డి, ఇంటర్మిడియట్ ఆర్ఐఒ సైమన్ విక్టర్, అండర్-19 స్కూల్ గేమ్స్ సెక్రటరీ బి.చింపారెడ్డి, ఎమ్మెస్సార్ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.వెంకటరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఖోఖో క్రీడలో ఈ విద్యార్థులు రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో సిఎం కలిసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్25,ప్రభాతవార్త:** విజయవాడ పట్టణంలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌నందు గురువారం రాత్రి జరిగిన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ కుమార్తె, శాసనసభ్యుడు ఘంటా శ్రీనివాసరావు కోడలు శరణి రచించిన 'మైండ్‌సెట్ షిఫ్ట్' పుస్తకా విష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య మంత్రిని కలిశారు. అనంతరం 'మైండ్‌సెట్ షిఫ్ట్' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి తొలి పుస్తకాన్ని అందుకున్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు యుజిసి న్యూఢిల్లీ వారిచే అటానమస్ గుర్తింపు లభించింది. కళాశాలలో శుక్రవారం ఛైర్మన్



షేక్.మీరావలి, కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమా లు హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కళాశాలలో టపాసులను పేల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ అటానమస్ గుర్తింపు రావడం తమ విద్యాసంస్థకు గర్వకారణం అన్నారు. కళాశాలకు విద్యాపరంగా ప్రాధాన్యత పెరుగుతుందని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిం చేందుకు ఈ గుర్తింపు ప్రమాణికంగా ఉంటుందన్నారు. విద్యారంగంలో అటాన మస్ గుర్తింపు లభించడం మైలురాయి వంటిదన్నారు. ఉన్నతమైన ప్రమాణాలతో విద్యాబోధన అందించడంతో పాటు తమ విద్యార్థులు అత్యున్నత ఉద్యోగాలను సాధించేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. పేద విద్యార్థులకు సేవా భావంతో నాణ్యమైన విద్యను అందించ డంలో తమ బాధ్యత మరింత పెరిగిందని ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నసీమా, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావులు తెలిపారు.

## వసతి భవనం కోసం వినతి

**పొన్నలూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం 108 సిబ్బంది విశ్రాంతి భవనం కోసం తహశీల్దార్ వి.పుల్లారావుకు వినతిపత్రం అందించారు. తహశీల్దార్ పుల్లారావు మాట్లాడుతూ విశ్రాంతి భవనం కోసం పై అధికారులతో మాట్లాడి విశ్రాంతి భవనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, పిల్లి వెంకట నారాయణరెడ్డి, పల్లపోతు రమేష్‌బాబు, పల్లపోతు వెంకటరావు, మాదాల ప్రసాద్, దాసరి కృష్ణారావు, రమణయ్య, 108 సిబ్బంది కే.వాసుబాబు, వి.నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## జరుగుమల్లి మండల వైసీపీ అధ్యక్షుడుగా పిన్నిక శ్రీనివాసరావు

**జరుగుమల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** జరుగుమల్లి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సీనియర్ నాయకులు ప్రజల మనిషి, ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి, మన నాయకులు పిన్నికి శ్రీనివాస చౌదరికి మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మండల కన్వీనర్ శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ అధిష్టానం మేరకు నా మీద చూపిన అభిమానానికి మండలంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, జరుగుమల్లి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి, అది కష్టమైనా, నష్టమైనా అన్ని కార్యక్రమాలలో ముందుండి పనిచేస్తానన్నారు.

## కార్మికుల హక్కుల కోసం సీఐటీయు పోరాటాలు

### - దర్శి నియోజకవర్గ సమావేశంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు

**దర్శి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కార్మిక చట్టాలను రద్దు చేస్తూ మోదీ ప్రభుత్వం తెచ్చిన 4 కోడ్ బిల్లులకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసమే సీఐటీయు పోరాడుతుందని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. దర్శి సుందరయ్య భవనంలో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశం షేక్ కాలే భాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ మేడే దినోత్సవం సీఐటీయు ఆద్వర్యంలో నియోజకవర్గమంతా ఘనంగా నిర్వహిస్తూ కార్మిక సంఘాలు జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనలు, సభలు నిర్వహించాలని పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని సీఐటీయు నిర్ణయాలు చేసిందని తెలిపారు. ముందుగా కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్ర వాదుల దాడిలో మృతి చెందిన అమరులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు, సంఘ నాయకులు ఆలూరి ఇస్రాయిల్, ఇత్తడి కోటయ్య, యోహోషువా, చవలం గంగయ్య, మాధవిలత, లక్ష్మీదేవి, ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, గోగు వెంకయ్య, గర్నిపూడి జాన్ సామ్యేల్, రత్నకుమారి, ఆదిలక్ష్మీమ, పోట్లూరి పుల్లయ్య, ఆవునోక్, చలమయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ, మానవహారం

**నరసరావుపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ నాయకత్వంలో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ జరిగింది. ప్రధాన కూడళ్ళలో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిలానీ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు అమాయకులను కాల్చి చంపడం హేయమైన చర్య



అన్నారు. భారతదేశంలో ఇటువంటి చర్యలకు స్థానం లేదన్నారు. సమైక్యంగా అన్ని మతాలు ముందుకుసాగే భారతజాతి ఉగ్రవాదుల పిరికిపంద చర్యలకు భయపడదన్నారు. ఇటువంటి దాటులను ధీటుగా ఎదుర్కొంటామని, చనిపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు. వీర మరణం పొందిన భారత పౌరులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. నాయకులు సయ్యద్ జిలానీతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, నాయకులు అచ్చుల సాంబశివరావు, వీరవల్లి వంశీ, బెల్లంకొండ అనీల్, ఈశ్వర్, దుర్గాకుమారి, శివలీలా, జన సైనికులు పాల్గొన్నారు.

## దేవస్థానం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి! : సిఐ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం భద్రత దృష్ట్యా శుక్రవారం అర్బన్‌సిఐ డి.గోపి సిబ్బందికి పలు సూచనలు చేసారు. దేవస్థానంలోని సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్ సిబ్బందిని సమావేశ పరచి చర్చించారు. ఇటీవల పహల్‌గావ్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి ప్రస్తావిస్తూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో భద్రత అంత భద్రంగా లేదని కాబట్టి ఇక్కడ పని చేసే సెక్యూరిటీ కొంత సంయమనంతో పని చేయాలని సూచించారు. తనిఖీల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఏ మాత్రం సందేహం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో కూడా ప్రత్యేక భద్రతా సిబ్బంది ఇక్కడ భద్రతకు సంబంధించి నివేదికలు ఇచ్చారన్నారు. ఈ మేరకు ఇక్కడ పని చేసే సిబ్బంది ఎంతో జాగురూకతతో వ్యవహరించాలన్నారు. ఈసందర్భంగా సిఎస్‌ఓకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎస్‌పిఎఫ్ హెడ్ చంద్రమోహన్‌రెడ్డి, సిఎస్‌ఓ టి.రవి, సహాయ సిఎస్‌ఓ సుదర్శనం రెడ్డి హోంగార్డులు, సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

# 'నాసిన్' అకాడమీ ఇండియా - భూటాన్ మధ్య మైత్రికి దోహదపడుతోంది

### - నాసిన అకాడమీలో కేంద్ర సహాయ మంత్రికి ఐఆర్‌ఎస్ టీం గౌరవ వందనం





ప్రత్యేక వాహనంలో అకాడమీని సందర్శిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద వున్న నాసిన్ అకాడమీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 75వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ (ఐఆర్‌ఎస్) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి హాజరయ్యారు. రెండవసారి నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్‌ను పరిశీలించి, ట్రైనీ ఐపీఎస్‌ల నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పతకాలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్‌చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తోందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దశ దిశా నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్‌చౌదరి తెలిపారు. ప్రపంచ స్థాయి వసతులు కలిగిన ఈ నాసిన్ అకాడమీలో రెండవ బ్యాచ్‌లో42 మంది అధికారులు వుండగా వీరిలో 25 మంది పురుషులు, 17 మంది మహిళా అధికారులు వున్నారు, వీరిలో రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్ చెందినవారు 5 మంది అధికారులు వున్నారు. రెండవ బ్యాచ్ అధికారుల పరేడ్‌కు హాజరు కావడం సంతోషంగా వుందన్నారు. మన మిత్ర దేశమైన భూటాన్ అధికారులు కూడ ఇక్కడ ట్రైనింగ్ కావడం ఇరు దేశాల మైత్రికి దోహదపడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి భారతదేశ అభివృద్ధి, యువత కోసం ఎన్నో ఆకర్షణీయ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సేవాభావం, దేశభక్తితో విధులు నిర్వహించాలన్న ప్రధాని మోడి భావనను మనసులో వుంచుకుని తమ తమ విధుల్లో ప్రతిభ చాటాలన్నారు. పాలసముద్రంలోని ఈ అకాడమీ నిర్వహణలో ఛైర్మన్ సంజయ్‌కుమార్ అగర్‌వాల్, డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం యొక్క పాత్ర కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత మంది సమర్థత కలిగిన అధికారులు దేశ సేవ చేయడం కోసం ఈ అకాడమీ నుండే రావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐసి బోర్డు మెంబర్ అరుణ, నారాయణగుప్త, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## మెరుగైన శిక్షణతో ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దుతాం : ఇఓ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రణాళికా బద్ధంగా శ్రీవారిసేవకులకు మెరుగైన శిక్షణ ఇచ్చి, అత్యుత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ సిద్ధంచేశామని టిటిడి ఇఓ జె.శ్యామలరావు తెలిపారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారిసేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని టిటిడి సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవిని ఆదేశించారు. శ్రీవారి సేవపై మెరుగైన శిక్షణను పుట్టపర్తి, ఈశా ఫౌండేషన్, ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారన్నారు. ఆయా నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఓ వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డీన్ అల్లాడి రాజ్‌మోహన్, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఓ రాజేంద్రకుమార్, డివైసిఎఫ్ శ్రీనివాసులు, క్యాటరింగ్ అధికారి శాస్త్రితో కలసి శ్రీవారిసేవకులకు మెరుగైన శిక్షణ పై సమీక్షించారు. తిరుమలకు దేవుని దర్శనార్థం వచ్చే భక్తులకు శ్రీవారి సేవకులు మరింత మెరుగైన సేవలందించేలా శిక్షణ నివ్వాలన్నారు. ముఖ్యంగా దక్షిణభారతదేశం నుండి శ్రీవారిసేవ చేయడానికి సేవకులు అధికంగా తిరుమలకు వస్తున్నారన్నారు. ప్రణాళికాబద్ధంగా వీరికి శిక్షణనిచ్చి ఉత్తమసేవకులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాస్థాయిలోనూ ,ప్రాంతీయ స్థాయిలోనూ ,తిరుమలలో శిక్షణనిచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

## హైకోర్టులో మద్యం కుంభకోణం కేసు

### నిందితుడు కెసిరెడ్డి రిమాండ్ రద్దు చేయాలంటూ తండ్రి పిటిషన్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో మొదటి నిందితుడు రాజ్ కెసిరెడ్డికి(కెసిరెడ్డి రాజశేఖరరెడ్డి) విజయవాడ ఎసిబి కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ ఈ నెల 22న వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ, ఆయన తండ్రి ఉపేంద్రరెడ్డి గురువారం హైకోర్టులో పిటీషన్ వేశారు. రిమాండ్ ఉత్తర్వులను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించి, వాటిని రద్దు చేయాలని కోరారు. తన కుమారిడిది అక్రమ నిర్బంధమని...విడుదల చేసేలా ఉత్తర్వులివ్వాలని హెబియస్ కార్పస్ పిటీషన్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ గల కారణాలను తెలిపే సమయంలో కేవలం ఐపీసీ సెక్షన్లు పేర్కొన్నారని, రిమాండ్ రిపోర్టులో మాత్రం అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు చేర్చారని తెలిపారు. బీఎన్‌ఎస్‌ఎస్‌లో పేర్కొన్న నిబంధనలను అరెస్ట్ సమయంలో పోలీసులు పాటించలేదని వెల్లడించారు. ఏసిబీ కోర్టు ఈ వివరాలను పరిగణలోకి తీసుకోకుండా యాంత్రికంగా రిమాండు విధించిందని ఆరోపించారు.

# రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే కూటమి లక్ష్యం

### శాంతిభద్రతల విషయంలో రాజీలేదు: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25( ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తుందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి ముందుకు సాగుతామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పవన్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్లపైగా అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం ప్రజల కోరిక మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీని నెరవేర్చే నిమిత్తం తొమ్మిది నెలల్లోనే రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అదే విధంగా నూతనంగా రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఆధునాతన మెషీన్లు అందుబాటులోకి తీసుకురానున్నామని, ఆసుపత్రిలో నూతనంగా డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పెథాలజీ విభాగాలు ఏర్పాటు చేసి అందుకు సంబంధించి 66 కొత్త పోస్టులు మంజూరు చేశామన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు చుట్టు పక్కల ఆరు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందుతుందన్నారు. గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు, నేడు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకొనేందుకు వీలుగా రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కళ్యాణ మండపం ద్వారా చుట్టు పక్కల గ్రామాలలో సుమారు పది వేల కుటుంబాలకు అతి తక్కువ రుసుముతో వివాహాది శుభకార్యాలు చేసుకునే సౌకర్యం లభిస్తుందన్నారు.

## టిటిడి ఆధీనంలోకి శారదాపీఠం మఠం భవనం !



**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని విశాఖ శారదాపీఠం మఠంకు చెందిన అక్రమనిర్మాణ భవనాన్ని టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఈ అక్రమనిర్మాణ భవనంపై హైకోర్టు వెలువరించిన తీర్పు ఆధారంగా టిటిడి నోటీసులు జారీచేసి భవనాన్ని స్వాధీనం చేసుకోనుంది. మఠాలపేరుతో తిరుమలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, గత వైసిపి ప్రభుత్వంలో, గత ట్రస్ట్‌బోర్డు పెద్దలు నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణం దెబ్బతినేలా శారదాపీఠంకు స్థలం ఇవ్వడం, నిర్మించిన ఆరు అంతస్థులను తొలగించాలని పలువురు హిందూసంఘం స్వామీజీలు డిమాండ్ చేశారు. విశాఖశారదాపీఠంకు చెందిన మఠం నిర్మాణంలో 4అంతస్థులకు అనుమతినిస్తే ఆరు అంతస్థులు నిర్మించారని ,5 చదరపు గజాలకు అనుమతినిస్తే 10వేల గజాల్లో అక్రమ కట్టడాలను నిర్మించారని స్వామీజిలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో తిరుమలలోని విశాఖ శారదాపీఠం మఠం ఖాళీ చేయాలంటూ టిటిడి అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి తిరుమలలోఅక్రమనిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అక్రమనిర్మాణాలపై దృష్టి సారించారు.

## జనసేన క్రియాశీలక సభ్యుడు ఉగ్రదాడిలో మరణించడం బాధాకరం

### - మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త** ప్రతినిధి:దేశ సమగ్రత, భద్రత కోసం ప్రజలంతా సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి.జనసేన నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక కార్లమార్క్స్ రోడ్డులోని పాత బస్టాండు వద్ద జనసేన సభ్యులు మానవహారం నిర్వహించారు. పహల్గాం మృతులకు సంతాపం తెలుపుతూ నిర్వహించిన మానవహారంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మానవహారం నిర్వహించినట్లు తెలిపారు. జనసేన క్రియాశీలక సభ్యుడు మదుసూదన్ ఉగ్రదాడిలో మరణించడం బాధాకరమన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు అందరం కలిసి ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు. మనదేశం, మనరాష్ట్రం ఆ తరువాతే మనందరమన్నారు. సమాజం కోసం, దేశం కోసం మనందరం నిలబడాలని సూచించారు. ప్రజలలో చైతన్యం తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తమ వారిని కోల్పోయిన వారికి అండగా నిలబడాలన్నారు. కాగా కశ్మీర్ పర్యటనకి వెళ్లిని వారిని తీవ్రవాదులు దాడి చేయడం దిగ్భ్రాంతికరం. డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేకంగా కావలి, విశాఖ వెళ్ళి బాధితులను పరామర్శించారు. తీవ్రవాద సంబంధాలు ఏమైనా ఉంటే అధికారులు పూర్తిస్థాయి విచారణ చేస్తారు అని ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను వ్యాఖ్యానించారు.

# తహసిల్దార్ కార్యాలయంలో కోర్టు రిట్ పిటిషన్‌ల రికార్డు గల్లంతు

**వలేటివారిపాలెం (నెల్లూరు), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో జగనన్న కాలనీ లేఔట్స్ కి సంబందించిన కోర్టు రికార్డులు గల్లంతయ్యాయి. ఇందుకు సంబ ంధించిన సమాచారం కార్యాలయంలో అందుబాటు లోలేదని పౌరసమాచార అధికారి నాయబ్ రసూల్ తెలియచేశారు. సంవత్సరాల తరబడి భద్రంగా రికార్డుల్లో ఉండాల్సిన సమాచారం సంబందిత అధికారే అందుబాటులో లేదని చెప్పడం కార్యాలయ పనితీరుకు నిదర్శనం. వలేటివారిపాలెం మండలంలో గత ప్రభుత్వ హయాంలో జగనన్న లేఔట్‌ల నిమిత్తం లక్షలాదిరూపాయలు ప్రభుత్వ ధనం దుర్వినియోగమైంది. 17 గ్రామాల్లో కాలనీల కోసం రూ.3.31కోట్లు విలువైన ప్రభుత్వభూమిని, రూ.1.54కోట్లు విలువైన రైతులు భూమిని కొనుగోలు చేశారు. ఈ లే అవుట్‌ల ఏర్పాటులో అక్రమాలు జరిగాయని పలువురు హైకోర్టుకెళ్లారు. ఈ కారణంగా కొన్ని, అనువైన ప్రాంతాలలో లేఅవుట్‌లు వేయలేదని మరికొన్ని ఆగిపోయాయి. కేవలం అంకభూపాలపురం, కాకర్లపాలెంలో మాత్రమే అరకొరగా ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో వెచ్చించిన లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. పోలినేనిచెరువు, రామచంద్రాపురం, నవాబుపాలెం, పోలినేనిపాలెం, వలేటివారిపాలెం, చుండి, అయ్యవారిపల్లె, ఉప్పలపాడు, కొండసముద్రం, కూనిపాలెం, నూకవరం శింగమనేనిపల్లె, నలదలపూరు, శాఖవరం, కలవళ్ల గ్రామాల్లో సుమారు 66ఎకరాల్లో 37 లేఅవుట్‌లు చేశారు. కొండసముద్రం, కూనిపాలెం, పోకూరు, నూకవరం, శింగమనేనిపల్లె ,శాఖవరం గ్రామాల్లో రైతులు నుంచి ఎ12-58 సెంట్ల భూమిని రూ.1కోటి 54లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. వైసీపీ రైతులుకు చెందిన నిరుపయోగమైన భూములకు అధిక ధరలు చెల్లించారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపద్యంలో అక్రమంగా లేఅవుట్‌లు వేశారని తహసిల్దార్, సబ్‌కలెక్టర్, కలెక్టర్‌లను ప్రతివాదులుగా చేరుస్తూ పలువురు కోర్టుకెళ్లారు. కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఈ నేపద్యంలో ఇందుకు సంబందించిన కోర్టు రిట్‌పిటీషన్ నంబరుల సమాచారం, లబ్దిదారులకు ఒక్కొక్కరికి ఎన్ని సెంట్లు కేటాయించారన్న సమాచారంపై సమాచారం హక్కు చట్టం ద్వారా వివరణ కోరగా కార్యాలయంలో అందుబాటులో లేదని డిప్యూటీ తహసిల్దార్ రాతపూర్వకంగా తెలియచేశారు. దీంతో సదరు రికార్డులు ఏమైనాయోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు నిజానిజాలు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎమ్మెల్యేకి పిర్యాదు: రెవిన్యూ సిబ్బంది పనితీరు అధ్వానంగా ఉంది. ఈ మేరకు మంగళవారం అయ్యవారిపల్లెలో సచివాలయ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఒక్క పని కూడా చేయడం లేదని ఆరోపించారు. దీంతో సంబందిత వీఆర్వోఅందుబాటులో లేకపోవడంతో తహసిల్దార్ అబ్దుల్ హమీద్‌ను ఫోన్‌లో వివరణ కోరారు. ఎమ్మెల్యే గ్రామంలోకి వస్తుంటే గ్రామ సిబ్బంది హాజరవాలన్న విచక్షణా జ్ఞానం సదరు అధికారులుకు కానీ, సిబ్బందికి గానీ లేకపోవడాన్ని ఎమ్మెల్యే ఆక్షేపించారు. ప్రజల కోసం పనిచేయని అధికారులు ఇక్కడెందుకు అని ప్రశ్నించారు. అధికారులుగానీ, సిబ్బందిగానీ చేయతగిన పనిని సకాలంలో చేయకపోతే వెంటనే తనకు ఫోన్ చేయాలని గ్రామస్తులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

# ఈ ఏడాది తిరుమలేశునికి సాలకట్ల బ్రహ్మోత్సవాలే !

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి రానున్న సెప్టెంబర్‌నెలలో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ముహూర్తం ఖరారుచేసింది. సాధారణంగా అధికమాసం వచ్చినపుడు మాత్రమే ఏడుకొండలపై రెండు సార్లు దేవదేవునికి అంగరంగవైభవంగా సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు కలియుగవైకుంఠంగానే జరిపిస్తారు. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం తొమ్మిదిరోజులు నిర్వహించేందుకు టిటిడి ప్రణాళికలు రూపొందించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

ఆ తొమ్మిదిరోజులు ఉదయం, రాత్రి వాహనసేవలతో తిరుమల మాఢవీధులు భక్తజనంతో నిండిపోతాయి. ఈ ఏడాది ఒక్కటే బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. తొమ్మిదిరోజులు ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. సెప్టెంబర్ 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణం జరగనుంది. 24న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంపడుతుంది. తొలివాహనసేవగా 24వతేదీ బుధవారం రాత్రి పెద్దశేషవాహన సేవతో వాహనసేవలు మొదలవుతాయి. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత ఉన్న వాహనసేవల్లో సెప్టెంబర్ 24వతేదీ సాయంత్రంధ్వజారోహణం, ఆ రాత్రికి పెద్దశేషవాహనం, ఐదవరోజు సెప్టెంబర్ 28వతేదీ ఆదివారం రాత్రికి గరుడవాహనసేవ, 29న సాయంత్రం స్వర్ణరథం, అక్టోబర్ 1వతేదీ ఉదయం రథోత్సవం, అక్టోబర్ 2వతేదీ ఉదయం చక్రస్నానం, రాత్రికి ధ్వజావరోహణం ఘట్టాలు ప్రధానమైనవి. బ్రహ్మోత్సవాలకు ఆరంభ సూచికంగా విశేష ఘట్టంగా ధ్వజారోహణం ప్రత్యేకత సంతరించుకుంటుంది. వైఖానస ఆగమోక్తంగా జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు బంగారుధ్వజంపై ఆకాశానికెగసిన గరుడుడు బ్రహ్మోత్సవాలకు రావాలంటూ సకలసపరివార దేవతలను, భక్తులను ఆహ్వానిస్తారు.

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు భారీ విరాళం

### - రూ.కోటి చెక్కు అందజేసిన వెటిరో టైల్స్



**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు ఆకలి తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు భారీ విరాళాలందాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన అపర్స్ ఎంటర్‌ప్రైజెస్ (వెటిరోటైల్స్ ప్రతినిధులు అన్నప్రసాదం కోసం కోటి రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. ఉదయం సంస్థ ప్రతినిధులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని దాతలు తెలిపారు. దాత కుటుంబసభ్యులకు శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఛైర్మన్ నాయుడు ఆకాంక్షించారు.

## హెల్త్ వర్సిటీ విసిగా బాధ్యతలు స్వీకరణ

### గవర్నర్ సమక్షంలో బాధ్యతలు తీసుకున్న డాక్టర్ చంద్రశేఖర్

**కర్నూలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో తనకున్న మేధస్సు, అనుభవాన్ని పూర్తిగా యూనివర్సిటీ అభివృద్ధికి ఉపయోగిస్తా అన్నారు. వైద్య విద్యను మరింత అభివృద్ధి పరిచే దిశగా చర్యలు తీసుకొని... రాష్ట్ర ప్రభుత్వ ఖ్యాతిని మరింత విస్తరింప చేస్తానన్నారు. తనకు వీసీగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేస్తానని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# చంద్రబాబు ఇచ్చిన మాట తప్పితే, తీవ్రంగా ప్రతిఘటిస్తాం - మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి** రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో కాని, ఊరూ పేరు లేని 'ఉర్సా'లాంటి కంపెనీలకు రూ.3వేల కోట్ల భూమిని ఎకరా రూ.99 పైసల చొప్పున చంద్రబాబు పాలనతో ఇచ్చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. లులు, లిల్లీ గ్రూప్‌లంటూ వాటికి రూ.1500-2000 కోట్ల విలువైన భూములను ఇచ్చి, తర్వాత నీకింత, నాకింత అని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు అని అభియోగించారు. అమెరికాలోనూ 'ఉర్సా' కంపెనీ చిరునామాకు తమ వాళ్ళు వెళ్ళి విచారించారని అక్కడా ఏమీ లేదని చెప్పారు. ఐదారేళ్ళ కింద అమరావతి పనులకు పిలిచిన టెంటర్లు రూ.36000 కోట్లు, అప్పటి కంటే ఇప్పుడే సిమెంట్, స్టీల్ రేట్లు తక్కువ అయినా రూ.36000 కోట్లను రూ.78000 కోట్లకు పెంచేసి టెండర్లను వాళ్ళకు సంబంధించిన వారికే ఇచ్చుకున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ అని 10 శాతం ముందే వారికిచ్చేసి వారి నుండి 8 శాతం చంద్రబాబు తీసుకుంటున్నారు అని ఆరోపించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో రాయలసీమలో ఇటీవల ఉప ఎన్నికలు జరిగిన కొన్ని మున్సిపాలిటీలు, మండలాలకు సంబంధించి వైకాపా ప్రజాప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా, కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారికి జగన్ నేతలు నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పుల సొమ్మంతా ఏమవుతోంది?జగన్ ఉన్నపుడు బటన్ నొక్కి ప్రజలకు నేరుగా ఇచ్చేవాడు. కాని ఇప్పుడు అప్పుల సొమ్ము, రాష్ట్ర ఆదాయం చంద్రబాబు చేతుల్లోకి వెళ్తునందువ్లే హామీలను అమలు చేయడం లేదు. సూపర్-6 గాలికొదిలేశారు. కరెంట్ బిల్లులు షాక్ కొట్టేలా పెరిగిపోయాయి. అవినీతి విచ్చలవిడి అయింది. ఎంఎల్‌ఏలు, ముఖ్యమంత్రి నీకింత, నాకింత అని దోచుకునే పరిస్థితి. వీటన్నింటిపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతకు సమాధానం చెప్పలేకనే రోజుకో డైవర్షన్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. తిరుమల లడ్డూల్లో కల్తీ అని ఇంకోటని, ఐపీఎస్ అధికారి అరెస్ట్, మద్యం కుంభకోణం అంటూ రోజుకొక డైవర్షన్ డ్రామ చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు ఇవాళ యుద్ధ వాతావరణంలో బతుతున్న పరిస్థితి. ఇలాంటి దుర్మార్గపు రెడ్‌బుక్ పాలన గతంలో ఎప్పుడూ చూసి ఉండం. బలం లేకపోయినా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రలోభపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కుట్రలు చేశారు.

## ఆర్టీసి బస్సుల్లో వినిపించని గోవింద నామం!

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం...ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రమైన తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో గోవిందనామం వినిపించడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుజిల్లా తిరుమల-తిరుపతి మధ్య ఆధ్యాత్మికభావం ఉట్టిపడేలా టిటిడి ఉన్నతాశయంతో పలురకాల ప్రణాళికలు అమలుచేస్తున్నా ఇవేమీ ఆర్టీసి అధికారులకు పట్టడం లేదు. తిరుమల నుండి తిరుపతికి, తిరుపతి నుండి తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో ,విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సుల్లోనూ కనీసం భక్తిపారవశ్యం "గోవింద"నామం వినిపించడంలేదు. ఎంతో భక్తిభావంతో ..ప్రశాంత మనస్సుతో తిరుమలకు వచ్చే భక్తులకు తిరుపతి ఆర్టీసి బస్టాండు, రైల్వే స్టేషన్, విష్ణునివాసం తదితర ప్రాంతాల నుండి ఆర్టీసిబస్సులు గమ్యస్థానం చేరుస్తాయి. భక్తులు వెళ్ళే బస్సుల్లో గోవింద నామం వినిపించడంలేదు. ఘాట్‌లో ప్రయాణం ఎంతో ప్రమాదభరితం. అడుగడుగునా ఆపదమొక్కులవాడు రక్షగా వుండాలని....తమతో రావాలని భక్తులు ప్రార్థిస్తుంటారు. ప్రయాణం సురక్షితంగా సాగి... నీ దర్శనం చేసుకోవాలని భక్తులు కోరుతుంటారు. ఇప్పటికీ కొంతమంది ఉత్తరాంధ్ర భక్తులు, మహారాష్ట్ర, తమిళనాడు భక్తులు బస్సుల్లో గోవింద నామాలు చేస్తుంటారు. అయితే పూర్తిస్థాయిలో ఇవి ఆచరణకు నోచుకోవడంలేదు. తిరుమల తిరుపతి మధ్య రోజూ 480వరకు బస్సులు నడుస్తున్నాయి. 2వేలవరకు ట్రిప్పులు తిరుగుతున్నాయి. ప్రతిరోజూ 60వేలమంది భక్తులను చేరవేస్తున్నాయి. ఈ బస్సుల్లో గోవిందనామం వినిపింపజేయాలని పలువురు భక్తులు కోరుతున్నా అటు టిటిడి అధికారులు ఇటు ఆర్టీసి అధికారులు పట్టించుకోవడంలేదు.

26-4Pg6exHMNWJQE.qxd:26-4Pg6exHMNWJQE.qxd 01/01/01 10:15 AM Page 1





నిత్యాన్నదాన ప్రసాదానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## దుర్గమ్మవారి ఆలయ స్వర్ణగోపురం పనులకు రు.5లక్షల విరాళం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** స్వర్ణగోపురం పనులకు రు.5లక్షల విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన టి శ్రీనివాస్ సంపత్ తమ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దేవాలయ అధికారులకు అందించారు. దాతలకు మరియు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన ఎం శశితేజ రు.1లక్ష 1వేయి 116ల విరాళం శుక్రవారం ఆలయాధికారులకు అందించారు. దాతకు వారి కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. - భక్తిరసభరితంగా కూచిపూడి నృత్యప్రదర్శన: దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా విజయవాడకు చెందిన శ్రీ కనకదుర్గా నృత్య కళా మందిర్ ఆచార్యులు వై అనురాధ ఆధ్వర్యంలో 22 మంది శిష్యబృందం ఆధ్యంతం భక్తిరసాన్ని ప్రదర్శిస్తూ కూచిపూడి నృత్యాన్ని అభినయించారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో, ఆశీర్వచనాలందించారు.

## పొగాకు వేలం కేంద్రాలను పరిశీలించిన ఇడి

**- బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బి.విశ్వశ్రీ**

**కందుకూరు (నెల్లూరు), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** పొగాకు బోర్డు ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విశ్వశ్రీ అన్నారు. శుక్రవారం ఆమె కందుకూరు పట్టణంలోని 12 వేల కేంద్రాలను పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్, తేలిక నేలల ప్రాంతీయ అధికారి శ్రీ లక్ష్మణరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వేలం జరిగే విధానాన్ని పరిశీలించి బయ్యర్లు రైతులకు మంచి ధరలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైతులను ఉద్దేశిస్తూ వారు ప్రస్తుత మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని, దానికి అనుగుణంగా పొగాకును మాత్రమే తీసుకురావాలని కోరారు. వారు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న పొగాకు ఉత్పత్తిని వివరించారు. పొగాకు బోర్డు ఎప్పుడూ రైతుల మంచి కోసమే పని చేస్తుందని తెలిపారు. వేలం కేంద్రాలకు వచ్చే ముందు ఒక సారి తమ పొగాకు బేళ్లను సరి చూసుకోవాలని తేమ, వేడి, షాఫ్ట్ లేకుండా చూడాలని అన్నారు. రైతు సోదరులు ఖచ్చితంగా గ్రేడింగ్ చేయాలని కోరారు. గ్రేడింగ్ సరిగా చేయకపోతే మార్కెట్ జరపడం కష్టం అని చెప్పారు. ఆ తరువాత కంపెనీ ప్రతినిధులతో మీటింగ్ నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నోబిడ్‌లు తగ్గేలా చూడాలని సూచించారు. తదనంతరం పొగాకు బోర్డు సిబ్బందితో సమావేశం నిర్వహించి వేలం సజావుగా సాగడానికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, రైతులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## పి 4 విధానంతో అభివృద్ధి వేగవంతం సమీక్షలో ముఖ్యమంత్రి వెల్లడి

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రం లో అభివృద్ధి ప్రాజెక్టులను పీపీపీ(పబ్లిక్,ప్రైవేట్, పార్ట్‌నర్‌షిప్) విధానంలో చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు సాధించాలన్నా, పెట్టుబడులు భారీగా రావాలన్నా పీపీపీ విధానమే మార్గమని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా తగంలో పీపీపీ విధానాన్ని ప్రవేశపెట్టి మంచి ఫలితాలు రాబట్టామని సిఎం గుర్తు చేశారు. గురువారం సచివాలయంలో పీపీపీ విధానాన్ని విస్తృతం చేసే అంశంపై అధికారులతో ఆయన సమీక్షించారు. జాతీయ రహదారులను అనుసంధానించేలా రహదారుల నిర్మాణం చేపట్టడంలో పాటు పోర్టులు, వైద్యరంగం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పనలో పీపీపీ విధానానికి ప్రాధాన్యతనివ్వాలి. ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో మూలధన వ్యయం వాటా మరింత పెంచేందుకు అది దోహదపడుతుంది. ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రాష్ట్రాలు పీపీపీ ప్రాజెక్టులను రూపొందించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. భూ కేటాయింపులు, అనుమతుల్లో ఆలస్యం, వివాదాలు పరిష్కరించక పోవడం వంటి ఇబ్బందులను అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.+ రాష్ట్రంలో 1422 కిలోమీటర్ల మేర 20 రహదారులను పీపీపీ పద్ధతిలో చేపట్టేందుకు డీపీఆర్‌లు సిద్ధమయ్యాయి. సాధ్యాసాధ్యాలను బట్టి వీటిని 8,893 కిలోమీటరుల పెంచడంపై దృష్టి పెట్టాలన్నారు. నూతన ప్రాజెక్టుల నిర్మాణం, ఆవిష్కరణలకు ఎన్ఏబీఎఫ్‌డీ, ఎన్ఐఐ ఎఫ్ క్రిందా వివిధ సంస్థల సహాయం కోరడం. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఖనిజ వనరులను నిర్వహిస్తే అదనంగా రూ.9వేల కోట్ల ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. పరిశ్రమలకవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు ఏపీఐఐసీ మద్దతుతో రూ.5వేల కోట్ల రుణాల సేకరణ లక్ష్యంగా ఉండాలన్నారు. సుస్థిర ఆదాయాన్ని పెంచుకు నేందుకు రాజధానిని అభివృద్ధి చేయడం. తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాలను ప్రోత్సహించడం పై దృష్టి పెట్టాలన్నారు.

## ఉగ్రదాడిలో బలైన మధుసూధన్ కుటుంబానికి అండగా ఉంటాం

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు జి.సతీష్‌రెడ్డి

**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఉగ్రదాడిలో బలైన మధుసూధన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు జి.సతీష్‌రెడ్డి తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో బలైన సోమిశెట్టి మధుసూధన్ కుటుంబాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి సతీష్‌రెడ్డి మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఎప్పటికప్పుడు మధుసూధన్ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉన్నారని తెలిపారు. తానుకూడా దాడి సంఘటన, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. గత కొద్దిరోజులుగా అందరూ కూడా ప్రభుత్వం నుంచి వస్తూ ఉన్నారన్నారు. మంత్రులు వచ్చి పరామర్శించి వెళ్లడం కూడా జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి ఇక్కడే ఉండి అన్ని విషయాలు చూసుకుంటున్నారన్నారు. వైద్యులను నిరంతరం వారికి అందుబాటులో ఉంచుతూ వారి ఆరోగ్యంపై శ్రద్ధపెట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లోకూడా మధుసూధన్ కుటుంబానికి ఏ రకమైనటువంటి సహాయం కావాలి, ప్రభుత్వంతో మాట్లాడి ఎలాంటివి చేయవచ్చో వాటిని కూడా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అందవలసిన అన్ని సహాయసహకారాలు అందేలా చూస్తామన్నారు. అనంతరం కావలి ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. మధుసూధన్‌రావు మరణం కావలి పట్టణానికి శోకాన్ని మిగిల్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా తప్పకుండా ఆదుకోవడం జరుగుతుందన్నారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి బయటకు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. మధుసూధన్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, బిజెపి జిల్లా టెలికాం సభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి



కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, జనసేన జిల్లానేత సమ్మన వెంకట సుబ్బయ్య, జియస్‌టి సభ్యుడు, బిజెపినేత అమరా వెంకటసుబ్బారావు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ ఎఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, టిడిపినేత నేరెళ్ల శేఖర్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్సా ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రదాడులను నియంత్రించడంలో మోడీ ప్రభుత్వం విఫలం - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:**భారత రాజ్యాంగ సంరక్షణ కోసం తమ పార్టీ నేతలు ఉద్యమిస్తున్నామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ మత రాజకీయాల కోసం ఉగ్రదాడి ఘటనను వాడుకుంటుందన్నారు. ఇది చాలా బాధాకరమని చెప్పారు. అక్కడ ముస్లింలను కూడా చంపేశారన్నారు. అది హిందువులపైన దాడిగా ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఆ ప్రాంతం చాలా సురక్షితంగా ఉందని.. మోదీ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేసుకున్నారని గుర్తుచేశారు. వారి మాటలు నమ్మి వెళ్లినందుకు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. మరి ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు



తమ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ఈ నెల 9వ తేదీన అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ న్యాయపథ్‌పై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఏపీలో ఈ న్యాయపథ్ ద్వారా వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. బీజేపీ సొంత రాజ్యాంగం అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఏపీసీసీ ఎగ్జిక్యూటివ్ సమావేశం శుక్రవారంవిజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో షర్మిల, కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... అన్నివర్గాల వారికి సమాన న్యాయం చేయాలనేది కాంగ్రెస్ సిద్ధాంతని ఉద్ఘాటించారు. 50 శాతం రిజర్వేషన్ ఎత్తి వేసి.. అవసరమైన మేరకు అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంగా తాము ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంగా తాము ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. ఉగ్రవాదుల దాడులను నియంత్రణ చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు చేశారు. పర్యాటకులు చనిపోతుంటే.. అక్కడ ఉన్న భద్రత దళాలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

## పహల్గాం హంతకులను గుర్తించి కాల్చివేయాలి : మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:**కశ్మీర్ లోని పహల్గాం లో దారుణ మారణకాండ సృష్టించిన ఉగ్రదాడిపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా స్పందించారు. పహల్గాం లో అమాయకుల ప్రాణాల ను బలిగొన్న ఉగ్రవాదులను గుర్తించి కాల్చి పారేయాలని అన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు పహల్గాం లో జరిగిన దుశ్చర్యను ఖండించాలని, దారుణాతి దారుణంగా అరాచకం సృష్టించిన ఉగ్రవాదులకు నిలయమైన పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో చల్లని ప్రాంతమైన కశ్మీర్లో సంతోషంగా, సుఖంగా, కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు వెళ్లిన వారిని టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి , కొత్తగా పెళ్లి చేసుకున్న వారి ని కూడా చంపడం నీచాతి నీచమని అన్నారు. మతం పేరు చెప్పి, కులం పేరు చెప్పి చంపడం భారతదేశంలో ఎప్పుడూ అలాంటి సంస్కృతి లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. నేరస్తులకు మతం ఉండదని, ఏ మతానికి చెందిన వారైనా, ఏ సొసైటీ కి చెందిన వారైనా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడితే తీవ్రంగా స్పందించి ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి

### ఓపెన్ కేటగిరిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ హైదరాబాద్ విద్యార్థిదే

### 100లోపు 10 ర్యాంకులు కూడా భాగ్యనగర్ విదార్థులవే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** లక్షలాది మంది విద్యార్థులు రాసిన జెఈఈ-మెయిన్ 2025 పరీక్షలో దేశం గర్వించేలా టాప్ ర్యాంకులు సాధించి శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు సంచలన రికార్డ్ సాధించారు. ఒక్క హైదరాబాద్ నుంచే 300కి 300 మార్కులుతో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన వంగా అజయ్‌రెడ్డి శ్రీచైతన్య విద్యార్థే. అంతేగాక ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 100లోపు 10 ర్యాంకులు, ఓపెన్ కేటగిరీలో ఆలిండియా టాప్ 500లోపు 31 ర్యాంకులు సాధించింది ఒక్క శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులే. అదే విధంగా వివిధ కేటగిరీల్లో 100లోపు 46 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులే సాధించారు. భారత దేశంలోనే తెలంగాణను ఉన్నత శిఖరంలో నిలిపింది మన శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలియజేశారు.

గత మూడు సంవత్సరాలుగా జెఈఈ మెయిన్‌లో 300/300 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా నంబర్ వన్ ర్యాంకులు సాధిస్తూ తిరుగులేని అధిపత్యాన్ని కొనసాగిస్తున్న శ్రీచైతన్య



హైదరాబాద్ విద్యార్థులు తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటుతున్నారని ఆమె అన్నారు. శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థులు ఇంతటి ఘన విజయాలు సాధించడానికి కారణమైన శ్రీచైతన్య అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్, అన్‌లైన్ యాప్‌చ, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. శ్రీచైతన్య హైదరాబాద్ రెసిడెన్షియల్ విద్యార్థులు తమకు పోటీయే లేదని జెఈఈ మెయిన్-2025 ఫలితాలతో మరోసారి నిరూపించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## అండమాన్ నికోబార్ దీవుల్లో తెలుగుదేశం కూటమి విజయం

**విజయవాడ ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అండమాన్ నికోబార్ దీవుల్లో భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం పార్టీ కూటమి విజయం సాధించింది విజయపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్.షాహుల్ హమీద్ ఎన్నికయ్యారు. టీడీపీ కేంద్ర కార్యాలయం నేడు ఒక ప్రకటన రూపంలో ఈ విషయం వెల్లడించింది. మున్సిపాలిటీకి 2022-23 లో నిర్వహించిన ఎన్నికల్లో ఏ పార్టీకి ఆధిక్యం లభించని కారణంగా భాజపా, తెదేపా సభ్యులు కూటమిగా ఏర్పడి ఏడాదికి ఒకరు చొప్పున ఛైర్‌పర్సన్‌గా ఉండాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. మొదటి ఏడాది భాజపా, రెండో ఏడాది తెదేపా సభ్యుడు ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. మూడో ఏడాది మారిన రాజకీయ పరిణామాల్లో కాంగ్రెస్ సభ్యుడు ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఈసారి నిర్వహించిన ఎన్నికల్లో భాజపాతో పాటు స్వతంత్ర సభ్యుడి మద్దతుతో తెదేపా సభ్యుడు హమీద్ ఛైర్‌పర్సన్‌గా గెలుపొందారు. మొత్తం 24 ఓట్లలో హమీద్ 15 ఓట్లు సాధించి ప్రస్తుత మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుదీప్ రాయ్ శర్మ ను ఓడించారు. ఇక్కడ మున్సిపల్ చట్టం ప్రకారం ఏ పార్టీకి ఆధిక్యం ఉన్నా లేకపోయినా ఛైర్‌పర్సన్ స్థానానికి ఏటా ఎన్నికలు నిర్వహిస్తారు. హమీద్ విజయానికి ఎంతో కృషి చేసిన తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు, అండమాన్ రాష్ట్ర ఇన్‌ఛార్జి వి.మాధవనాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అజోయ్ బైరాగి ఎన్నికల కమటీ సభ్యులకు అండమాన్ నికోబార్ రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు ఎస్.మాణిక్యరావు యాదవ్ ధన్యవాదా తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా తెదేపా పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎన్‌టిఆర్ జిల్లా రాజకీయ పరిస్థితులు గురించి సిఎంకు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నివేదన



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలో నెలకున్న రాజకీయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రాధాన్యతతో కూడిన సమస్యల గురించి అధ్యయనం చేసిన ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెలగపూడి సచివాలయంలో నేరుగా కలుసుకుని నివేదించారు. సమస్యల పరిష్కార మార్గాల గురించి ఇరువురు చర్చించారు. ఈమేరకు రఘురామ్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ తాను నివేదించిన అంశాల సమాచారం తెలిపారు. జగ్గయ్యపేట మండల పరిధిలోని తెలంగాణా సరిహద్దు గ్రామమైన ముక్త్యాల గ్రామం వద్ద కృష్ణానదిపై నిర్మాణమవుతున్న బ్రిడ్జికి తెలంగాణాలోని ఖమ్మం నుండి జగ్గయ్యపేట ప్రాంతంలోని గండ్రాయి, జగ్గయ్యపేట, ముక్త్యాల వరకు ఖమ్మం నేషనల్ హైవేకి అనుసంధానంచేస్తారు.

## రాష్ట్ర డిజిపీతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కీలక భేటీ



**విజయవాడ, ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం విరివిరిగా తగ్గించేందుకు సరైన పర్యవేక్షణ, నిఘాతో వ్యూహాత్మక కార్యచరణతో వ్యవహరించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ ) అధికారిక కార్యాలయంలో డీజీపీ హరీశ్ గుప్తాతో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు సమావేశమైయ్యారు. మాదక ద్రవ్యాలు, గంజాయి ప్రభావంతో యువత నిర్వీర్యమవుతున్న విషయంపై చర్చించారు. మద్యం మత్తులో యువత అనేక అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. యువతను ఈ దుష్ప్రభావం నుంచి తప్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన "ఈగిల్" సంస్థ వేగంగా పనిచేయాలన్నారు. పలు అంశాలపైన డీజీపీతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చర్చించారు. సామాన్యుల జీవితాలు, కుటుంబాలు నాశనం కాకుండా యువతతో పాటు ముక్కుపచ్చలారని విద్యార్థులు, చిన్నారులను ఈ డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకునే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు కార్యాచరణ చేపట్టాలని, ప్రత్యేకంగా అన్నమయ్య జిల్లాలో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు, అనంతరం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఈగిల్) (ఐజి) రవికృష్ణ గారిని కలిసి రాయచోటి నియోజక వర్గంలో ఈగిల్ దళం కార్యాచరణ ప్రణాళిక అంశాలపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చర్చించారు.

## ఐపిఎస్ అధికారి పి.జాషువా కేసు 30కి వాయిదా

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఎసిబి నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ ఐపిఎస్ అధికారి పి.జాషువా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 30కి వాయిదా పడింది. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ చేసిన వాదనలు గురువారం పూర్తయ్యాయి. తదుపరి విచారణ వరకు పిటిషనర్‌పై ఎసిబి కఠిన చర్యలు తీసుకోరాదన్న అభ్యర్థనను తోసిపుచ్చింది. క్వాష్ పిటిషన్‌లో ఆ తరహా ఉత్తర్వులు ఇవ్వలేమని, ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చునని చెప్పింది. ఎసిబి తరఫు వాదనలు ఈ నెల 30న విచారిస్తామని జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా విజిలెన్స్ నివేదికను ప్రాతిపదికగా చేసుకుని కేసు నమోదు చెల్లదని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు.

## ఎస్వీయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ పై బదలీ వేటు



**తిరుపతి విద్య, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఎస్వీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం దామ్లానాయక్ పై వర్సిటీ అధికారులు బదిలీ వేటు వేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను వర్సిటీ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. వారం రోజుల పాటు సెలవులో ఉన్న దామ్లానాయక్ పై వేటు వేయడంపై సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి హాల్టికెట్ల జారీలో జరిగిన గందరగోళంతోనే ఆయనపై అధికారులు వేటు వేశారనే వార్తలు వర్సిటీలో హల్చల్ చేస్తున్నాయి. ప్రభుత్వ ఆన్లైన్ సంస్థ జ్ఞానభూమి పోర్టల్ సాంకేతిక లోపంతోనే హాల్ టికెట్ల జారీలో తప్పులు దొర్లయాని ఇది వర్సిటీ ఉద్యోగులకు సంబంధంలేని విషయవంని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ విషయాన్ని సైతం అధికారులు తేల్చిన చెప్పిన విషయం విధితమే. అయితే సెలవులో ఉన్న ఆయనపై హుటా హుటిన బదిలీ వేటు వేయడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాలేదని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. - నూతన కంట్రోలర్ గా రాజమాణిక్యం ఎస్వీయూ ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ రిజిస్ట్రార్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి రాజమాణిక్యంను నూతన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా అధికారులు నియమించారు. వచ్చేనెల 3లోపు బాధ్యతలు తీసుకోవాలని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు.

## సిబిఐ పేరిట సైబర్ నేరగాళ్లు 30లక్షలు స్వాహా..

**కొత్తపేట, ఏప్రిల్ 25:ప్రభాతవార్త** సిబిఐ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఉద్యోగినిని మోసం చేసి రూ.30 లక్షలు కాజేసిన వైనం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో కలకలం రేపింది. కొత్తపేట న్యూ బ్యాంకు కాలనీకి చెందిన కొయ్యే సత్యవతి రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తూ గత ఏడాది మార్చిలో రిటైర్ అయ్యారు. ఆమె భర్త శ్రీనివాస్ డి.ఆర్.డి.ఏ ఉద్యోగిగా పనిచేసి కొన్నేళ్ల క్రితం రిటైర్ అయ్యారు ద్దరూ కొత్తపేట న్యూ బ్యాంకు కాలనీలోని ఇంటి వద్దనే ఉంటుండగా వారి ఇద్దరి కుమారులు లండన్, విజయవాడల్లో ఉంటున్నారు. కుమార్తె, అల్లుడు రాజోలులో ఉంటున్నారు. ప్రభుత్వం నుంచి ఇటీవల సత్యవతి అకౌంట్ కి రిటైర్మెంట్ కు సంబంధించిన సొమ్ము జమ అయ్యింది. ఇంట్లో ఈ వృద్ధ దంపతులు మాత్రమే ఉంటున్న నేపథ్యంలో ఈనెల 16వ తేదీన సత్యవతి మొబైల్ నెంబర్ కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీపై సిబిఐ అరెస్ట్ వారెంట్ ఉందని బెదిరించారు. ఇలా తరచూ ఫోన్ చేసి బెదిరిస్తూ రూ.30 లక్షలు పంపిస్తే నీ మీద అరెస్టు వారంటూ లేకుండా చేస్తామని నమ్మించి బ్యాంకు అకౌంట్ వివరాలు ఇచ్చారు. దీంతో భయపడిన సత్యవతి ఈ విషయం ఎవరికీ చెప్పకుండా ఈనెల 22వ తేదీన తమ బ్యాంక్ అకౌంట్ నుంచి ఆర్.టి.జి.ఎస్ ద్వారా వారు ఇచ్చిన అకౌంట్ కు రూ.30 లక్షలు మనీ ట్రాన్స్ఫర్ చేసారు. ఆ తర్వాత వారి ఫోన్లు పనిచేయకపోవడంతో తమ కుమారుడి సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీనిపై కొత్తపేట ఎస్సై జి సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు బోరుగడ్డ అనిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. తనపై ఉన్న అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. దీనిపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. నకిలీ పత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందుకు ఈ కేసును హైకోర్టే తేల్చుతుందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో పాటు మంత్రి నారా లోకేష్ , జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో బోరుగడ్డను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇటీవల హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు కూడా చేసింది. బోరుగడ్డను కొంతకాలం జైలులోనే ఉంచాలని, ఎలా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు అని ప్రశ్నించింది ధర్మాసనం. నకిలీ పత్రాలు సమర్పించి బెయిల్‌పై బయటకు వచ్చారంటూ బోరుగడ్డ బెయిల్ రద్దు చేయాలంటూ ఇటీవల పోలీసులు పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన అన్ని కేసుల్లో బెయిల్ ఇవ్వాలంటూ బోరుగడ్డ అనిల్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. జస్టిస్ బి వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అయితే అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని, నకిలీపత్రాలు సమర్పించి గతంలో బెయిల్ పొందినందున ఈ కేసును హైకోర్టులోనే తేల్చుకోవడం మంచిదని సుప్రీం కోర్టు ధర్మాసనం అభిప్రాయపడుతూ బోరుగడ్డకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

## జాతీయ విద్యావిధానంతో సవాళ్లను ఎదుర్కేనేలా తోడ్పాటు

తిరుపతి,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి: ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబాటు బాధ్యత ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న జాతీయ విద్యావిధానం(ఎన్ఇపి)2020 అని తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య పి.విజయలక్ష్మి తెలిపారు. ఈ విధానంలో భవిష్యత్తులో జాతీయ,ప్రపంచస్థాయి సవాళ్ళను ఎదుర్కొనే విధంగా యువ మేధావులను సిద్ధం చేయడానికి తోడ్పడుతుందని ఆమె అన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు అందరూ లైఫ్‌స్కిల్స్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పొందారని, కొత్తగా చేరే విద్యార్థులందరికీ మొదటి సెమిస్టర్‌లోనే లైఫ్ స్కిల్స్‌పై అవగాహన కల్పించి, అర్థవంతమైన జీవితాన్ని గడిపే వ్యక్తులుగా తయారుచేస్తామన్నారు. తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో రెండురోజుల సిబిఎస్ఇ పాఠశాలల ప్రిన్సిపాళ్ళకు జాతీయస్థాయి ఎక్స్‌పోజర్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పద్మావతి వర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్ మేనేజ్‌మెంట్ డీన్ ఆచార్య విజయలక్ష్మి, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ఆచార్య టి.సుధ పాల్గొని విశ్వవిద్యాలయంలో విద్యతోబాటు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు పరిశోధన, సామాజికసేవ, ఇంటర్న్‌షిప్ ప్రాజెక్టులు, ఇండక్షన్‌ప్రోగ్రామ్స్, కెరీర్ కౌన్సిలింగ్ తితర అంశాలను గురించి వివరించారు. ఎన్ఇపి కోఆర్డినేటర్ ఆచార్య టిజి అముదవల్లీ పాఠశాల విద్యలో ఎన్ఇపి 2020 కాగ్నిటివ్ నైపుణ్యాల అభివృద్ధిపై మాత్రమేగాకుండా సామాజిక, బావోద్వేగ నైపుణ్యాలపై గట్టి పట్టుదలతోఉందని అన్నారు.

## పిఒకెలో హమాస్ వచ్చాకే
# పహల్గాంలో ఉగ్రదాడి

### ఇజ్రాయెల్ రాయబారి రెవెన్ అజర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ఇజ్రాయెల్ రాయబారి రెవెన్ అజర్ మాట్లాడుతూ అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిగా పోల్చారు. ఈ రెండు దాడులు పౌరులనే లక్ష్యంగా చేసుకుని జరిగాయని, ఉగ్రవాద గ్రూపుల మధ్య సమన్వయం పెరుగుతోందని హెచ్చరించారు. ఉగ్రవాదులు అన్ని స్థాయిల్లో పరస్పరం సహకరించుకుంటున్నారు. అందుకోసం వారు ఒకరికొకరు అనుకరించడానికి ప్రయత్నిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఉగ్రవాద సంస్థలు ఒకరిని ఒకరు ప్రేరేపించుకుంటున్నాయని మనం అంగీకరించాలి. పహల్గాం ఉగ్రదాడికి, 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడికి మధ్య చాలా పోలికలు ఉన్నాయి. పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న అమాయకులైన పర్యాటకులపై దాడి జరిగితే,



ఇజ్రాయెల్ ప్రజలు సంగీత వేడుక జరుపుకుంటున్నప్పుడు ఈ దాడులు జరిగాయి. పహల్గాం దాడి జరగక ముందు ఇటీవల హమాస్ నాయకులు పాక్ ఆక్రమిత్ కశ్మీర్ (పీఓకే)లో పర్యటించారు. అక్కడ వారు జైషే మహ్మద్ కార్యకర్తలతో సమావేశమైనట్టు సమాచారం. దీనికి పహల్గాం దాడి మధ్య సంబంధం ఉండొచ్చు అని రెవెన్ అజర్ అనుమానం వ్యక్తం చేశారు. పహల్గాం దాడిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించిన విధానాన్ని, ముఖ్యంగా బీహార్‌లోని మధుబని సభలో ఆయన చేసిన ప్రసంగాన్ని రెవెన్ అజర్ ప్రశంసించారు. భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించడం తీసుకున్న కఠినమైన చర్యలు, హెచ్చరికలు నాకు ఎంతో ధైర్యం కలిగించాయి. ఉగ్రవాదులకు మద్దతిస్తున్న దేశాలను ప్రపంచం బహిష్కరించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఉగ్రవాదాన్ని దేశాలు నిధులు, ఇంటెలిజెన్స్ సమాచారం, ఆయుధాల రూపంలో మద్దతు ఇస్తున్నాయి. ఇది ఆమోదయోగ్యం కాదు అని రెవెన్ అజర్ స్పష్టం చేశారు. మరోవైపు ఈ పహల్గాం ఉగ్రదాడి, పాకిస్థాన్ చర్యల గురించి భారత్ జీ 20 దేశాలకు సమాచారం అందించింది. గురువారం దిల్లీలో ఉన్న జీ20 దేశాల రాయబారులతో పాటు వ్యూహాత్మక భాగస్వాములతో సమావేశమైన భారత్ కార్యకదర్శి విక్రం మిస్రీ ఈ మేరకు వివరించారు. అలాగే, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న విధానాన్ని గురించి కూడా తెలిపారు.

# ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లల్లో భారీ పేలుడు

## ఆర్మీ టార్గెట్‌గా లష్కరే ఉగ్రవాదుల కుట్రలు

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్గాం ఉగ్రదాడిలో హస్తం ఉందని భావిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లల్లో పేలుడు సంభవించింది. ఆసిఫ్ పౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్, ఆదిల్ హుస్సేన్‌థోకర్ అలియాస్ ఆదిల్ గురి అనే ఇద్దరు ఉగ్రవాదులు ఇళ్లు ధ్వంసమయ్యాయి. అయితే భద్రతా దళాలలు సోదాలు నిర్వహిస్తున్న సమయంలోనే ఈ పేలుళ్లు సంభవించాయని, త్రుటిలో తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదుల నివాసాల్లో భద్రతా దళాలు తఖీలు నిర్వహించింది. ఈ క్రమంలోనే దక్షిణ కశ్మీర్‌లోని త్రాల్‌కు చెందిన ఆసిఫ్ షేక్ ఇంటికి వెళ్లగా, అక్కడ పేలుడు పదార్థాలు ఉన్నాయని గుర్తించారు. అయితే అవి యాక్టివేట్ అయినట్లు తెలియడం వల్ల అప్రమత్తమైన సిబ్బంది బయటకు వచ్చేశారు. కాసేపటికే భారీగా పేలుళ్ల సంభవించాయి. ఇదే విధంగా అనంత్ నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారా బ్లాక్‌లోని గురి గ్రామానికి చెందిన ఆదిల్ గురి నివాసంలోనూ పేలుడు సంభవించింది. గాలింపు చర్యలకు వచ్చిన సమయంలో ఆర్మీ జవాన్లకు హాని కలిగించాలనే ఉద్దేశంతోనే ఉగ్రవాదులు ముందుగానే తమ ఇళ్లల్లో పేలుడు పదార్థాలు అమర్చి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. కావాలనే ఈ నివాసాల సమాచారం భద్రతా దళాలకు అందేలా ప్లాన్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆదిల్ గురి 2018లో చట్టబద్ధంగా పాకిస్థాన్ వెళ్లి, గతేడాది జమ్ముకశ్మీర్‌కు తిరిగి వచ్చాడని అధికారులు తెలిపారు. జమ్ముకు రాకముందు అక్కడ ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణ పొందాడని వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల స్కెచ్‌లను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. మూసా, యూనిస్, ఆసీఫ్ అనే కోడ్‌నేమ్‌లు కూడా ఉన్నట్లు తెలిపింది.



ఆదిల్ థోకర్ అనే మరో ఉగ్రవాదికి కూడా వీరితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు తెలిపాయి. వీరందరూ జమ్ముకశ్మీర్ కేంద్రంగా పనిచేసే ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ఖిలో సభ్యులని చెప్పాయి. ఉగ్రదాడి నుంచి బయటపడిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ఆధారంగా ఈ ఊహా చిత్రాలను గీసినట్లు పేర్కొన్నాయి.

## బీహార్‌లో నీట్ పేపర్ లీకేజీ కేసు..
# ప్రధాన నిందితుడు అరెస్టు



**పాట్నా, ఏప్రిల్ 25:** 'నీట్ యుజి-2024' ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ కేసులో ప్రధాన నిందితుడైన సంజీవ్ ముఖియాను ఆర్థికనేర విభాగం బృందం చేసింది. గురువారం రాత్రి అతడిని బీహార్ రాజధాని పాట్నాలో అరెస్టు చేశామని ఇఒయు అధికారి నయ్యర్ హుస్సేన్ ఖాన్ వెల్లడించారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో సంజీవ్ ముఖియా ప్రధాన నిందితుడు. పేపర్ లీకేజీ అంశం బయటపడగానే అతడు పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు బీహార్ ప్రభుత్వం ఇటీవల సంజీవ్‌పై రూ.3 లక్షల నజరానా ప్రకటించింది. ఈ క్రమంలోనే అతడు పాట్నాలోని ఒక అపార్టుమెంట్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి వెళ్లి అతడిని అరెస్టు చేశారు. ముఖియా అరెస్టుతో పేపర్ లీకేజీతో సంబంధం ఉన్న మరింత మంది వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. బీహార్‌లోని నలందా జిల్లా నాగర్‌సోనా ప్రాం తానికి చెందిన సంజీవ్ తొలుత సాబూర్ అగ్రిక ల్చర్ కాలేజీలో పనిచేసేవాడు. అక్కడ పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు రావడంతో 2016లో అతడిపై వేటు వేశారు. ఆ కేసులో కొన్నాళ్లపాటు జైలుశిక్ష కూడా అనుభవించాడు. అనంతరం నలందా కాలేజీ నూర్‌సరయ్ బ్రాంచ్‌లో టెక్నికల్ అసిస్టెంట్‌గా చేరాడు. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై మధ్యవర్తులు, విద్యార్థులు సహా 14 మందిని బీహార్ పోలీసులు అరెస్టు చేసి విచారించగా సంజీవ్ ముఖియా పేరు ప్రధానంగా బయట కొచ్చింది.

కాగా సంజీవ్ కుమారుడు శివ్‌కుమార్‌కూ ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నట్లు తేలింది. అతడు బీహార్ ఉపాధ్యాయ నియామక పరీక్ష పేపర్ లీక్ కేసులో అరెస్టయి ప్రస్తుతం జైలులో ఉన్నాడు. వీరిద్దరూ 'ముఖియా సాల్వర్ గ్యాంగ్' పేరుతో ఓ ముఠాను ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

# భారత మూలాలు మరవని ఉషా వాన్స్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** జేడీ వాన్స్ కుటుంబం మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించారు. అయితే, భారత సంతతి మూలాలు ఉన్న ఆయన భార్య ఉషా వాన్స్ పైనే అందరి దృష్టి నెలకొంది. భారత మూలాలను మర్చిపోని ఆమె, వారి పిల్లలను భారతీయ సంప్రదాయ దుస్తులు కనువిందు చేశారు. ఈ క్రమంలోనే షాపింగ్ చేసిన ఆమె, పలు వస్తువులును కొనుగోలు చేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం భారత్‌కు వచ్చిన జేడీ వాన్స్ కుటుంబం దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత దిల్లీలో దిగిన వాన్స్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అక్షర్‌ధామ్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం జన్‌పథ్‌లో ఉన్న సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియంలో భారత హస్తకళల ఉత్పత్తుల దుకాణానికి వెళ్లి పలు ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఇందులో ముఖ్యంగా తేయాకుతో పాటు అనేక రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లు అక్కడి మేనేజర్ మీటు వజిరాని తెలిపారు. ఇక్కడ జమ్ము కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న హస్త కళా ఉత్పత్తులు లభిస్తాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన భార్య ఉషా వాన్స్ ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. వారు ఇక్కడ చాలా సమయం గడిపారు. ప్రతి వస్తువును పరిశీలిస్తూ కొన్నింటిని కొనుగోలు చేశారు. జమ్ము కశ్మీర్‌కు చెందిన కళాకారులు మట్టితో చేసిన ఉత్పత్తులు కొన్నారు. ఉషా మాత్రం తేయాకుతో పాటు తేనెను తీసుకున్నారు. కొన్ని కారణాల వల్ల ధర, బ్రాండ్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించలేమని మేనేజర్ తెలిపింది. మూడు రోజుల పాటు సాగిన అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ భారత పర్యటన గురువారం ముగిసింది. ఆయన తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో కలిసి గురువారం ప్రత్యేక విమానంలో అమెరికాకు తిరిగి వెళ్లారు. అంతకుముందు సోమ వారం రాత్రి దిల్లీకి చేరుకున్న వాన్స్ కుటుంబం అక్కడి నుంచి జైపుర్ వెళ్లింది. మంగళవారం జైపుర్‌లోని అంబర్ కోటతో పాటు ప్రపంచ ప్రసిద్ధ తాజ్‌మహల్ కూడా సందర్శించారు.

# అమెరికా కోసమే అన్ని తప్పులు చేశాం..

### పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్

**కరాచి, ఏప్రిల్ 25:** ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ మద్దతు ఇస్తున్నట్లు స్వయంగా ఆదేశ రక్షణ మంత్రే అంగీకరించారు. ఉగ్ర సంస్థలకు నిధులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాకిస్థాన్ చాలాకాలంగా చేస్తోందన్నది మీరు ఒప్పుకుంటారా అని ప్రశ్నిస్తూ దీనిపై మీ స్పందన ఏంటీ అన్న ప్రశ్నలు రావడంతో ఖవాజా సమాధానమిస్తూ అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసం మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులు అన్నీ చేస్తున్నాం. అయితే అది పెద్ద తప్పు అని మాకు అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు



ఎదుర్కోవాల్సి వచ్చింది. అందుకే మీరు ఇప్పుడు నన్ను ఇలా ప్రశ్నిస్తున్నారు. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో, 9/11 తర్వాత జరిగి దాడుల్లో మేం పాల్గొనకపోయి ఉంటే పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని ఖవాజా అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావిస్తూ, అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని తెలిపారు. అంతేకాకుండా భారతదేశంతో పూర్తి స్థాయిలో యుద్ధం జరగవచ్చని ఆసిఫ్ అన్నారు. ఉగ్రదాడి ప్రతిస్పందనగా చర్యలు పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై జరిపిన ఉగ్రవాదులు దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కేంద్ర భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలు తీసుకుంటుంది. పాక్‌దౌత్యవేత్తకు సమన్లు జారీ చేయడం, సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, పాకిస్థాన్‌కు సంబంధించి అన్నీ వీసాలపై వేటు, అంతేకాకుండా దాయాది పౌరులను తక్షణమే40 గంటల్లో భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. అంతేకాకుండా ఇరుదేశాల రాయబార కార్యాలయాల్లో ఉన్న అధికారుల సంఖ్య తగ్గించడం వంటి చర్యలు తీసుకుంది.

## పాక్ ఆర్మీ అదుపులో భారత్ జవాన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** భారత్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల వేళ పొరపాటున సరిహద్దు దాటిని జవాన్‌ను దాయాది అదుపులోకి తీసుకుంది. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన పీకే సాహును పాకిస్థాన్ రేజంర్లు అదుపులో తీసుకున్నారు. ఈ క్రమంలోనే భారత జవాన్ పీఎస్ సాహూ కుటుంబంతో పాటు స్నేహితులు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నామని సాహూ తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుమారుడి కమాండిగ్ ఆఫీసర్ గురువారంరాత్రి తనకు కాల్ చేసి మాట్లాడారని చెప్పారు. సాహూను సురక్షితంగా విడుదల చేసేందుకు పాకిస్థాన్, భారత్ అధికారుల మధ్య సమావేశం ఉంటుందని చెప్పినట్లు వివరించారు. తన కుమారుడు దేశం కోసం పనిచేస్తున్నాడని, ఆయన సురక్షితంగా విడుదల చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. తన కుమారుడు హోలీ పండగకు ఇంటికి వచ్చాడని, మూడువారాల కిందటే తిరిగి వెళ్లాడని వివరించారు. కాగా, సాహూకు భార్య రజినితో పాటు ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. మంగళవారం రాత్రి ఆయనతో మాట్లాడినట్లు భార్య రజిని వాపోయారు. వీలైనంత త్వరగా ఆయన తిరిగి రావాలని కోరుకుటుంటున్నట్లు చెప్పారు. అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జవాన్ పీఎస్ సాహూ బంగాల్‌లోని హరిసభ ప్రాంతానికి చెందిన పీకే సాహూ, ప్రస్తుతం బీఎస్ఎఫ్ 182వ బెటాలియన్‌లో పంజాబ్ ఫిరోజ్ పూర్ సరిహద్దు వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం విధులు నిర్వర్తిస్తున్న క్రమంలోనే పొరపాటున సరిహద్దు దాటగా పాకిస్థాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు. అధికారుల సమాచారం ప్రకారం అదుపులోకి తీసుకున్న సమయంలో సాహూ యూనిఫారం ధరించి సర్వీస్ రైఫిల్‌తో ఉన్నాడని చెబుతున్నారు. సరిహద్దు సమీపంలోని చెట్టు కింద కొంతసేపు విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లగా అదుపులోకి తీసుకున్నట్లు వివరిస్తున్నారు. అయితే, పీకే సాహూను తిరిగి రప్పించేందుకు బీఎస్ఎఫ్ ఫ్లాగ్ మీటింగ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతాయని వెల్లడించారు. కానీ, ఇటీవలె జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే పీకేసాహూను పాక్ అదుపులోకి తీసుకోవడంతో అందరిలోనీ భయం నెలకొంది.

## ఆ పిటిషన్లన్నింటినీ కొట్టివేయాలి..

### సుప్రీంలో కేంద్రం 1330 పేజీలతో అఫిడవిట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** వక్ఫ్ సవరణ చట్టంను సమర్థిస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. వక్ఫ్ చట్టం 2025 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లకు సమాధానంగా కేంద్రం కౌంటర్ అఫిడవిట్ వేసింది. ఈ చట్టం చెల్లుబాటును



సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది. ఈ చట్టంలో చేసిన పలు సవరణలు మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కులను హరిస్తాయనే తప్పుడు ప్రాతిపదికపై పిటిషన్లు ఉన్నాయని ఆరోపించింది. ఆర్టికల్ 32 ప్రకారం ఒక చట్టాన్ని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చని తెలిపింది. కాకపోతే పార్లమెంటరీ ప్యానెల్ ద్వారా సమగ్రమైన, లోతైన, విశ్లేషణాత్మక అధ్యయనం అనంతరమే వక్ఫ్ చట్టానికి సవరణలు చేశామని తెలిపింది. గతంలో ఉన్న నిబంధనలతో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం జరిగిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ మేరకు 1332 పేజీలతో దాఖలు చేసిన ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌లో ఈ చట్ట సవరణలను సమర్థించుకుంది. 2013 తర్వాత ఆశ్చర్యకరంగా వక్ఫ్ భూమి భారీగా పెరిగిందని పేర్కొంటూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ షేర్షా సీ షేక్ మొహిద్దీన్ అఫిడవిట్ దాఖలు చేశారు. వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ 72 పిటిషన్లు దాఖలు కాగా వాటిపై ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ముందు దీనిపై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో తాజాగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం కోర్టుకు తెలిపింది. అయితే అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మే 5కు వాయిదా వేసింది.




# మోడీ ఉండగా భారత్‌ను ఏమీ చేయలేరు!

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

**ఉదగమండలం(తమిళనాడు), ఏప్రిల్ 25:** జముక్మశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఖండించారు. ఉగ్రవాదంతో ప్రపంచానికి ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు తమిళనాడులోని ఉదగమండలంలోని రాజ్‌భవన్‌లో తమిళ రాష్ట్ర, కేంద్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన, పహల్గాం ఉగ్రదాడి బాధితుల కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. నేను పాజిటివిటీని నమ్ముతాను. అలాగే మనమంతా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు. దీనిపై దేశంతోపాటు నేను కూడా తీవ్రమైన దుఃఖంతో, ఆగ్రహంతో ఉన్నాను. ఈ ఘటన ఉగ్రవాదం ప్రపంచానికి ముప్పు అనేది తెలియజేస్తుంది. ప్రపంచంలో శాంతిని ప్రేమించే దేశాల్లో భారతదేశం మొదటిది. మూడోసారి ప్రధానిగా ఉన్న మోదీ తన దార్శనిక నాయకత్వంతో అంతర్గతంగా, బాహ్యంగా ఎలాంటి పరిస్థితి ఎదురైనా, దేశాభివృద్ధికి ఆటంకం కలగకుండా చూసుకుంటారనే హామీ ఉంది. ప్రజలు వ్యక్తిగత, రాజకీయ, ఇతర ప్రయోజ నాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి చేశారు. జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్ పాలసీ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. ఈ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) మన దేశ నాగరితక విలు వలకు అనుగుణంగా ఉంది. ఇది భారతీయ భాషలకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే ఇది బహుళవిభాగాల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తుంది. అందించే విద్య ఉద్యోగ అవకాశాలు మాత్రమే కాదు, వ్యక్తి అభ్యున్నతికి కూడా దోహదం చేస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా ఈ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అనేది విద్యార్థులు తమ మాతృభాషలో చదువుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇది మనల్ని వలసపాలన నుంచి బయటకు తీసుకువస్తుంది. ఇది కచ్చితంగా ఒక గేమ్ ఛేంజర్. కానీ సమస్య ఏమిటంటే, విద్యాసంస్థల్లో ఉన్న చాలా మందికి ఈ విధానంగురించి పూర్తిగా తెలియదు. మన భాషలు మనకు గర్వకారణం. అవి మనకు వారసత్వంగా వచ్చాయి. సంస్కృతం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ, బంగ్లా మొదలైన భాషలన్నీ సాహిత్యానికి, జ్ఞానిని బంగారు గనుల్లాంటివి అని ఉపరాష్ట్ర పతి అన్నారు.

## హెచ్-1బి వీసా మోసం కేసు..
# భారతీయుడికి యేడాదికిపైగా శిక్ష

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికాలో హెచ్-1బి వీసా మోసం కేసులో భారత సంతతి వ్యక్తి కిశోర్‌కు 14 నెలల జైలుశిక్ష పడింది. దీంతోపాటు నిబంధనలను ఉల్లంఘించినందుకుగానూ 1.25 లక్షల డాలర్లు, ఇతర కారణాల కింద 7,500 డాలర్ల జరిమానా, ప్రత్యేక రుసుము కింద మరో 1,100 డాలర్లు వసూలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. నానోసెమాంటిక్స్ సంస్థ సహవ్యవస్థాపకుడిగా ఉన్న కిశోర్‌పై అక్రమ మార్గాల్లో వీసాలు పొందేందుకు ప్రయత్నించినట్లు అభియోగాలు రాగా.. అవి నిజమని దర్యాప్తులో తేలింది. ఇందుకు సంబంధించి గత యేడాదిలోనే నిందితుడు నేరం అంగీకరించగా ఇటీవల శిక్ష ఖరారైంది.

కాలిఫోర్నియాకు చెందిన కిశోర్.. బే ఏరియా టెక్ కంపెనీల కోసం నానోసెమాంటిక్స్ సంస్థ




ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులను సరఫరా చేసి కమీషన్ పొందుతుండేవాడు. ఈ క్రమంలో 2019లో అక్కడ ఉద్యోగాలు అందుబాటులో లేకముందే వీసాలు పొందే చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా హెచ్-1బి వీసాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని గుర్తించిన పోలీసులు కిశోర్‌తోపాటు మరో ఇద్దరిపై వీసా మోసం, కుట్ర కేసులు నమోదు చేశారు.

# పరువు నష్టం కేసులో మేధా పాట్కర్ అరెస్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** పరువునష్టంకేసులో సామాజిక కార్యకర్త నర్మదా బచావో ఆందోళన్ ఉద్యమకారిణి మేధా పాట్కర్‌ను ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. 2000నాటి ఈ కేసును ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వికె సక్సేనా దాఖలుచేసారు. దీనిపై ఇటీవల విచారణజరిపిన న్యాయస్థానం ఆమెకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఈ క్రమంలోనే శుక్రవారం పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను కోర్టుముందు హాజరుపరచనున్నారు. మేధా పాట్కర్, వికెసక్సేనాల మధ్య 2000వ సంవత్సరంనుంచి న్యాయపోరాటం కొనసాగుతోంది. నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు ప్రచురించారనే ఆరోపణలపై వికె సక్సేనాపై ఆమె అప్పట్లో కేసు వేసారు. ఆ సమయంలో ఆయన అహ్మదాబాద్ కేంద్రంగా ఉన్న నేషనల్ కౌన్సిల్‌ఫర్ సివిల్ లిబర్టీస్ అనే ఎన్జీవోకు చీఫ్‌గా ఉన్నారు. మరోవైపు ఒక టివిఛానెల్ ఇంటర్వ్యూలో తనను కించపరిచేలా వ్యాఖ్యలు చేసారని, పరువునష్టం కలిగించేలా పత్రికా ప్రకటనలు జారీ చేసారని ఆరోపిస్తూ పాట్కర్‌పై వికె సక్సేనా సైతం రెండు కేసులు దాఖలు చేసారు.

# పోప్ చివరి దర్శనం కోసం లక్షల మంది

## పరిశుభ్రతకు గంట మాత్రమే చర్చి మూత

**వాటికన్, ఏప్రిల్ 25:** ప్రజా సందర్శన కోసం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చిలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివదేహానికి నివాళులర్పించడానికి ప్రపంచం నలు మూలల నుంచి లక్షలాది మంది తరలి వస్తున్నారు. అనుకున్న దానికంటే ఎక్కువ మంది భక్తులు, అభిమానులు చివరి దర్శనం కోసం బారులు తీరుతుండటంతో సెయింట్ బసిలికా చర్చిని రాత్రంతా తెరచే ఉంచారు. గురువారం ఉదయం ఒక గంట మాత్రమే చర్చిని పరిశుభ్రం చేయడం కోసం మూసి ఉంచినట్లు వాటికన్ వర్గాలు తెలిపాయి. గత సోమవారం స్ట్రోక్ కారణంగా మరణించిన 88 యేళ్ల పోప్ ఫ్రాన్సిస్ చివరి చూపు కోసం గంటల తరబడి మౌనంగా క్యూలో నిలబడ్డ భక్తులు తమకు ఆయనపై



ఉన్న ప్రేమాభిమా నాలను చాటుతున్నారు. వాటికన్ నగరంలోని కన్సిలియాజోన్ నుంచి సెయింట్ పీటర్స్ స్క్వేర్ మీదుగా బసిలికాకు చేరడానికి అనేక గంటలు పట్టినా ఖాతరు చేయకుండా నెమ్మదిగా ముం దుకు సాగుతున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకూ లైన్ లోనే నిలుచున్నా ఎమిలియానో ఫెర్నాండెజ్ 'ఇక్కడ ఎంతసేపు వేచి ఉన్నానన్నది సమస్యే కాదు. ఎందుకంటే ఆయన పట్ల నా అభిమానాన్ని చూపడానికి ఇదే చివరి అవకాశం' అన్నారు.

**ప్రపంచం ఆనందభరిత ప్రదేశం కావాలన్నదే పోప్ సందేశం:** సాదాసీదా శవపేటికలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివదేహాన్ని ప్రజా దర్శనం కోసం బుధవారం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చికి తీసుకొచ్చారు. ఆయన అంత్యక్రియలు శనివారం జరగనున్నాయి. '12 సంవత్సరాల పాటు పోప్ పీఠంపై ఉన్న ఫ్రాన్సిస్ పేదల పట్ల అవ్యాజమైన ప్రేమ కురిపించడంతోపాటు అన్ని వర్గాలనూ కలుపుకొని వెళ్లేలా పనిచేశారు. ఆ కారణంగా ఆయన ఛాందస వర్గాల నుంచి విమర్శలకు గురయ్యారు కూడా. ప్రపంచాన్ని ఆనందభరిత ప్రదేశంగా మార్చాలన్నదే ఆయన సందేశం'

**జాతీయ జెండా అవనతం:** పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవ సూచకంగా ఆయన అంత్యక్రియలు జరిగే శనివారం నాడు భారత్‌లో దేశవ్యాప్తంగా అన్ని భవనాలపై జాతీయ జెండాను అవనతం చేస్తారు. ఆరోజు అధికారికంగా ఎలాంటి వినోద కార్యక్రమం నిర్వహించబోమని కేంద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. తనువు చాలించిన పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మూడు రోజులు అధికారిక సంతాప దినాలుగా ప్రకటించిన విషయం విదితమే. దేశంలో ఈ నెల 22, 23 తేదీల్లో సంతాపదినాలు పాటించారు. అంత్యక్రియలు జరిగే శనివారం చివరి సంతాప దినం పాటిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హాజరుకానున్నారు.

26-04pg10exHMNWJQETLV.qxd:26-04pg10exHMNWJQETLV.qxd 01/01/01 9:31 AM Page 1



# ఒక్క ఓవర్లో వైడ్స్ హీరోస్

## ప్రపంచ క్రికెట్‌లోనే చెత్త బౌలర్లు
## ఈ జాబితాలో టీమిండియా నో



బెర్ట్ వాన్స్ · మహ్మద్ సమీ · ఆంబ్రోస్ · డారిల్ టఫీ · స్కాట్ బోస్‌వెల్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో బ్యాటర్లు, బౌలర్లు రాణించాలని కోరుకుంటుంటారు. బ్యాటర్లు తుఫాన్ ఇన్నింగ్స్‌లతో సత్తా చాటాలని పట్టుదలను ప్రదర్శిస్తుండగా, బౌలర్లు మాత్రం తక్కువ పరుగులు ఇచ్చి ఎక్కువ వికెట్లు తీయాలని చూస్తుంటారు. కానీ, కొన్నిసార్లు విఫలమవుతుంటారు. లక్ లేకపోవడంతో ఎన్ని మ్యాచ్‌లు ఆడిన సత్తా చాటాలేక జట్టు నుంచి దూరం అవుతుంటారు. ఎంతో దూకుడుగా కెరీర్ ఆరంభించి, నిరుత్సాహంగా కెరీర్ ముగించిన ప్లేయర్లు చాలామందే ఉన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఒకే ఓవర్‌లో అత్యధిక బంతులు వేసిన అటువంటి బౌలర్లూ ఉన్నారు. క్రికెట్ చరిత్రలో ఒకే ఓవర్లో అత్యధిక బంతులు వేసిన ఐదుగురు బౌలర్ల గురించి తెలిస్తే కచ్చితంగా షాక్ అవుడం ఖాయం. ఈ బౌలర్లు తమ ఓవర్లలో వైడ్స్, నో బాల్స్ ఎక్కువగా వేసి, సుధీర్ఘ ఓవర్‌తో చెత్త రికార్డ్ సృష్టించారన్నమాట. ఈ లిస్ట్‌లో పాకిస్తాన్ బౌలర్ కూడా ఉన్నాడు. ఈ అవాంఛనీయ రికార్డు సృష్టించిన ఐదుగురు బౌలర్ల జాబితాలో టీమిండియాకు చెందినవారు మాత్రం చోటు లభించ లేదు. ఈ జాబితాలో న్యూజిలాండ్ మాజీ స్పిన్నర్ బెర్ట్ వాన్స్ పేరు మొదటి స్థానంలో ఉంది. 1990 ఫిబ్రవరి 20న కాంటర్‌బరీతో జరిగిన మ్యాచ్‌లో బెర్ట్ వాన్స్ 1 ఓవర్‌లో 22 బంతులు వేశాడు. అలాగే ఈ జాబితాలో పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సమీ పేరు రెండవ స్థానంలో ఉంది. బంగ్లాదేశ్‌పై మహ్మద్ సమీ 1 ఓవర్‌లో 17 బంతులు బౌలింగ్ చేశాడు. 2004లో మహ్మద్ సమీ ఈ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ ఓవర్లో సమీ 7 వైడ్లు, 4 నో బాల్స్ వేశాడు. అదే విధంగా ఇటువంటి అవాంఛనీయ ప్లేయర్ల జాబితాలో వెస్టిండీస్ బౌలర్ కర్ట్‌లీ ఆంబ్రోస్ మూడవ స్థానంలో చేరాడు.

ఆంబ్రోస్ 1 ఓవర్లో 15 బంతులు వేశాడు. 1997లో ఆస్ట్రేలియాతో ఆడుతున్న సమయంలో ఆంబ్రోస్ ఈ చెత్త రికార్డును తన పేరు మీద లిఖించుకున్నాడు. ఈ ఓవర్లో ఆంబ్రోస్ 9 నో బాల్స్ వేశాడు. ఇక న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ టఫీ నాల్గవ స్థానంలో ఉన్నాడు.

2005లో ఆస్ట్రేలియాతో ఆడుతున్నప్పుడు డారిల్ టఫీ ఒకే ఓవర్‌లో 14 బంతులు వేశాడు. ఈ ఓవర్‌లో డారిల్ టఫీ 4 వైడ్‌లు, 4 నో బాల్స్ వేశాడు. ఇక ఈ జాబితాలో ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోస్‌వెల్ చివరి స్థానంలో నిలిచాడు. 2001లో జరిగిన ది బి ట్రోఫీలో స్కాట్ 1 ఓవర్‌లో 14 బంతులు వేశాడు.

## తెలంగాణ అమ్మాయి నిత్యకు రెండో స్వర్ణం
### మధ్యప్రదేశ్ అథ్లెట్ మీనాకు పసిడి



**న్యూఢిల్లీ:** కేరళ వేదికగా జరుగుతున్న జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ అథ్లెట్ గాదె నిత్య డబుల్ ధమాకాతో అదరగొట్టింది. టోర్నీలో ఇప్పటికే 100మీటర్ల రేసులో పసిడి కొల్లగొట్టిన నిత్య తాజాగా 200మీటర్ల స్ప్రింట్‌లోనూ సత్తాచాటింది. కేరళలోని కొచ్చి వేదికగా జరిగిన రేసును నిత్య 23.68 సెకన్లలో ముగించి రెండో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న ఏంజెల్ సిల్వా (23.91సె), సుదీక్ష (24.31సె) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన నిత్య ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ పసిడి కొల్లగొట్టింది. అలాగే మధ్యప్రదేశ్ రాష్ట్ర అథ్లెటిక్స్ అకాడమీకి చెందిన పోల్ వాల్ట్ అథ్లెట్ దేవ్ మీనా 28వ జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దేవ్ 5.35 మీటర్లు దూకి కొత్త రికార్డును నెలకొల్పాడు. ఈ టోర్నమెంట్ ఏప్రిల్ 21 నుండి 24 వరకు కొచ్చిలో నిర్వహించబడుతోంది. తమిళనాడుకు చెందిన ఎం. గ్వాథమ్ పోల్ వాల్ట్ ఈవెంట్‌లో 5.15 మీటర్లు దూకి రజత పతకాన్ని గెలుచుకున్నాడు. రీగన్ జి. తమిళనాడు పోల్ వాల్ట్ ఈవెంట్‌లో 5.10 మీటర్లు దూకి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.

## బాక్సర్ చాంపియన్‌షిప్స్‌లో.. సెమీస్‌కు
# మరో ఐదుగురు భారత్ బాక్సర్లు



**న్యూఢిల్లీ:** ఏషియన్ అండర్ 15 బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. ఈ చాంపియన్‌షిప్ మరో ఐదుగురు ఇండియా బాక్సర్లు సెమీస్‌లోకి ప్రవేశించారు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో భారత్ కాలమానం ప్రకారం శుక్రవారం జరిగిన అండర్-15 మెన్స్ 55 కేజీ తొలిరౌండ్లో ఇది వరకే ఆరుగురు భారత బాక్సర్లు సెమీస్ చేరగా తాజాగా మరో ఐదుగురు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించారు. సెమీస్ చేరిన వారిలో ఇద్దరు మహిళా బాక్సర్లు ఉన్నారు. నెల్సన్ (55 కిలోలు), అభిజీత్ (61 కిలోలు), లక్ష్య పొగాట్ (64 కిలోలు), ప్రిన్సి (55 కిలోలు), సమృద్ధి సతీశ్ (55 కిలోలు) క్వార్టర్స్ పోరులో ప్రత్యర్థులను చిత్తు చేశారు. ఇక నెల్సన్ ఆర్ఎస్సీ (రిఫరీ స్టాప్ కంటెస్ట్) ద్వారా వాంగ్ షెంగ్‌యాంగ్ (చైనీస్తైపీ)పై గెలిచాడు. 61 కేజీ క్వార్టర్ఫైనల్లో అభిజీత్ 5-0తో ముఖమ్మద్ బుర్ఖానోవ్ (కిర్గిస్తాన్)పై గెలవగా, 64 కేజీల్లో లక్షయ్ ఫోగట్ 5-0తో లైత్ అజైలత్ (జోర్డాన్)ను ఓడించి సెమీస్లోకి అడుగుపెట్టారు. బాలికల 52 కేజీల్లో ప్రిన్సి 5-0తో యెవా కుబనోవా (ఉక్రెయిన్)పై, 55 కేజీల్లో సమృద్ధి సతీష్ షిండే ఆర్ఎస్సీ ద్వారా క్సేనియా సవినా (ఉక్రెయిన్)పై నెగ్గి సెమీస్కు చేరారు. ఇక మెన్స్ 52 కేజీల్లో రవి సిహాగ్ 2-3తో ఎల్వాడ్ షకీర్జోనోవ్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో, 58 కేజీల్లో నమన్ సైనీ 0-5తో జఖోంగిర్ జాన్ ఉస్మాన్ కులోవ్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో పరాజయం చవిచూశారు.



## జాతీయ క్రికెట్ జట్టుకు ఏడుగురు హైదరాబాద్ అమ్మాయిలు

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ అమ్మాయిలు రికార్డు సృష్టించారు. జాతీయ క్రికెట్ జట్టులోకి ఒకేసారి ఏడుగురు సెలెక్ట్ అయ్యి రికార్డు సృష్టించారు. బిసిసిఐ అండర్19 జట్టులోకి ఒకేసారి ఏడుగురు సెలెక్ట్ కావడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఎంపికైన వారిలో కే.నిధి, సంధ్య గోరా, కావ్యశ్రీ, జాస్మిన్ గిల్, పివి హంసిక, సిపి పార్వతి, ఇ.శృజన అనే సిటీ క్రికెట్ ప్లేయర్లు ఉన్నారు. త్వరలోనే రాంచీలో జరగనున్న జట్టు ఏ శిబిరంలో నిధి, సంధ్య, కావ్యశ్రీలు శిక్షణకు హాజరవుతారు. అదే సమయంలో టీమ్ డిలో డెహ్రాడూన్‌లో నిర్వహించే శిక్షణకు హంసిక, పార్వతి, సృజన హాజరుకానున్నారు. టీమ్‌బీలో భాగంగా అహ్మదాబాద్‌లో నిర్వహించే శిక్షణ శిబిరానికి జాస్మిన్ గిల్ పాల్గొంటుంది. వీరంతా హైదరాబాద్ నుంచి బిసిసిఐ అండర్ 19 క్రికెట్ శిక్షణ శిబిరాల్లో పాల్గొనున్నారు. ఏప్రిల్ 25నుంచి మే 21వరకు శిక్షణ శిబిరాల్లో పాల్గొనున్నారు. శిక్షణ ముగిసిన తర్వాత జాతీయ స్థాయి వేదికలపై క్రీడా నైపుణాన్ని ప్రదర్శించనున్నారు.

## భారత్, పాకిసాన్‌లను ఒకే గ్రూప్‌లో ఉంచొద్దు
### ఐసిసికి లేఖ రాసిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దాడిన తర్వాత బిసిసిఐ రంగంలోకి దిగింది. పహల్గాంలో జరిగిన హృదయ విదారక ఉగ్రదాడి తర్వాత బిసిసిఐ కీలక నిర్ణయం తీసుకుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బిసిసిఐ) ఐసిసికి లేఖ రాసింది. రాబోయే ఐసిసి టోర్నమెంట్లలో భారత్, పాకిస్థాన్‌లను ఒకే గ్రూప్‌లో ఉంచవద్దని బిసిసిఐ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) అభ్యర్థించింది. ఐసిసి ఈవెంట్లలో కూడా క్రికెట్ మైదానంలో రెండు దేశాల మధ్య ఘర్షణలను తగ్గించాలని లేదా తొలగించాలని బోర్డు కోరుకుంటోంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఉగ్రవాదులు 26 మంది అమాయక పర్యాటకులను కాల్చి చంపేశారు. ఈ క్రమంలో ఇక ఐసిసి ఈవెంట్లలో కూడా భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణలను తగ్గించాలని బిసిసిఐ కోరుకుంటోంది. రాజకీయ సంబంధాలు క్షీణించడం వల్ల ఇప్పటికే రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్ చాలా కాలంగా నిలిపివేయబడింది. బిసిసిఐ డిమాండ్‌ను ఐసిసి అంగీకరిస్తే పాకిస్థాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలవచ్చు. మరోపక్క ఈ సంవత్సరం ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ భారత గడ్డపై జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. ఐసిసి, బిసిసిఐ, పిసిబిల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ జట్టు భారత్‌కు రాదు. తటస్థ వేదికలో తన మ్యాచ్‌లను ఆడుతుంది. 2025 సంవత్సరంలో ఆసియా కప్ కూడా నిర్వహించబడుతుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే ఇప్పుడు ఆసియా కప్ షెడ్యూల్ ఎలా తయారు చేయబడుతుందో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.


# సెన్సెక్స్, నిఫ్టీలపై టెర్రర్ ఎఫెక్ట్

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ మార్కెట్ సూచీలు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను పడేశాయి. దీనికి తోడు పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. దీంతో నేటి ట్రేడింగ్‌లో సూచీల భారీగా పతనమయ్యాయి. చివరకు కాస్త కోలుకున్న ప్పటికీ నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ దాదాపు 600 పాయింట్లు దిగజారగా, నిఫ్టీ 24వేల మార్క్‌ను నిలబెట్టుకోగలిగింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌ను సూచీలు సానుకూలంగానే ప్రారంభించినప్పటికీ.. కాసేపటికే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఈ ఉదయం 79,830 వద్ద ఉత్సాహంగా ప్రారంభమైన సెన్సెక్స్ ఒక దశలో 80వేల మార్క్ పైన కదలాడింది. కానీ.. ఆ ఉత్సాహం ఎంతోసేపు కొనసాగలేదు. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడికి గురైన సూచీ దాదాపు 1200 పాయింట్లు క్షీణించి ఇంట్రాడేలో 78,605 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివర్లో కాస్త కోలుకున్నప్పటికీ నష్టాలు ఎక్కువగానే ఉన్నాయి. నేటి మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమై 79,212.53 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 23,84724,365 మధ్య కదలాడింది. చివరకు 207.35 పాయింట్లు దిగజారి 24,039.35 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు క్షీణించి 85.44గా ముగిసింది. ఐటీ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. బ్యాంకింగ్, మీడియా, టెలికాం సూచీలు 23 శాతం మేర కుదేలయ్యాయి. నిఫ్టీలో యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ షేర్లు భారీగా నష్టపోయా యి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించాయి. మరోవైపు, తాజా పరిణామాలతో పాక్ స్టాక్ మార్కెట్లు కూడా భారీగా నష్టపోయాయి. కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ 100 సూచి గురువారం దాదాపు 2500 పాయింట్లు కుంగింది. ఈ నేపథ్యంలో పాక్ స్టాక్ ఎక్స్ఛేంజీ పోర్టల్ డౌన్ అవ్వడం చర్చనీయాంశమైంది. శుక్రవారం ఉదయం ఆ పేజీ యూజర్లకు అందుబాటులో లేదు. ప్రస్తుతం ఇది మెయింటనెన్స్‌లో ఉందని, త్వరలోనే అందుబాటులోకి వస్తుందనే సందేశం కన్పిస్తోంది.



## అమెరికాలో ఇక 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే..

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికా, చైనా భారీ స్థాయిలో పరస్పర సుంకాలు విధించుకోవడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం రాజుకుంది. ఈ క్రమంలోనే టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా ఆపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సదరు కథనాల సారాంశం. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14% కాగా.. దాదాపు 80 శాతం ఐఫోన్లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో ఆపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాలో దిగుమతి చేసుకుంటే, 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చైనా, భారత్‌లో తయారు చేసే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా విపణిలో భారీ వ్యత్యాసం ఉంటోంది. ఈ క్రమంలోనే తయారీని భారత్‌కు మార్చాలని ఆపిల్ యోచిస్తోంది. అదే జరిగితే.. ఇక అగ్రరాజ్య మార్కెట్‌లో మేక్ ఇన్ ఇండియా ఐఫోన్లే కన్పిస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. ఫలితంగా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని ఆపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆపిల్ మనదేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేసింది.



## వడ్డీరేట్లు తగ్గించిన కెనరా, ఇండియన్ బ్యాంకులు

**ముంబై, ఏప్రిల్ 25:** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవలి ఎంపిసి సమావేశంలో కీలక రేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఈనిర్ణయాన్ని అనుసరిస్తూ ఇప్పటికే బ్యాంకులు రుణాల రేట్లను తగ్గించాయి. తాజాగా ప్రభుత్వ రంగ కెనరా బ్యాంకు, ఇండియన్ బ్యాంకులు కూడా రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఎల్ఎల్ఆర్) 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ నిర్ణయం తర్వాత ఇండియన్ బ్యాంకు ఇళ్ల రుణాలపై వడ్డీ రేటు ప్రస్తుతం ఉన్న 8.15 శాతం నుంచి 7.90 శాతానికి, వాహ నాలపై వడ్డీ 8.50 శాతం నుంచి 8.25 శాతానికి దిగిరానుంది. దీంతో పాటు ఇండియన్ బ్యాంకు ప్రాసెసింగ్ ఫీజు, జీరో డాక్యుమెంటేషన్ ఛార్జీల్లో రాయితీ వంటి ప్రయోజనాలను కూడా ప్రకటించింది. ఇక కెనరా బ్యాంకు కూడా ఆర్ఎల్ఎల్ఆర్ తగ్గించడంతో ఇళ్ల రుణాలు 7.90శాతం నుంచి ప్రారంభమవు తాయి. వాహన రుణాలపై వార్షిక వడ్డీ 8.20శాతం నుంచి ప్రారంభమవుతుందని అధికారిక ప్రకటనలో పేర్కొంది.



## డెత్ క్లెయిమ్‌ల కోసం ఎల్ఐసి స్పెషల్ విండో

**వాణిజ్యం**

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తర్వాత బాధితుల కుటుంబాలకు అండగా నిలబడడానికి త్వరితగతిన డెత్ క్లెయిమ్ పరిష్కారాలను అందించడానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్‌ఇండియా ఓ స్పెషల్ విండోను అందుబాటులోకి తీసుకొచ్చింది. పహల్గాంలో అమాయక పౌరుల మరణం పట్ల ఎల్ఐసి ఆఫ్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. మరణజంచిన వారి డెత్ క్లెయిమ్‌ను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబానికి ఎల్ఐసి ఆఫ్ ఇండియా అండగా నిలుస్తుంది అని ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ సిద్ధార్థ మొహంతి ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. డెత్ క్లెయిమ్ ప్రక్రియ పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉందని క్లెయిమ్‌దారులు తప్పకుండా గమనించాలి. ఈ ప్రక్రియను ప్రారంభించడానికి, నామినీ అవసరమైన అన్ని పత్రాలను తీసుకొని పాలసీని జారీ చేసిన ఎల్ఐసి శాఖను సంప్రదించాలి. పాలసీ ప్రీమియంలు రెగ్యులర్‌గా చెల్లించి ఉంటే, గ్రేస్ పీరియడ్‌లోపు మరణం సంభవించినట్లయితే క్లెయిమ్ సెటిల్‌మెంట్‌కు అర్హత ఉంటుంది. నామినీ అవసరమైన పత్రాలతో పాలసీ జారీ చేసిన ఎల్ఐసి బ్రాంచ్‌ను సంప్రదించాలి. పాలసీ నంబర్, తేదీ, మరణించడానికి కారణం వంటి వివరాలతో ఎల్ఐసి సర్వీసింగ్ బ్రాంచ్‌కు లిఖితపూర్వకంగా తెలియచేయాలి. నామినీదారునికి, మరణించిన వ్యక్తికి గత సంబంధాన్ని తెలియచేయడానికి ఫారమ్ ఎను సబ్మిట్‌చేయాలి. అధికారిక మరణ ధ్రువీకరణ పత్రంగా, స్థానిక మరణ రిజిస్టర్ నుంచి ధ్రువీకరించిన పత్రాలను సమర్పించాలి. వయస్సు ధ్రువీకరణ కోసం ఆధార్, పాన్‌కార్డు వంటివి ఇవ్వాల్సి ఉంటుంది. మరణ ధృవీకరణ పత్రాలకు బదులుగా, ఉగ్రవాద దాడి కారణంగా పాలసీదారు మరణించినట్లు ప్రభుత్వ రికార్డులలో ఉన్న ఏవైనా ఆధారాలు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన ఏదైనా పరిహారం వంటివి పాలసీదారు మరణించినట్లు నిర్ధారించడానికి ఉపయోగపడతాయి.




## రియాల్టీలోకి రూ.2.29 లక్షల కోట్లు

**ముంబై, ఏప్రిల్ 25:** రియల్ ఎస్టేట్ మార్కెట్లో పెట్టుబడుల పట్ల సంస్థాగ ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ రంగం 2022-24 మధ్య కాలంలో 26.7 బిలియన్ డాలర్లు అంటే రూ.2.29 లక్షల కోట్లు ఈక్విటీ పెట్టుబడులను అందుకున్నట్లు సిఐఐ-సిబిఆర్ఇ సంయుక్త నివేదిక తెలిపింది. ఇందులో పావు శాతం అంటే 6.7 బిలియన్ డాలర్లను అంటే రూ.57,600 కోట్లు ముంబై నగరం ఆకర్షించడం విశేషం. ముంబైతో పాటు ఢిల్లీ-ఎన్‌సిఆర్, బెంగళూరు ఈ మూడు నగరాల నుంచి మార్కెట్లోకి వచ్చిన పెట్టుబడులు 16.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. మొత్తం ఎస్టేట్ రంగంలోకి 2022-24 మధ్య వచ్చిన పెట్టుబడుల్లో 62శాతాన్ని ఈ మూడు నగరాలు దక్కించుకున్నాయి. పెట్టుబడిశ్రేణికి సంబంధించిన ప్రాజెక్టులు ప్రధానంగా ఈ నగరాల్లో కేంద్రీ కృతమై ఉండడం, బలమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవవనరుల లభ్యత, రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా సంఘటితంగా మారుతుండడం ఈ మూడు నగరాలకు అనుకూలిస్తున్నట్లు ఈ నివేదిక వివరించింది. ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు 2022-24 మధ్య 44శాతం మేర ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించినట్లు, ఆ తర్వాత ఆఫీస్ నిర్మాణ ఆస్తుల్లోకి 32 శాతం వచ్చినట్లు సిఐఐ-సిబిఆర్ఇ నివేదిక వెల్లడించింది. ఇక గత మూడేళ్లలో 10శాతం మేర ఈక్విటీ పెట్టుబడులు టైర్-2 పట్టణ రియల్ ఎస్టేట్‌లోకి వచ్చినట్లు తెలిపింది. 'భారత రియల్ ఎస్టేట్ రంగం కొత్త వృద్ధిపథంలోకి అడుగు పెట్టింది. బలమైన మూలధన పెట్టుబడులు, అభివృద్ధికి భూముల లభ్యత ఇందుకు మద్దతుని స్తాయని కూడా వెల్లడించింది.



## నెట్‌ఫ్లిక్స్ సేవలకు స్మాల్ బ్రేక్!

**ముంబై, ఏప్రిల్ 25:** ప్రముఖ ఒటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. సాంకేతికంగా సమస్యలు తలెత్తడంతో నెట్‌ఫ్లిక్స్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా సబ్‌స్క్రైబర్లు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా అమెరికాలోని న్యూయార్క్, చికాగో, డాలస్, లాస్ ఏంజెలెస్‌లోని యూజర్లు ఈ సమస్యతో ఎక్కువగా ఇబ్బందిపడ్డారు. ఈ విషయాన్ని తెలియచేస్తూ, అక్కడి యూజర్లు సమస్యపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. నెట్‌ఫ్లిక్స్ లాగిన్‌లో ఎర్రర్ వస్తోందని, తమ ఖాతాను ఓపెన్ చేయలేకపోతున్నామని తెలియచేశారు. సమ్ థింగ్ వెంట్ రాంగ్.. కొంత సమయం తర్వాత మళ్లీ ప్రయత్నించండి అనే సందేశం స్క్రీన్‌పై దర్శనమిస్తున్నట్లు యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాకుండా మరికొంత మంది యూజర్లు ప్రొఫైల్ మిస్ మ్యాచ్ అవుతుందని వెల్లడించారు. ఒక ప్రొఫైల్‌లో వీక్షించిన జాబితా మరో ప్రొఫైల్‌లో కనిపిస్తుందని తెలిపారు. కొన్ని గంటల పాటు ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. అయితే వెంటనే స్పందించిన సంస్థ, ఈ సమస్యలను పరిష్కరించేందుకు నెట్‌ఫ్లిక్స్ సాంకేతిక బృందం తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిసింది. ఇక ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్‌ను వినియోగించే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. 2025 నాటికి ఈ ప్లాట్‌ఫామ్‌ను 300 మిలియన్ల మంది సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. కేవలం అమెరికా ఒక్క దేశంలో ఈ సంఖ్య 81 మిలియన్లుగా ఉంది. తాజాగా ఏర్పడిన సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న సబ్‌స్క్రైబర్లకు ఇది ఆటంకంగా మారింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14